ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం

: fb.com/vaartha Digital

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

23-8-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 203 పేజీలు: 10+4 వెల: 6.50

శ్రీలంక మాజీ అధ్యక్షుడు విక్రమ్ సింఘే అరెస్టు

బెంగాల్ జైళ్లలో ఎఐ: కరడుగట్టిన ఖైదీలపై నిఘా

5లో

# వరదలపై అప్రమత్తం

## అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు

## ఎరువుల లభ్యత, సరఫరాపై ఢిల్లీ నుంచి సమీక్షించిన సిఎం

## కాకినాడ సమీపంలో గ్యాస్ లీక్‌పై ఆరా

**విజయవాడ, ఆగస్టు22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అత్యధిక పంటల సాగు ఉన్న జిల్లాలో వరద పరిస్థితులపై నిరంతర నిఘా అవసరమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. వరద అనంతర పరిస్థితులపైన అధికారులు అవగాహనతో వ్యవహరించాలన్నారు.ఎక్కడా ఎరువుల కొరత ఉండకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు.గోదావరి, కృష్ణా నదులకు ఎగువ నుంచి వస్తున్న భారీ ప్రవాహాలు, వరదల పరిస్థితిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఢిల్లీ నుంచి సీఎస్ కె.విజయానంద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తాలతో పాటు ఇతర ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా తాజా పరిస్థితులపై సీఎం ఆరా తీశారు. రెండు నదులకు వస్తున్న వరద ప్రవాహాలు, పలు ప్రాంతాల్లో నీట మునిగిన పంటలు, నివాస సముదాయాలకు సంబంధించి అధికారులు సీఎంకు వివరించారు. కృష్ణా నదికి ఎగువ నుంచి వస్తున్న ప్రవాహాలతో శ్రీశైలం నుంచి 5.20 లక్షలు, నాగార్జున సాగర్ నుంచి 4.32 లక్షలు, పులిచింత నుంచి 4.07 లక్షలు, ప్రకాశం బ్యారేజ్ నుంచి 4.53 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్టు అధికారులు తెలిపారు. గోదావరి నదిలోనూ భారీగానే వరద ప్రవాహాలు వస్తున్నాయని ప్రస్తుతం ధవళేశ్వరం బ్యారేజ్ నుంచి 13,42,307 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల అవుతోందని సీఎంకు వివరించారు. గోదావరి వరదల కారణంగా పరివాహక ప్రాంతంలోని లంక గ్రామాలు, పోలవరం ముంపు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయని అధికారులు వివరించారు. ఈ ప్రాంతాల్లో ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయడంతో పాటు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. అధికార యంత్రాంగం సమస్య వచ్చిన తరువాత స్పందించటం కంటే ముందస్తు జాగ్రత్తలు తీసు కోవాలని సూచించారు. ముందుగానే సన్నద్ధతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని చెప్పారు. వరదలు, భారీ వర్షాలపై ఆయా ప్రాంతాల ప్రజల ఫోన్లకు నిరంతరం ఖచ్చితమైన సమాచారం ఇచ్చి,తప్పుడు ప్రచారాలకు తావు లేకుండా చూడాలని చెప్పారు.

రాష్ట్రంలో ఎరువులు, పురుగుమందుల లభ్యత, సరఫరా అంశంపైనా సీఎం సమీక్ష చేశారు. ఎరువుల కొరత అనే సమస్య లేకుండా అధికార యంత్రాంగం పనిచేయాలని సూచించారు. ఎరువుల కృత్రిమ కొరత సృష్టించినా, దారి మళ్లించినా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విజిలెన్స్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండి ఎరువులు దారి మళ్లకుండా, ధర పెరగకుండా చూడాలని సీఎం సూచించారు. ఎరువుల కొరత అనే సమస్య ఉన్నట్లు ఎక్కడ నుంచి సమాచారం వచ్చినా రాష్ట్ర స్థాయి నుంచి >>2



# కుక్కలకు వీధుల్లో ఆహారం పెట్టొద్దు

## సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 22:** వీధి కుక్కల బెడదకు సంబంధించి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు వెలువరించింది. వీధులు లేదా బహిరంగ ప్రదేశాల్లో వీటికి ఆహారం అందించడం చట్టవిరుద్ధమని స్పష్టం చేసింది. వీధి కుక్కలకు నిర్దేశిత ప్రాంతాల్లోనే ఆహారం అందించాలని, ఇందుకోసం అధికారులు ప్రతి వార్డులో ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేయాలని పేర్కొంది. ఆ ప్రాంతాల్లో మాత్రమే ఆహారం అందించాలని సూచిస్తూ నోటీసు బోర్డులు ఏర్పాటు చేయాలని వెల్లడించింది. ఎట్టి పరిస్థితుల్లోనూ వీధుల్లో కుక్కలకు ఆహారం ఇవ్వకూడదని, ఈ ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు ఉంటాయని సుప్రీం కోర్టు స్పష్టం >>2



శుక్రవారం న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయిన సిఎం చంద్రబాబు

## 'సాస్కి'కింద అదనంగా

# రూ.5వేల కోట్లు ఇవ్వండి

## కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరిన సిఎం చంద్రబాబు

**విజయవాడ, ఆగస్టు 22,ప్రభాతవార్తప్రతినిధి:** సాస్కి కింద అదనంగా రూ.5,000 కోట్లు కేటాయించాలని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు కేంద్ర ఆర్థికమంత్రిని కోరారు.ఢిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శుక్రవారం కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిశారు. రాష్ట్రంలో చేపట్టే పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థికసహాయం అందించవలసిందిగా కేంద్ర ఆర్థికమంత్రిని ముఖ్యమంత్రి కోరారు. ఆంధ్రప్రదేశ్‌కు ఇప్పటివరకు ప్రత్యేకమూలధన పెట్టుబడిసహాయం (సాస్కి)పథకం కింద రూ. 2,010కోట్లు లభించాయని తెలిపారు. >>2



శుక్రవారం విద్యాశాఖ ఉన్నతాధికారులతో సమీక్షిస్తున్న మంత్రి నారా లోకేష్



## సిపిఐ అగ్రనేత సురవరం

# ఇక లేరు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఆగస్టు22:** కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా పార్టీలో తీవ్ర విషాదం నెలకొంది. సిపిఐ అగ్రనేత,మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డి తుదిశ్వాస విడిచారు. గత కొంత కాలంగా సుధాకర్‌రెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్నారని సమాచారం. శుక్రవారం రాత్రి పరిస్థితి మరింత విషమించడంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో కన్నుమూశారు. పాలమూరు జిల్లాకు చెందిన సుధాకర్‌రెడ్డి 1998,2004లో రెండుసార్లు నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి లోక్‌సభకు ఎంపికగా ఎన్నికయ్యారు. సీపీఐ అగ్రనాయకులు మాజీ పార్లమెంట్ సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి మృతి పట్ల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సురవరం సుధాకర్ రెడ్డి నల్గొండ జిల్లా నుంచి జాతీయ >>2

## భద్రాచలానికి దీటుగా

# ఒంటిమిట్ట రామాలయం



## సిఎం ఆదేశాలతో టిటిడి మాస్టర్ ప్లాన్

## తొలి విడతగారూ.100 కోట్లతో అభివృద్ధి

**రాజంపేట, ఆగస్టు22ప్రభాతవార్త :**ఆంధ్ర అయోధ్యగా ప్రసిద్ధిగాంచిన ఉమ్మడి కడప జిల్లా ఒంటిమిట్ట శ్రీకోదండ రామాలయం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ సిద్ధమవుతోంది. తెలంగాణలోని భద్రాచలం కు ధీటుగా ఒంటిమిట్ట రామాలయాన్ని నా భూతో నా భవిష్యత్ అన్న చందంగా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుసంకల్పించారు.ఒంటిమిట్ట శ్రీరామనవమి >>2

## ఇక యేటా డిఎస్సీ

# టీచర్ పోస్టుల భర్తీ

## ప్రభుత్వ విద్యలో గత 14 నెలలుగా పలు సంస్కరణలు

## పాఠశాలల్లో కీలక మౌలిక సదుపాయాలు

## అమరావతిలో యేడాదిలోగా సెంట్రల్ లైబ్రరీ: మంత్రి లోకేష్

**విజయవాడ,ఆగస్టు22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఇకపై టీచర్ పోస్టుల భర్తీకి ప్రతి ఏడాది డీఎస్సీ నిర్వహిస్తామని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీశాఖల మంత్రి నారాలోకేష్ స్పష్టం చేశారు. ప్రభుత్వ విద్యలో విద్యాప్రమాణాలను మెరుగుపర్చేందుకు గత 14నెలలుగా సమర్థవంతంగా సంస్కరణలు అమలు చేశామని ఉద్ఘాటించారు. ఫలితాలు రాబట్టే బాధ్యత అధికారులు, ఉపాధ్యాయులదేనని దిశానిర్దేశం చేశారు. దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లో కీలక మోలిక సదుపాయాలు కల్పిస్తున్నామని నొక్కిచెప్పారు. అమరావతిలో ఏడాదిలోగా సెంట్రల్ లైబ్రరీ నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. విద్యాశా ప్రభుత్వ విద్యలో విద్యాప్రమాణాలను మెరుగుపర్చేందుకు గత 14నెలలుగా సమర్థవంతంగా సంస్కరణలు అమలు చేశామని ఉద్ఘాటించారు. ఫలితాలు రాబట్టే బాధ్యత అధికారులు, ఉపాధ్యాయులదేనని దిశానిర్దేశం చేశారు. దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లో కీలక మోలిక సదుపాయాలు కల్పిస్తు >>2

## మాజీ డి.సిఎం నారాయణ స్వామిని

# మూడోసారి సిట్ విచారణ!



## ఇప్పటికే రెండు సార్లు వర్చువల్‌గా సాగిన విచారణ

## లిక్కర్ కేసులో కీలక పరిణామం

**విజయవాడ,ఆగస్టు22,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ లిక్కర్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామిని సిట్ విచారణ రావాలని ఆదేశించింది.లిక్కరు స్కామ్ కేసులో సిట్ దూకుడు ప్రదర్శిస్తోంది. నిందితులను ఒక్కొక్కరిగా బయటకు లాగుతుంది. తాజాగా మాజీ డిప్యూటీ సీఎం నారాయణ స్వామిని సిట్ అధికారులు అదుపులోకి తీసుకోనున్నట్లు ప్రచారం జరుగుతుంది. గతంలో రాయణ స్వామిని విచారణకు రావాలని సిట్ అధికారులు కోరినట్లు తెలిపారు.లిక్కరు స్కామ్‌కు సంబంధించి ఆయన కీలక సాక్షిగా ఉండారని గతంలో ప్రచారం జరిగింది.ఈ క్రమంలో ఆయన ఆరోగ్య కారణాలతో విచారణకు గైర్హాజరు కాలేనని చెప్పడంతో వర్చువల్‌గా సిట్ విచారినట్లు సమాచారం. ఇక శుక్రవారం నారాయణ స్వామిని సిట్ మరో పర్యాయం ఆయన ఇంట్లోనే వర్చువల్‌గా విచారించింది.దాదాపు ఆయన ఆరుగుంటల పాటు విచారించిన సిట్ నారాయణస్వామిని మరోసారి విజయవాడలో విచారిస్తామని తెలిపి నట్లు సమాచారం,అయితే తాజా విచారణ తరువాత ఆయనను అదుపులోకి తీసుకొనే >>2

## హైకోర్టుకు

# 8 మంది ఎజిపిలు

**విజయవాడ,ఆగస్టు22,ప్రభాతవార్తప్రతినిధి:** హైకోర్టులో సహాయ ప్రభుత్వ న్యాయవాదులు (ఎజిపి)గా 8మందిని నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు శాసన వ్యవహారాలు, న్యాయశాఖ కార్యదర్శి జి.ప్రతిభాదేవి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. సహాయ ప్రభుత్వన్యాయవాదులుగా చల్లా శ్రీనివాస్, కె.ఉజ్వలదేవి, బి.సమీరా, >>2

# నెలకు రూ.400కే ఫైబర్ టివి బేసిక్ ప్లాన్

## సిజిఎం శేషాచలం వెల్లడి

**విజయవాడ,ఆగస్టు 22,ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని అమరావతిలోనూ బీఎస్ఎన్ఎల్ సేవల్ని విస్తరిస్తామని,దీనికి గాను త్వరలో టవర్లు ఏర్పాటు చేస్తామని బీఎస్ఎన్ఎల్ ఏపీ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ శేషాచలం తెలిపారు. వినియోగదారుల కోసం ఏపీ సర్కిల్‌లో నెలకు రూ.400లకే ఫైబర్ టీవీ బేసిక్ ప్లాన్ తెచ్చామని, ఇందులో ఇంటర్నెట్,టీవీ,ఫోన్ సదుపాయాల్ని కల్పిస్తున్నామని వివరించారు. రాబోయే మూడు నెలల్లో 5జీ సేవల్ని అందుబాటులోకి తెచ్చేందుకు కసరత్తు చేయనున్నట్లు వెల్లడించారు.విజయవాడ లోని బీఎస్ఎన్ఎల్ భవన్‌లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 'ఈ ప్లాన్‌లో ఈటీవీ సహా 400కు పైగా ఛానళ్ళు,తొమ్మిదికి పైగా ఓటీటీలు ఉంటాయి. దేశ వ్యాప్తంగా అపరిమిత కాల్స్ చేసుకోవచ్చు. 20 ఎంబీపీఎస్ ఇంటర్నెట్ వేగం అందిస్తున్నాం. >>2



## చిరంజీవికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన చంద్రబాబు

**విజయవాడ,ఆగస్టు 22,ప్రభాతవార్త ప్రతినిధి:** మెగాస్టార్ చిరంజీవికి సిఎం చంద్రబాబు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.సినిమా, దాతృత్వంలో ఆయన అద్భుత ప్రయాణం లక్షల మందికి స్ఫూర్తినిచ్చిందన్నారు. సేవ,అంకితభావంతో ఇంకా ఎందరో జీవితాలను ప్రభావితం చేయాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. నిండు నూరేళ్ళు ఆరోగ్యం,ఆనందాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు 'ఎక్స్'లో పోస్టు చేశారు.

## మట్టి మహా గణపతి!

**విజయవాడ,ఆగస్టు 22,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడలోని విద్యాధరపురం బస్ డిపో పక్కన 72అడుగుల మహా గణపతి రూపుదిద్దుకుంటున్నాడు. తెలుగు రాష్ట్రాల్లో అతి పెద్ద గణపతి విగ్రహాల్లో ఒకటైన ఈ ప్రతిమను పూర్తిగా పర్యావరణ హితంగా తయారుచేస్తున్నారు. మట్టితో చేసి, సహజ సిద్ద రంగులతో అలంకరించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సింహాసనంపై కూర్చొని వరాలందిస్తున్న ఈ కార్యసిద్ధి మహాశక్తి గణపతికి రెండు వైపులా నగరేశ్వరస్వామి,వాసవీ కన్యకాపరమేశ్వరీ విగ్రహాలను రూపొందిస్తున్నారు. 40మంది కళాకారులు2నెలలుగా తయారీలో నిమగ్నమయ్యారు.

## గోదావరి-కావేరి అనుసంధానంపై ఆరో విడత సంప్రదింపులు

**విజయవాడ,ఆగస్టు 22,ప్రభాతవార్త ప్రతినిధి:** గోదావరి-కావేరి నదుల అనుసంధానంపై జాతీయ నీటి అభివృద్ధి సంస్థ అధ్వర్యంలో ఆరో విడత సంప్రదింపుల సమావేశం ప్రారంభమైంది. కేంద్ర జలసంఘం చైర్మన్ అతుల్‌జైన్ నేతృత్వంలో జలసౌధలో జరుగుతున్న ఈ భేటీకి ఆంధ్రప్రదేశ్,తెలంగాణ,చత్తీస్‌గఢ్ రాష్ట్రాల అధికారులు హాజరయ్యారు. మధ్యప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాల అధికారులు వర్చువల్‌గా హాజరయ్యారు. గోదావరి జిల్లాల్లో చత్తీస్ఘడ్‌కు కేటాయించిన 145 టిఎంసీల నీటికి కావేరికి అనుసంధానించాలన్నది ప్రతిపాదన. ఇందు కోసం ఇచ్చంపల్లి వద్ద ఆనకట్ట నిర్మించి అక్కడి నుంచి గోదావరి నీటిని కావేరికి మళ్ళించాలని భావిస్తున్నారు.దీని కోసం అన్ని భాగస్వామ్య రాష్ట్రాలతో మాట్లాడి ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్ళే ప్రక్రియ గత కొంత కాలంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగానే ఇవాళ ఆరో విడత సంప్రదింపులు జరుగుతున్నాయి.

# వరదలపై అప్రమత్తం

>> క్షేత్రస్థాయి వరకు ఉన్నతాధికారులు స్వయంగా పరిశీలించి సమస్య లను పరిష్కరించాలని స్పష్టం చేశారు. కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం ధరియాల తిప్ప సమీపంలో సముద్రంలో ఓఎన్జీసీ గ్యాస్ పైప్ లీక్ ఘటన పైనా సీఎం అధికారులతో మాట్లాడారు. రాత్రి 1.30 గంటకు గ్యాస్ లీక్ తో మంటలు భారీగా ఎగిసి పడ్డాయని గంటన్నర వ్యవధిలోనే గ్యాస్ సరఫరా నిలిపివేసి లీక్ ను అరికట్టారని అధికారులు తెలిపారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం, ఆస్తినష్టం జరగలేదని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. లీక్ అయిన పైప్ ను మొత్తం తనిఖీ చేసి సమీప గ్రామాల ప్రజలు ఆందోళనకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని సీఎం అధికా రులను ఆదేశించారు.

**అర్హులైన ఏ ఒక్కరి పెన్షన్ రద్దుకాదు:** అర్హులైన ఏ ఒక్కరి పెన్షన్ రద్దుకాదని సీఎం చంద్రబాబు స్పష్టం చేసారు.గత ప్రభుత్వంలో అడ్డదారిలో సదరం సర్టిఫికెట్లు తీసుకుని పెన్షన్ పొందుతున్నవారిపై ఇటీవల జరిపిన పునఃపరిశీలన వివరాలను పరిశీలించమని అధికారులను ఆదేశించామన్నారు. ఈ ప్రక్రియలో అనర్హులను గుర్తించినట్టు, అన్నివిధాలా పూర్తి ఆరోగ్యవంతులుగా ఉండి ఎలాంటి వైకల్యం లేకుండానే కొంతమంది పెన్షన్ పొందుతున్నట్టు పరిశీలనలో తేలిందని తెలిపారు. అనర్హులైన పెన్షన్లు ధృవీకరించడానికి ప్రత్యేక వైద్య బృందాలను నియమించి నిర్ధారించినట్టు వెల్లడించారు. అయితే నకిలీ పెన్షన్లను మాత్రమే తొలిగించాలని, అర్హులైన ఏ ఒక్క దివ్యాంగ పింఛనుదారుకు పెన్షన్ రద్దు కాకూడదని సమీక్షలో ముఖ్యమంత్రి స్పష్టంగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అర్హులైన పెన్షన్లు యధావిధిగా కొనసాగుతాయని, దివ్యాంగులు ఎవరూ ఈ విషయంలో ఆందోళన చెందాల్సిన పనిలేదని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అన్నారు. అలాగే తాత్కాలిక సర్టిఫికెట్ల ద్వారా దివ్యాంగుల పెన్షన్, హెల్త్ పెన్షన్ పొందేవారికి కూడా ఎప్పటిలా నెలనెలా పింఛన్ అందించాలని స్పష్టం చేశారు. వారికి పం పించిన నోటీసులు సైతం వెనక్కి తీసుకోవాలని సీఎం చెప్పారు.



శుక్రవారం న్యూఢిల్లీలో ఉపరాష్ట్రపతి అభ్యర్థిని కలిసిన సిఎం చంద్రబాబు. చిత్రంలో కేంద్రమంత్రులు, ఎంపిలు

## ఉపరాష్ట్రపతి అభ్యర్థి రాధాకృష్ణన్‌తో సిఎం చంద్రబాబు భేటీ

### మర్యాద పూర్వకంగా కలిసిన సిఎం

**విజయవాడ,ఆగస్టు22,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్డీఏ కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌ను మర్యాదపూర్వకంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం ఢిల్లీలో కలిశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. ఎన్డీఏ కూటమి నేతలందరి సహాకారంతోనే ఉపరాష్ట్రపతి అభ్యర్థిని నిర్ణయించామని స్పష్టం చేశారు. రాధాకృష్ణన్‌తో ఎప్పటి నుంచో తనకు పరిచయం ఉందని గుర్తుచేసుకున్నారు. ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి తన మద్దతును తెలియజేశానని పేర్కొన్నారు. దేశంలో గౌరవించదగ్గ వ్యక్తి, అత్యున్నత స్థానానికి మంచి అభ్యర్థి, దేశానికి గౌరవం తీసుకొస్తారని సీఎం చంద్రబాబు చెప్పారు. సీపీ రాధాకృష్ణన్ ఉపరాష్ట్రపతి కుర్చీకి ప్రతిష్ట పెంచుతారని అలాంటి వ్యక్తికి మద్దతు ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని వ్యాఖ్యానించారు. తనకు రాజకీయాలు ముఖ్యం కాదని, తెలుగుదేశం పార్టీ ఎన్నికల ముందు నుంచి ఎన్డీఏ కూటమితో పొత్తులో ఉందని ఉద్ఘాటించారు. ఒకసారి ఎన్డీఏ అభ్యర్థి పెట్టిన తర్వాత ఓడిపోతామనే తెలిసి ఇండియా కూటమి మళ్లీ అభ్యర్థిని పెట్టడం ఎందుకు? అని ప్రశ్నించారు సీఎం చంద్రబాబు. గెలిచే పరిస్థితి ఉన్నప్పుడు తెలుగువారిని పెట్టుకోవాలని సూచించారు. గతంలో పీవీ నరసింహారావుకు నాటి సందర్భంలో తెలుగువారు అనే ఉద్దేశంతో కాంగ్రెస్‌లో ఉన్న తెలుగుదేశం మద్దతు తెలిపిందని స్పష్టం చేశారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు రెండు ఎన్డీఏ కూటములేనన్నారు. అలాంటి సందర్భంలో మద్దతు ఆశించడం. మాట్లాడటం సరికాదని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# రూ.5వేల కోట్లు ఇవ్వండి

>> రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న మూలధన ప్రాజెక్టుల కోసం అదనంగా రూ. 5,000 కోట్లు కేటాయించాలని వినతి పత్రం సమర్పించారు. అలాగే 202425 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సింగిల్ నోడల్ ఏజెన్సీ (ఎస్ఎన్ఏ స్పార్)'ప్రోత్సాహక పథకం మార్గదర్శకాల ప్రకారం రూ. 250 కోట్ల విడుదలకు రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలపై తగు ఉత్తర్వులు ఇవ్వాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. తూర్పు ప్రాంత రాష్ట్రాల సమగ్రాభివృద్ధి కోసం కేంద్రం ప్రకటించిన పూర్వోదయ పథకాన్ని స్వాగతిస్తున్నామని చెప్పిన ముఖ్యమంత్రి...ఈ పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రయోజనం పొందగలదని తెలిపారు. దీని విధివిధానాలు రూపొందించి త్వరగా ఈ పథకాన్ని అమల్లో తేవాలని ముఖ్యమంత్రి కోరారుఏపీ సమగ్రాభివృద్ధిలో కేంద్రం కీలక భాగస్వామ్యం వహించాలని కోరారు.అమరావతి,పోలవరం సకాలంలో పూర్తి చేయడానికి నిధులు విడుదల్లో జాప్యం లేకుండా సహాకరించాలని విజ్ఞప్తి చేసారు.రాష్ట్ర విభజన అనంతర పెండింగ్ నిధులను విడుదల చేయాలని విజ్ఞప్తి చేసారు.మిషన్ పూర్వోదయ" పథకం ద్వారా ఈశాన్య ప్రాంత ఆర్థికాభివృద్ధి కోసం కేంద్రం ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది. ఈ పథకం ద్వారా ఆంధ్ర ప్రదేశ్ తో పాటు, బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశాలో పారిశ్రామికాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక సహాయం చేస్తుంది. "వికసిత్ భారత్" లో భాగంగా అంతగా అభివృద్ధి సాధించని రాష్ట్రాలకు ప్రత్యేక సహాయం చేయాలని"మిషన్ పూర్వోదయ" పథకాన్ని కేంద్ర ప్రారంభించింది ఈ పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన ఆర్థికంగా వెనుకబడిన ఆంధ్రప్రదేశ్‌ను అన్నివిధాలుగా ఆదుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రాన్ని కోరారు.

సీఎం చంద్రబాబుతో పాటు కేంద్ర మంత్రులు కింజరపు రామ్మోహన నాయుడు,డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్,టీడీపీ పార్లమెంటరీ పార్టీ నాయకుడు లావు శ్రీకృష్ణదేవ రాయలు,రాష్ట్రఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌శవ్ పాల్గొన్నారు.ఇక నిర్మలా సీతారామన్‌ను సీఎం చంద్రబాబు ఏపీ ప్రభుత్వ పక్షాన సముచిత రీతిన సత్కరించి,జ్ఞాపికను అందజేసారు.

# మూడోసారి సిట్ విచారణ!

>> అవకాశం ఉందని కథనం ప్రచారంలోకి వచ్చింది. ఎందుకనో సిట్ ఆయనను వర్చువల్ గానే విచారించింది.ఈ క్రమంలో ఎక్సైజ్ పాలసీలో మార్పుల వెనుక ఉన్నవారి పాత్రపై సిట్ విచారణ చేయనున్న అధికారులు. లిక్కర్ పాలసీ ఆమోదానికి సంబంధించి ఆరా తీయనున్నట్లు సమాచారం. కాగా, లిక్కర్ కేసులో నారాయణ స్వామి పాత్ర కూడా కీలకమని సిట్ అధికారులు భావిస్తున్నారు.లిక్కర్ కేసులో ప్రధాన నిందితుడు రాజ్ కెసిరెడ్డికి చెందిన మరిన్ని విలువైన ఆస్తులు, బ్యాంకు ఖాతాలను సీజ్ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది.ఈ కేసులో కెసిరెడ్డి సహా పలువురు నిందితులు, పలు సంస్థలకు చెందిన రూ.62 కోట్ల విలువైన ఆస్తులు జప్తు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రెండు జీవోల ద్వారా ఇప్పటికే అనుమతులు ఇచ్చింది.మరో రూ.13 కోట్లకు పైగా విలువ చేసే ఆస్తులు, బ్యాంకు ఖాతాలను జప్తు చేసేందుకు సీఐడీకి అనుమతులు జారీ చేసింది. గత ప్రభుత్వ హయాంలో అక్రమ మద్యం అమ్మకాలతో వచ్చిన ముడుపుల ద్వారా పలు చోట్ల తన కుటుంబ సభ్యులు, బంధువుల పేరిట రూ.కోట్ల విలువ చేసే ఆస్తులు కొనుగోలు చేసినట్టు సీఐడీ విచారణలో తేలింది. వీటిని సీజ్ చేసేందుకు అనుమతించాలని సీఐడీ రాష్ట్రప్రభుత్వాన్ని కోరడంతో అనుమతి మంజూరు చేసింది. కేసిరెడ్డి ప్రస్తుతం విజయవాడ జిల్లా జైల్లో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు.

# ఇక యేటా టీచర్ పోస్టుల భర్తీ

>> న్నామని నొక్కిచెప్పారు. అమరావతిలో ఏడాదిలోగా సెంట్రల్ లైబ్రరీ నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. విద్యాశాఖ ఉన్నతాధికారులతో మంత్రి లోకేష్ (శుక్రవారం ఏపీ సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఏపీ చరిత్రలో తొలిసారిగా 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించి, విజయవంతంగా నిర్వహించామని వ్యాఖ్యానించారు అనవసరమైన శిక్షణా కార్యక్రమాలతో ఉపాధ్యాయుల విలువైన సమయాన్ని వృథా చేయొద్దని సూచించారు. సంస్కరణల అంతిమ లక్ష్య అభ్యసన ఫలితాలేనని తెలిపారు. అసర్ నివేదిక ప్రకారం ఎఫ్ఎల్ఎన్ (ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ) ప్రోగ్రామ్ అమల్లో జాతీయస్థాయిలో ఏపీ 14వ స్థానంలో ఉందని ఉద్ఘాటించారు. ఈ పరిస్థితిలో మార్పు రావాలని మెరుగైన ర్యాంక్ సాధించేందుకు నిర్మాణాత్మకమైన చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. దేశంలోనే తొలిసారిగా ప్రతి బిడ్డకు గ్యారెంటీడ్ ఎఫ్ఎల్ఎన్ ఒక హక్కుగా ఇవ్వబోతున్నామని స్పష్టం చేశారు. తల్లికి వందనం చివరి దశ నిధులను విడుదల చేశామని ప్రకటించారు. తల్లికి వందనం కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేశామని గుర్తుచేశారు. చివరి విడతగా పెండింగ్ దరఖాస్తులను ఆమోదిస్తూ రూ. 325కోట్లు విడుదల చేశామని వెల్లడించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా 2024-2025 ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏపీలో కొత్తగా మంజూరైన జవహర్ నవోదయ విద్యాలయాలు, కేంద్రీయ విద్యాలయాలకు దాతల సహాకారంతో భూసేకరణకు చర్యలు తీసుకోవాలని మంత్రి నారా లోకేష్ మార్గనిర్దేశం చేశారు.

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, మోడల్ స్కూళ్లలో కీలకమైన మౌలిక సదుపాయాల అభివృద్ధికి దేశ, విదేశాల్లో స్థిరపడిన ప్రముఖులు, దాతల సహకారం తీసుకోవాలి. ఆసక్తిగల తమ గ్రామాల్లోని స్కూళ్లను దత్తత తీసుకునేలా ఆయా స్కూళ్లకు అవసరమైన మౌలికసదుపాయాలతో ప్రత్యేకమైన వెబ్ సైట్ రూపొందించాలి. జాతీయస్థాయిలో పేరెన్నికగన్న కార్పొరేట్ సంస్థల సహకారాన్ని కూడా తీసుకోవాలి. రాష్ట్రంలోని అనంతపురం, నెల్లూరు, ఏలూరు, కడప చిత్తూరులలో ఆధునీకరించిన సైన్స్ సెంటర్లను త్వరగా ప్రారంభించి, విద్యార్థులకు ఉపయోగకరంగా తీర్చిదిద్దండి. రాష్ట్రవ్యాప్తంగా మంజూరైన 125 ఆటిజం సెంటర్ల నిర్మాణాలను వెంటనే ప్రారంభించి, ఏడాదిలో పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలి. దేశంలోనే అత్యుత్తమ మోడల్ తో అమరావతిలో సెంట్రల్ లైబ్రరీ నిర్మాణాన్ని చేపట్టాలి. 2లక్షల చదరపు అడుగుల్లో డిజైన్ చేస్తున్న ఈ లైబ్రరీ నిర్మాణాన్ని ఏడాదిలోగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోండి. విశాఖపట్నం జగదాంబ సెంట్రల్‌లో ప్రతిపాదించిన రీజనల్ లైబ్రరీని 50వేల అడుగుల్లో నిర్మించేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాల్సిందిగా మంత్రి లోకేష్ ఆదేశించారు. రాష్ట్రంలో పబ్లిక్ లైబ్రరీల బలోపేతానికి చేపట్టాల్సిన చర్యలపై మంత్రి లోకేష్ చర్చించారు. స్థానిక సంస్థల నుంచి సుమారు రూ.213 కోట్ల రూపాయల మేర సెస్సు బకాయిలు పెండింగ్ లో ఉన్నాయి. వాటిని రాబట్టి లైబ్రరీలను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, పాఠశాల విద్య కమిషనర్ విజయరామరాజు, ఇంటర్మీడియట్ విద్య కమిషనర్ కృతికా శుక్లా, సర్వశిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరక్టర్ బి.శ్రీనివాసరావు, విద్యా మౌలిక సదుపాయాల సంస్థ ఎండి సిఎన్ దీవెన్ రెడ్డి, పబ్లిక్ లైబ్రరీస్ డైరక్టర్ కృష్ణమోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యాభివృద్ధి శాఖపై మంత్రి నారా లోకేష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోర్టల్ డెమోను మంత్రి లోకేష్ పరిశీలించారు.దేశానికే రోల్ మోడల్‌గా నైపుణ్యం పోర్టల్‌ను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఏడాదికి 50వేలమంది యువతకు నైపుణ్య శిక్షణకు అవకాశం ఉంటుందని వివరించారు. పీఎం ఇంటర్న్‌షిప్ స్కీమ్‌తో నైపుణ్యం పోర్టల్ అనుసంధానం చేస్తున్నామని మంత్రి వెల్లడించారు.

## భద్రాచలానికి దీటుగా ఒంటిమిట్ట రామాలయం

>> బ్రహ్మోత్సవాల సందర్భంగా జరిగిన సీతారాముల కళ్యాణం లో ఒంటిమిట్ట రామాలయం అభివృద్ధిని ఎవరు ఊహించని విధంగా చేపడతామని సీఎం ప్రకటించారు. అందులో భాగంగా గత నెలలో జరిగిన పాలకమండలి సమావేశంలో ఒంటిమిట్ట రామాలయం అభివృద్ధికి మాస్టర్ సిద్దం చేయాలని నిర్ణయం తీసుకున్నారు. మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసేందుకు దేశంలోనే మూడు మూడు ప్రఖ్యాత సంస్థల్లో ఒకటైన దానికి అప్పగించారు. ఈ మేరకు టీటీడీ ప్లానింగ్ అధికారి రాముడు ఆధ్వర్యంలో నిపుణుల బృందం శుక్రవారం ఒంటిమిట్ట రామాలయాన్ని పరిశీలించింది. రామాలయ పరిసరాలను పరిశీలించారు. అభివృద్ధి చేపట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై క్షుణ్ణంగా శోధించారు. అంతేకాకుండా రామాలయం నాలుగు వైపులా అభివృద్ధి చేసేందుకు కార్యచరణ సిద్ధం చేస్తున్నారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా ప్రస్తుతం తూర్పు వైపు ఉన్న కోదండ రామాలయాన్ని పడమటి వైపున ఉన్న సీతారాముల శాశ్వత కళ్యాణ వేదిక వరకు అభివృద్ధి చేసేందుకు నిర్ణయించారు. దక్షం వైపున ఒంటిమిట్ట రామాలయ అభివృద్ధికి టెంకాయ చిప్పతో చేతబట్టి నిధులను సమీకరించి అభివృద్ధి చేసిన ఆంధ్ర వాల్మీకి వావిలకొలను సుబ్బారావు కొండను అభివృద్ధి చేస్తారు .అందులో భాగంగా గ్రీనరీ పెంపొందిస్తారు. కడప రేణిగుంట జాతీయ రహదారి పక్కనే ఆలయం, పక్కనే ఉన్న ఒంటిమిట్ట చెరువులో బోటింగ్ తో పాటు జాంబవంతుడు విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు పరిశీలించారు. ముఖ్యంగా పడమటి వైపున ఉన్న సీతారాముల కళ్యాణ వేదిక నుంచి ఒంటిమిట్ట రామాలయం కనిపించేలా మాస్టర్ సిద్ధం చేస్తున్నారు. అందులో భాగంగా జాతీయ రహదారిని కూడా అభివృద్ధి చేసే ఆలోచన ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. శాశ్వత అన్నదాన క్యూ కాంప్లెక్స్, అన్నదాన కేంద్రం, రామాలయం తూర్పు వైపున ఉన్న కొండలను పెద్ద ఎత్తున పచ్చదనం పెంపొందించేలా చూడాలని చూస్తున్నారు. ముఖ్యంగా ఇక్కడ ఉష్ణోగ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో కనీసం 7 లేక 8 డిగ్రీల ఉష్ణోగ్రతను తగ్గించే స్థాయిలో పచ్చదనం పెంపొందించాలని టిటిడి భావిస్తోంది. ఉత్తరం వైపున ఉన్న నాగేటి తిప్పను కూడా అభివృద్ధి చేసేందుకు అక్కడ ఏమేమి అభివృద్ధి పనులు చేపట్టాలో చూస్తున్నారు. ఒంటిమిట్ట రామాలయాన్ని టిటిడి కిడ్నీలో విలీనం చేసిన తర్వాత నాడు చంద్రబాబు నాయుడు 100 కోట్లతో అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. 100 కోట్ల నిధులతో చేపటాల్సిన ముఖ్యమైన పనులలో తూర్పు వైపున శ్రీరామ్ ప్రాజెక్టును రామాయణ చరిత్ర కళ్ళకు కట్టినట్లు పర్యాటకులను ఆకర్షించేలా ఏర్పాటు చేయాలని నాడు నిర్ణయించారు. అయితే పరిశీలన దశలోనే ఈ ప్రాజెక్టు ఉండిపోయింది. తాజాగా మాస్టర్ ప్లాన్ లో ఈ పనులను చేపట్టే అవకాశం కనిపిస్తోంది. మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసిన తర్వాత విడతల వారీగా అభివృద్ధి పనులు చేపట్టాలని టిటిడి యోచిస్తోంది. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పెద్ద ఎత్తున యాత్రికులకోసం ఓ పెద్ద సముదాయాన్ని నిర్మించాలని భావిస్తున్నారు. అంతేకాకుండా సిబ్బందికికూడా గృహ సముదాయాన్ని నిర్మించే ఆలోచన ఉన్నట్లు సమాచారం. ఏది ఏమైనా మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసిన తర్వాత మొదటి విడతలోనే కనీసం 100 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు రంగం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. సీఎం ఆదేశాలతో తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి చైర్మన్ బివిఆర్ నాయుడు ఒంటిమిట్ట రామాలయ అభివృద్ధి మాస్టర్ ప్లాన్ అమలు చేసేందుకు ప్రత్యేకంగా చొరవ చూపుతున్నట్లు సమాచారం. దీంతో టిటిడి అధికార యంత్రాంగంలో ప్రత్యేక శ్రద్ధ కనిపిస్తోంది. దీన్ని బట్టి చూస్తే దక్షిణ భారతదేశంలోనే ఒంటిమిట్ట రామాలయం ఒకప్రముఖ పుణ్యక్షేత్రంగా త్వరలోనే అభివృద్ధి చెందే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## అవినీతి వ్యతిరేక చర్యలపై ఇంత వ్యతిరేకతా?

### ఆర్జేడి, కాంగ్రెస్ నేతలు ఉంటే జైలు, లేకుంటే బెయిలు: ప్రధాని మోడీ విమర్శ

పాట్నా, ఆగస్టు 22: తప్పు చేస్తే సిఎం, ప్రధానినైనా తొలగించే బిల్లును విపక్షాలు వ్యతిరేకిస్తుండటంపై ప్రధాని మోడీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్జెడీ, కాంగ్రెస్ నేతలతు ఉంటే జైల్లో, లేకపోతే బెయిల్‌పై ఉన్నారని ఎద్దేవా చేశారు. అందుకే అవినీతికి వ్యతిరేకంగా పోరాడటానికి ప్రవేశపెడుతున్న బిల్లును వ్యతిరేకిస్తున్నారని విమర్శించారు. 50 గంటలు జైలు శిక్ష అనుభవిస్తే ఒక ప్రభుత్వ ఉద్యోగి తన ఉద్యోగాన్ని కోల్పోతున్నప్పుడు జైలు శిక్ష అనుభవించిన ఒక ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి తమ స్థానం నుంచి దిగిపోకుండా ఎలా ఉంటారని మోడీ ప్రశ్నించారు. బీహార్‌లోని గయాజీలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. కొంతకాలం క్రితం కొందరు నేతలు జైళ్ల నుంచి ఫైళ్లపై సంతకాలు చేయడం, ప్రభుత్వ ఆదేశాలు ఇవ్వడం మనం చూశాం. అవినీతికి పాల్పడే నేతలే పరిపాలన చేస్తే ఇక దేశంలో అవినీతిని ఎలా తొలగించగులుతాం? అని మోడీ ప్రశ్నించారు. ఇకపై క్రిమినల్ నేతలకు అటువంటి అవకాశం ఇవ్వబోమని అన్నారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాడటానికి ఎన్డీఎ ప్రభుత్వం తీసుకువస్తున్న చట్టానికి ఎవరూ అతీతులు కారని ప్రధాని కూడా దీని పరిధిలోకి వస్తారని పేర్కొన్నారు. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే బిల్లును అమిత్ షా ఇటీవల లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం వాటిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ పరిశీలనకు పంపారు. తీవ్ర నేరారోపణకు గురై అరెస్టయినప్పుడు కేంద్రమంత్రిని, రాష్ట్ర లేదా కేంద్రపాలిత ప్రాంత ముఖ్యమంత్రిని, రాష్ట్ర మంత్రిని పదవి నుంచి తొలగించేందుకు ఈ బిల్లు అనుమతిస్తుంది. కనీసం అయిదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి, అరెస్టయి, నెల రోజులు నిర్బంధంలో ఉంటే 31వ రోజున వారి పదవి పోయేలా నిబంధనను ఈ బిల్లులో చేర్చారు. వారంతట వారు రాజీనామా చేయకపోయినా కొత్త నిబంధన ప్రకారం పదవి కోల్పోతారు.



## కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఇంటికి చంద్రబాబు

**విజయవాడ.ఆగస్టు22,ప్రభాతవార్తప్రతినిధి:** పసి పిల్లలతో గడపటంలో ఎంతో సంతృప్తిని కల్పిస్తోందని సీఎం చంద్రబాబు అన్నారు.పిల్లలతో ఆడితే అదో ఉపశమన్నారు. ఢిల్లీలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు నివాసానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెళ్లారు. రామ్మోహన్ నాయుడు దంపతులకు ఇటీవల జన్మించిన బాబుకు దీవెనలు అందించారు. రామ్మోహన్ నాయుడు కుటుంబ సభ్యులతో ముచ్చటించారు.

## కుక్కలకు వీధుల్లో ఆహారం పెట్టొద్దు

>> చేసింది. నియంత్రణ లేకుండా ఆహారం ఇవ్వడం వల్ల అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకుంటున్నాయని వచ్చిన నివేదికలను పరిగణనలోకి తీసుకుని ఈ ఆదేశాలు జారీ చేస్తున్నట్లు చెప్పింది. సామాన్య పౌరులు వీధుల్లో నడిచేటప్పుడుతీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇటువంటి పద్ధతికి స్వస్తి పలకాలని అభిప్రాయపడింది. ఢిల్లీ ఎన్‌సిఆర్‌ప్రాంతం నుంచి వీధి కుక్కలన్నింటిని తరలించాలంటూ ఆగస్టు 11న సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే. వీటి దాడులు పెరిగిపోవడంపై ఆందోళన వ్యక్తం చేసిన ద్విసభ్య ధర్మాసనం ఢిల్లీలో అవి ఎక్కడా కనిపించడానికి వీల్లేదని, వీటిని షెల్టర్లకు తరలించాలని తీర్పు చెప్పింది.

## యాదాద్రి విద్యుత్ కేంద్రం జనవరి 15కు జాతికి అంకితం: తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 4 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కలిగిన యాదాద్రి పవర్ ప్లాంట్‌ను జనవరి 15 నాటికి జాతికి అంకితం చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. అంతేకాకుండా దేశంలోనే ఉత్తమ గ్రీన్ పవర్ ఉత్పత్తి కేంద్రంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. హైదరాబాద్‌లో శుక్రవారం యాదాద్రి పవర్ ప్లాంట్ భూ నిర్వాసితులైన 500 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందచేశారు. అనంతరం మాట్లాడుతూ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ పర్యావరణ అనుమతులపై స్టే ఇవ్వగా దాదాపు రెండు సంవత్సరాల పాటు యాదాద్రి పవర్ ప్లాంట్ పనుల గురించి గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. వేలకోట్ల పెట్టుబడి తో ప్రారంభించిన ఈ యూనిట్ ఒక్కరోజు ఆలస్యమైన నేపథ్యంలో ఆర్థిక భారం తీవ్రంగా రాష్ట్ర ప్రజలపై పడిందని చెప్పారు. గత ఏడాది ఫిబ్రవరిలో మరోసారి ప్రజాభిప్రాయ సేకరణ జరిపించి పర్యావరణ అనుమతులను వెంటనే తీసుకువచ్చామని వివరించారు. అప్పటి నుండి ఈ పవర్ ప్లాంట్ పనులను పర్యవేక్షణ చేస్తూ, ప్రతి వారం ప్రాజెక్టులో పూర్తి చేయాల్సిన పనులకు క్యాలెండర్ నిర్దేశించి ఆ మేరకు ముందుకు వెళ్తున్నామని వెల్లడించారు. వీటితోపాటు పవర్‌ప్రాజెక్టుకు బొగ్గు సరఫరా చేసేందుకు రైల్వే లైన్, కార్మికులు అధికారులు ఉండేందుకు టౌన్షిప్‌ఏర్పాటును సకాలంలో పూర్తి చేస్తామన్నారు. ముఖ్యంగా పవర్ ప్లాంట్ పరిసరాల్లోని గ్రామాల్లో ప్రపంచ స్థాయివిద్యను,కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందిస్తామని పేర్కొన్నారు. పవర్ ప్లాంట్ పరిసరాలలోని ప్రతి మండలానికి ఒక అంబులెన్స్‌ను ఏర్పాటు చేస్తామన్నారు.

## వారం - వర్జ్యం

23-08-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు,
అమావాస్య, ఉ.11.39
మఖ రా.12.57
వర్జ్యం : ఉ.9.20-11.01
దు.తె.5.54-7.32
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** జీవితభాగస్వామి ద్వారా ధనలాభం పొందుతారు. నూతన వస్తులాభం.

**వృషభం :** నూతన విద్య ఉద్యోగావకాశాలు లభిస్తాయి. చేపట్టిన పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**మిథునం:** కుటుంబసభ్యులతో కలిసి ఆనందంగా గడుపుతారు. ఇంటాబయటా అనుకూలం.

**కర్కాటకం :** దూరప్రాంతాలనుండి శుభవార్తలు అందుకుంటారు. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.

**సింహం:** వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఉద్యోగులకు హోదాలు పెరుగుతాయి.

**కన్య :** భూముల విషయంలో నెలకొన్న వివాదాలు కొంతవరకు పరిష్కారమవుతాయి.

**తుల :** ఉద్యోగులకు హోదాలు పెరుగుతాయి. ఆరోగ్యం, వాహనాల విషయంలో నిర్లక్ష్యం తగదు.

**వృశ్చికం:** పరిశోధనలు, సాంకేతిక విషయాలపై ఆసక్తి చూపుతారు. ఆర్థిక పరిస్తితి అనుకూలం.

**ధనుస్సు:** పొదుపు పథకాలలో వైఫల్యం చెందకుండా జాగ్రత్తను పటించండి.

**మకరం:** సంతాన విద్యా విషయాలపట్ల శ్రద్ధ కనబరుస్తారు. సంఘంలో ప్రత్యేక గౌరవం పొందుతారు.

**కుంభం:** మిత్రుల సహాయంతో అనుకున్న కార్యక్రమాలు పూర్తిచేస్తారు.

**మీనం :** ఇంటాబయటా అనుకూల స్థితి ఉంటుంది. ఆర్థికపరిస్థితి మెరుగుపడుతుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## 8 మంది ఎజిపిలు

>> పి.గణేష్, ఆర్.మల్లిఖార్జునరావు, యు. లోవరాజు, జి.నవీన్, ఐ.సాయిగోపి మనోజ్ కృష్ణలను నియమిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వీరు ఈ బాధ్యతల్లో 3 ఏళ్లపాటు కొనసాగనున్నారు, కన్వీనియన్స్ అలవెన్స్‌తో కూడిన గౌరవ వేతనం నెలకు రూ.44 వేలు చెల్లించనున్నట్లు పేర్కొన్నారు.

## 14 మంది నాన్ క్యాడర్ ఎస్పీ అధికారులకు ఐపిఎస్‌లుగా పదోన్నతి

**విజయవాడ, ఆగస్టు22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర పోలీసు సర్వీసుకు చెందిన 14 మంది నాన్ క్యాడర్ ఎస్పీలకు కన్ఫర్డ్ ఐపీఎస్లుగా పదోన్నతి లభించింది. బి.లక్ష్మీనారాయణ, కె. ఈశ్వరరావు, కె.చౌడేశ్వరి, ఇ.సుప్రజ, కేవీ శ్రీనివాసరావు, కె.లావణ్యలక్ష్మి,ఎ.సురేష్బాబు,డి.హిమావతి, కె.లతామాధురి, పి.వెంకటరత్నం, కె. కృష్ణ ప్రసన్న,ఎం.సత్తిబాబు, కరీముల్లా షరీఫ్, పి.శ్రీనివాస్‌లు పదోన్నతిపొందిన వారిలో ఉన్నారు.

## నెలకు రూ.400కే ఫైబర్ టివి బేసిక్ ప్లాన్

>> దీని కోసం ఆన్‌లైన్ విధానం,సమీపంలోని బీఎస్ఎన్ఎల్ సర్వీస్ సెంటర్లను సంప్రదించవచ్చు. బీఎస్ఎన్ఎల్ఎఫ్‌టీటీహెచ్ వినియోగదారులు కేవలం రూ.140 చెల్లించి ఈ సేవలు పొందవచ్చు. లెటక్ కేబుల్ ఆపరేటర్లు బీఎస్ఎన్ఎల్ టెలికాం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పార్టనర్లుగా(టీఐపీ) నమోదు చేసుకోవచ్చు. దీని గురించి అవగాహన కల్పించేందుకు మేళాలు నిర్వహిస్తాం' అని శేషాచలం వివరించారు. ఇటీవల ప్రకటించిన ఫ్రీడం ప్లాన్‌కు ప్రజల నుంచి విశేష స్పందన వచ్చిందని,వినియోగదారుల సంఖ్య 3 రెట్లు పెరిగిందని తెలిపారు. అంత్యోదయ మిషన్‌లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 1380 4జీ టవర్లను అప్‌డేట్ చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో బిఎస్ఎన్ఎల్ ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్లు బుంగ రవికుమార్,ఎల్.శ్రీను,జిఎంలు మురళీకృష్ణ,వెంకటప్రసాద్‌లు పాల్గొన్నారు.

## సిపిఐ అగ్రనేత సురవరం ఇక లేరు

>> స్థాయి నేతగా ఎదిగారు. సురవరం సుధాకర్ రెడ్డి కొండ్రవుపల్లి అనే మారుమూల పల్లెలో జన్మించి సీపీఐ పార్టీలో జాతీయ స్థాయి నేత గా ఎదిగారని, వారు ఎన్నో ప్రజా పోరాటాలు, ఉద్యమాలు చేశారు.



# విఘ్నేశ్వరుని పండగకు సిద్ధమౌతున్న దక్షిణ కైలాసం

**(శ్రీకాళహస్తి, ప్రభాతవార్త):** శ్రీకాళహస్తి పట్టణం వినాయక చవితి సంబరాలకుసిద్ధమౌతుంది. కొన్ని సంవత్సరాలుగా యువత రంగంలో దిగింది. ఏర్పాట్లలో యువకులు చురుగ్గా చందాలు వసూలు చేసుకూంటూ ఏర్పాట్లలో తలమునలకయ్యారు. పరిచయాలున్న చోట్లల్లా వసూలు చేసుకుంటున్నారు. అయితే విఘ్నేశ్వరుని పండగకు ఈ ఏడాది రెవెన్యూ, పోలీసు అధికారులు ఎనలేని నిబంధనలను ప్రకటించారు. విగ్రహం 12 అడుగుల దాటరాదని ఏర్పాటుకు ముందస్తు అనుమతి తీసుకోవాలని ఎన్ని రోజులు ప్రతిష్టిస్తారు? ఎన్ని రోజులకు నిమజ్జనం చేస్తారు? అనే వివరాలు ఇవ్వాలి. వినాయకుని పండగకు మరో నాలుగు రోజులు మాత్రమే సమయం ఉంది. ఈ ఏడాది శ్రీకాళహస్తీశ్వరాలయం సారధ్యంలో అతి పెద్ద విగ్రహం ఏర్పాటు చేయుటకు సన్నాహాల చేస్తున్నారు. నిబంధనలతో నిర్వాహాకులు సందిగ్ధంలో ఉన్నారు. గతంలో పలుమార్లు దేవస్తానమే చవితి సంబరాలు నిర్వహిస్తుందని ప్రకటించిన ప్రకటనలు ఏమయ్యాయో? మళ్ళీ అ ఏడాది ఆర్‌డిలో దేవస్థానం అతిపెద్ద విగ్రహం ఏర్పాటు చేస్తారని ప్రకటించారు. 2014లో ఆంధ్ర రాష్ట్రంలో ఏర్పడ్డ తెలుగుదేశం ప్రభుత్వంలో ఇక మీదట దేవస్థానమే వినాయక చవితి సంబరాల్ని అధికారికంగా నిర్వహించాలని మంత్రి హోదాలో అప్పటి శాసనసభ్యుడు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ప్రకటించారు. అప్పటి చైర్మెన్ కూడా ఈ ప్రతిపాదనను అమలు చేయాలని పట్టుబట్టారు. కొంత కాలం ధర్మకర్తల మండలి కూడా ఉంది కానీ ఈ ప్రతిపాదనలు ఏమయ్యాయే ముక్కంటీశునికే ఎరుక. వారి పరిపాలన ముగిసింది. కొత్త పాలకులు మాత్రం ఉత్సవాల జోలికి పోలేదు. పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో పండగలకు ఎంతో ప్రాధాన్యత ఉంది. అంతేకాక పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో దేవస్థానమే నెల నెలా ఒక్కొక్క ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ హిందూ పండగలకు సంబంధించి ఈ తరం వారికి అవగాహన కల్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో గత 20 సంవత్సరాలుగా వినాయకచవితి సంబరాల్ని హైదరాబాదును మరిపించే విధంగా నిర్వహించారు. ఇందులో ప్రధానంగా పట్టణ నడిబొడ్డులోని బేరివారి మండపం, పెండ్లి మండపం వద్ద ప్రత్యేక కమిటిలుగా ఏర్పడి యువకులు నాలుగుమాడావీధుల్లోని వ్యాపారస్తుల భాగస్వామ్యంతో నిర్వహించారు. చవితి సంబరాలు 9 నుంచి 11 రోజులు నిర్వహించటం ఆనవాయితిగా మారింది. అయితే కొంత కాలం జోరు తగ్గింది. 9 రోజులకే పరిమితమైంది. అంతేకాక పట్టణంలోని సుమారు 400 చోట్ల వినాయక విగ్రహాల్ని ఏర్పాటు చేసి మూడు, ఐదు, ఏడు రోజులు సంబరాలు జరిపి నిమజ్జనం చేయటం జరుగుతుంది. ఈ ఏడాది ప్రధానంగా బేరి వారి మండపం వద్ద వినాయక చవితి సంబరాలను బిజెపి నాయకుడు కోలా ఆనంద్, తెలుగుదేశం నాయకుడు దుర్గాప్రసాద్‌ల సారథ్యంలో, పెండ్లిమండపం వద్ద చవితి సంబరాలను కైకాల వారి సంఘం అధ్యక్షుడు ఒబ్బుమధుసూధన్ సారథ్యంలో నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నారు.

## సీమలో మరో రెండు కీలక సెక్షన్‌లలో ఆటోమేటిక్ సిగ్నలింగ్ వ్యవస్థ

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 22,ప్రభాతవార్త** రైల్వే మంత్రిత్వ శాఖ ప్రతిష్టాత్మకంగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేపట్టిన ఆటోమేటిక్ సిగ్నల్(ఎబిఎస్) వ్యవస్థను రాయలసీమలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో మరో రెండు కీలక సెక్షన్‌లలో తెచ్చేందుకు సంబంధిత ఉన్నతాధికారులు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. సుమారు రూ.750కోట్ల అంచనా వ్యయంతో 536.57కి.మీల రైలు మార్గాన్ని అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆటోమేటిక్ సిగ్నలింగ్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు రైల్వే అధికార వర్గాలు తెలిపాయి. భద్రత, సమయ పాలనలను దృష్టిలో ఉంచుకుని భారతీయ రైల్వేలోని అత్యధిక కి.మీలను ఆటోమేటిక్ సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటు చేస్తోంది. దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో ఈ రైళ్ల విభాగంలో ఎలాంటి అవరోధం, ఆలస్యం కలుగకుండా ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నల్ వ్యవస్థను డబ్లింగ్ రైలు (అప్‌అండ్‌డౌన్)రైలు మార్గాలను ఏకకాలంలో పూర్తి చేసేందుకు అధికార యంత్రాంగం ప్రణాళిక సిద్ధం చేసింది. గుతకల్లు డివిజన్‌లో రేణిగుంట-గుంతకల్లు-వాడి మార్గం లో పనులను ప్రారంభించిన విషయం పాఠకులకు విధితమే. తాజాగా వాడి-గుత్తి-వాడి సెక్షన్‌లో మొలగవల్లి-ఆదోని మధ్య మొత్తంగా 31.25కి.మీలలో ఆటోమేటిక్ సిగ్నల్ వ్యవస్థను అందు బాటులో తీసుకోరానుంది. ఇందుకు సంబంధించిన నాన్-ఇంటర్లాంకింగ్ సాంకేతిక పనులను 29న చేపట్టి పూర్తి చేసి ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్ వ్యవస్థను అందుబాటులో తీసుకోరానున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

## సీమ మీదుగా బెంగళూరు-బీదర్ మధ్య తిరిగే రైళ్లు సెప్టెంబరు వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 22,ప్రభాతవార్త** ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రాయలసీమ జిల్లాల మీదుగా బెంగళూరు-బీదర్-బెంగళూరుల మధ్య నడుపుతున్న ప్రత్యేక బై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను సెప్టెంబరు వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. బెంగళూరు నుంచి బీదర్ వెళ్లే నెంబర్ 06539ప్రత్యేక బై వీక్లీ ఎక్స్‌ప్రెస్ సెప్టెంబరు 5నుండి 28వరకు పొడిగించారు. ఈరైలు ప్రతి శుక్ర, ఆదివారాల్లో బెంగళూరు నుండి రాత్రి 9.15గంటలకు బయలుదేరి మరుసటి రోజు బీదర్ చేరుకుంటుంది.

# భారీ మొత్తంలో గంజాయి పట్టివేత

### - రైల్వే పోలీసులపై ప్రశంసల వెల్లువ



**నెల్లూరు క్రైమ్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** నెల్లూరు రైల్వే పోలీసుల తనిఖీల్లో భారీ మొత్తంలో గంజాయి పట్టుబడింది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గత కొంతకాలంగా రైళ్లలో గంజాయి అక్రమ రవాణాను నిరోధించేందుకు నెల్లూరు ప్రభుత్వ రైల్వే పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నారు. ఈ క్రమంలోనే చెన్నై నగరానికి చెందిన ఇద్దరు వ్యక్తులు గంజాయిని అక్రమంగా రవాణా చేస్తూ పోలీసులకు చిక్కారు. ఈ సంఘటన సంబంధించిన వివరాలను నెల్లూరు రైల్వే డిఎస్పి మురళీకృష్ణ శుక్రవారం తన కార్యాలయంలో వెల్లడించారు. ఆయన తెలిపిన సమాచారం మేరకు, గంజాయి రవాణాను నిరోధించే చర్యల్లో భాగంగా రైల్వే పోలీస్ సిబ్బంది తమ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నెల్లూరు, గూడూరు కావలి తదితర రైల్వేస్టేషన్లో తరచూ విస్తృత తనిఖీలు చేపడుతున్నారు. ఈ క్రమంలో నెల్లూరు జీఆర్పి సిఐ సుధాకర్ తన సిబ్బందితో కలిసి తనిఖీలు చేపడుతున్న సమయంలో ఒరిస్సా రాష్ట్రం రాయగడ్ నుండి చెన్నై వెళ్లే 18189 రైలు నుండి దిగిన ఒక మహిళ, మరొక వ్యక్తి అనుమానాస్పదంగా తిరుగుతూ ఉండడంతో వారిద్దరిని అదుపులోకి తీసుకున్నారు. వారి బ్యాగులను తనిఖీ చేయగా చెన్నై నగరం ఫిషర్మెన్ పేటకు చెందిన పళని రాజేష్ వద్ద 14.5 కిలోల గంజాయి, అదే ప్రాంతానికి చెందిన జెబునిషా అనే మహిళ వద్ద 8 కిలోల గంజాయిని ప్యాకెట్ల రూపంలో పార్సిల్ చేయబడి ఉండడాన్ని గుర్తించారు. దాని విలువ రూ. 4.50 లక్షలు ఉంటుందని తెలిపారు. నిందితులు ఇద్దరిని అదుపులోకి తీసుకున్న రైల్వే పోలీసులు కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్ కు ఆదేశించారు. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన సిఐ సుధాకర్‌తో పాటు రైల్వే ఎస్సై హరిచందన,

ఆర్పిఎఫ్ ఎస్ఐ శివరావత్, కానిస్టేబుళ్ల జయప్రకాష్, మణికంఠ, కిరణ్ కుమార్ లను ఈగల్ ఐజి రవికృష్ణ, రైల్వే డిఐజి సత్య ఏసుబాబులు ప్రత్యేకంగా అభినందించినట్లు డిఎస్పి తెలిపారు.

# ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోంది

### సెంట్రల్ జైలు బయట బారికేడ్ల వ్యవహారం దారుణం
### నా కుమారుడి పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారు
### మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో ఆగస్ట్ 22 (ప్రభాతవార్త):** రాష్ట్రంలో అభూతకల్పనలతో కూడిన లిక్కర్ స్కాం వ్యవహారంలో చంద్రబాబు ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని మాజీ మంత్రి, పుంగ నూరు శాసనసభ్యుడు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆరోపించారు. స్థానిక సెంట్రల్ జైలులో లిక్కర్ కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న తన కుమారుడు, రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డిని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పి. విఠల్ రెడ్డి, రాజారెడ్డిలు ములాఖత్ లో భాగంగా శుక్రవారం ఉదయం కలసి మాట్లాడారు. అనంతరం జైలు బయట రామచంద్రారెడ్డి మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు తమ ప్రభుత్వ హయాంలో సెంట్రల్ జైలులో ఉన్నపుడు అన్ని రకాల సౌకర్యాలు కల్పించామని, జైలు బయట కూడా మీడియాతో సహా స్వేచ్ఛాపూరిత వాతావరణం ఉండేద న్నారు. అయితే ఇప్పుడు అందుకు భిన్నంగా పరిస్థితులున్నాయన్నారు. జైలు దరిదాపుల్లోకి కూడా మీడియాను రాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. కోర్టు ఇచ్చిన ఆదేశాలను సైతం విస్మరిస్తూ మిథున్ రెడ్డికి జైలులో సౌకర్యాలు కల్పించడంలో ఇబ్బందులు పెడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ చంద్రబాబు సర్కార్ వ్యవహరిస్తున్న తీరును తెలియజేస్తామన్నారు. ఇప్పుడు ప్రవర్తిస్తున్న తీరుకు భవిష్యత్తులో తప్పనిసరిగా ప్రతిఫలం తీసుకోక తప్పదన్నారు. ములాఖత్ కు వస్తే అనేక ఇబ్బందులు కలుగజేస్తూ ఆంక్షలు విధిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం నగర వైసీపీ అధ్యక్షులు మార్గాని భరత్, కొవ్వూరు, నిడదవోలు నియోజకవర్గాల వైసీపీ కో ఆర్డినేటర్లు తలారి వెంకట్రావు, జి. శ్రీనివాస్ నాయుడు, యువ నాయకులు జక్కంపూడి గణేష్, మార్తి లక్ష్మి ృ, కానుబోయిన సాగర్, న్యాయవాది సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

## చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కందుల దుర్గేష్



**విజయవాడ, ఆగస్టు22, ప్రభాత వార్తప్రతినిధి:** తెలుగుజాతికి కళామతల్లి అందించిన ముద్దుబిడ్డ చిరంజీవి అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. మెగాస్టార్ చిరంజీవి 70వ పుట్టిన రోజు సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. తన నటన, డ్యాన్స్, ఫైట్స్, మ్యానరిజంతో తెలుగు తెరకు కమర్షియల్ సినిమాల అర్థం చెప్పిన హీరో, కమర్షియల్ సక్సెస్ ల మధ్య నటనా ప్రావీణ్యాన్ని చూపించిన నటుడు చిరంజీవి అని అన్నారు. ఎన్నో కష్టాలు, సవాళ్లు, అవమానాలను తట్టుకొని స్వయంకృషితో సినీవినీలాకాశంలో మెగాస్టార్ గా ఎదిగిన ఆయన ప్రస్థానం ప్రతి ఒక్కరికీ ఆదర్శమన్నారు. అకుంఠిత దీక్షతో ప్రతి అవకాశాన్ని పట్టువిడవకుండా అందిపుచ్చుకొని నటనలో శిఖరాగ్రాన్ని అధిరోహించిన వ్యక్తి చిరంజీవి అన్నారు.

**చిరంజీవికి బిజెపి ఎపి చీఫ్‌మాధవ్ అభినందనలు**

మెగాస్టార్ చిరంజీవికి ఆయన జన్మదినం సందర్భంగా బిజెపీ ఏపీ చీఫ్‌మాధవ్ అభినందనలు తెలిపారు. స్వయం కృషితో చిరంజీవి చలనచిత్ర జీవితంలో అద్భుత ఫలితాలను సాధించారన్నారు. రక్తదానం, నేత్రదానం వంటి కార్యక్రమాలతో ఆయన సామాజిక సేవలో అందరికి ఆదర్శంగా నిలిచారన్నారు.

# బిజెపి రాష్ట్ర నూతన కార్యవర్గం ప్రకటన

### - పార్టీ కీలక నేతలకు ప్రాధాన్యతతో కూడిన పదవులు

**విజయవాడ,ఆగస్టు 22,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ బిజెపి రాష్ట్ర నూతన కొత్త కార్యవర్గాన్ని ప్రకటించింది. ఎపి బిజెపి చీఫ్ పివిఎన్ మాధవ్ ఈ మేరకు వివరాలు వెల్లడించారు. కార్యవర్గంలో పార్టీ కీలక నేతలందరికి ప్రాధాన్యతతో కూడిన పదవులు అప్పగించారు .దాదాపు ప్రతి పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి కీలక నేతలకు నూతన కార్యవర్గంలో చోటు దక్కింది. పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బిట్ర శివన్నారాయణ,( గుంటూరు) గారపాటి సీతారామాంజనేయ చౌదరి,( ఏలూరు) కాపు రామచంద్రారెడ్డి, (అనంతపురం) పుట్టేటి సురేందర్ రెడ్డి,(నెల్లూరు ) పైడి వేణు గోపాలం,( శ్రీకాకుళం) శ్రీ.కోలా ఆనంద్( తిరుపతి), బొల్లిన నిర్మలా కిషోర్ ( ఏలూరు), గుడిసె దేవానంద్,(శ్రీ సత్యసాయి) డాక్టర్ అశోక్ రాజు(చిత్తూరు) ఆడారి ఆనంద్ కుమార్(అనకాపల్లి) నియమి తులయ్యారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శులుగా సన్నారెడ్డి దయాకర్ రెడ్డి( తిరుపతి) నాగోతు రమేష్ నాయుడు, (అన్నమయ్య) మట్టా ప్రసాద్(కృష్ణ), సాలగ్రామ లక్ష్మీప్రసన్న(కాకినాడ) నియమితులయ్యారు. రాష్ట్ర కార్యదర్శులుగా కె సురేంద్ర మోహన్,( విశాఖపట్నం)రెడ్డి పావని ( విజయనగరం) బొమ్ముల దత్తు, (తూర్పు గోదావరి), సురవరం గీతా మాధురి(కర్నూలు). బొడ్డు నాగ లక్ష్మీ,(ఎన్టీఆర్. విజయవాడ). మేకల హనుమంత రావు,( పల్నాడు) ,సందిరెడ్డి శ్రీనివాసులు (అనంతపురం) బోగిరెడ్డి ఆదిలక్ష్మీ( పశ్చిమ గోదావరి) ఉమ్మిడి సుజాత (విశాఖపట్నం), ఈరోజి స్వప్న కుమారి (అల్లూరి సీతారామరాజు) రాష్ట్ర కోశాధికారిగా మొగళ్ల నాగేంద్రరావు(విశాఖపట్నం) రాష్ట్ర సంయుక్త కోశాధికారిగా కందుకూరి సత్య నారాయణ (నెల్లూరు) రాష్ట్ర కార్యాలయ కార్యదర్శిగా బి.ఎల్.ఎన్.పవన్ (ఎన్టీఆర్ విజయవాడ) ,రాష్ట్ర సెల్స్ కన్వీనర్‌గా .కె.చిరంజీవి రెడ్డి (అనంతపురం) రాష్ట్ర సెల్స్ కోకన్వీనర్ గా. నిడమనూరి సూర్య కళ్యాణ్ చక్రవర్తి( ప్రకాశం) నియమితులయ్యారు.

# బుడమేరుపై దుష్ప్రచారం చేస్తే కఠిన చర్యలు

### ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు

**విజయవాడ,ఆగస్టు 22,ప్రభాతవార్త ప్రతినిధి:** బుడమేరు పొంగుతుందని సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారం చేస్తున్నారని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎంఎల్ఏ బోండా ఉమామహేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఉదయం కండ్రిక వద్ద నుంచి గుణదల 33 తూముల వరకు బుడమేరు, కాలువలను అధికారులతో లకలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ...గత వర్షాకాలంలో బుడమేరు కాలువల్లోకి ఎగువ ప్రాంతాల నుంచి క్కొసారిగా భారీగా వరద నీరు వచ్చి చేరడంతో సింగ్‌నగర్ ప్రాంతం వరద ముప్పును ఎదుర్కొన్న సంగతి తెలిసిందే అని అన్నారు ఆ సమయంలో కృష్ణానదిలోకి నీరు వెళ్ళే మార్గాలు సరిగా లేకపోవడం, కాలువల్లో గండ్లు పడటం వల్లే ముంపు పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు.

గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే బుడమేరుకు వరదలు వచ్చాయన్నారు.

# రాష్ట్రంలో కూటమి ఎమ్మెల్యేల అరాచకాలు శ్రుతిమించాయి: మాజీ మంత్రి సాకే శైలజానాధ్

**విజయవాడ,ఆగస్టు22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కూటమి ఎమ్మెల్యేల అరాచకాలు శృతిమించాయని, అయినా ఒక్కరిపైనా కేసు నమోదు కావడం లేదని మాజీ మంత్రి వైసిపి నేత సాకే శైలజానాథ్ విమర్శించారు. గురువారం తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ అరాచకాలకు పాల్పడుతున్న ఎమ్మెల్యేలకు చంద్రబాబు వంతపాడుతున్నారని అన్నారు. దీంతో రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపుతప్పాయని, మహిళలు, ఉద్యోగులు ప్రతిపక్ష నాయకులపై దాడులు యథేశ్చగా సాగుతున్నాయని పేర్కొన్నారు. 14 నెలల పాలనలో దాడులు, దౌర్జన్యాలతో సుపరిపాలన అనే అర్థాన్నే మార్చేశారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎక్కడా పరిపాలన సాగడం లేదని పేర్కొన్నారు. వ్యవస్థలను ప్రణాళికాబద్ధంగా నాశనం చేస్తున్నారని విమర్శించారు. టిటిడి




చైర్మన్ పదవికి మచ్చ పవిత్రమైన శ్రీవారి క్షేత్రంలో ఉండి బిఆర్ నాయుడు అనకూడని పదాలు వాడుతున్నాడని మాజీ మంత్రి అంబటి రాంబాబు విమర్శించారు. హిందువుల మనోభావాలు దెబ్బతినేలా ఆయన వ్యవహారశైలి ఉందని పేర్కొన్నారు. నూజెన్, ఆర్థోఆయిల్ పేరుతో ప్రజలను వంచించాడని అన్నారు. అలాగే అటవీ సిబ్బందిపై దాడిచేసిన బుడ్డా రాజశేఖర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని, అటవీ సిబ్బందిపై దాడిచేస్తే పవన్‌కల్యాణ్‌లో స్పందన లేదని విమర్శించారు.

# తిరుమల సమాచారం

## శాస్త్రోక్తంగా కామాక్షి అమ్మవారికి లక్ష కుంకుమార్చన



**తిరుమల,ఆగస్టు 22ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడిఆధ్వర్యంలోని తిరుపతిలోని ప్రముఖ శైవాలయం కపిలేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం లక్షకుంకుమార్చన శాస్త్రోక్తంగా జరిపించారు. ఆలయఅర్చకులు కామాక్షిఅమ్మవారికి శ్రావణమాసంలో చివరి శుక్రవారం పవిత్రంగా లక్షకుంకుమార్చన వేదోక్తంగా నిర్వహించారు. ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు గణపతిపూజ, లక్షకుంకుమార్చనతో మొదలుపెట్టిన అర్చకులు మధ్యాహ్నం లక్షకుంకుమార్చన చేశారు. సాయంత్రం 6గంటలకు స్వామిఅమ్మవార్లు తిరువీధి ఉత్సవంలో ఊరేగింపుగా భక్తులకు దర్శనమిచ్చారు. .ఆలయ డిప్యూటీ ఇఒ నాగరత్న, ఎఇఒ సుబ్బరాజు, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, అర్చకులు పాల్గొన్నారు.

## రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందాలని వేడుకున్నా

### - మంత్రి డోలాబాలవీరాంజనేయులు



**తిరుమల,ఆగస్టు 22ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోని ఎన్‌డిఎ ప్రభుత్వ సహకారంతో ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమానికి పెద్దపీట వేశారని, పేదప్రజల ఆర్థిక అభివృద్ధికి ప్రాధాన్యత నిస్తున్నారని రాష్ట్రమంత్రి డోలబాల వీరాంజనేయులు తెలిపారు. ఏడాదిపాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం జరిగిందన్నారు. మరిన్ని సంక్షేమపథకాలు అమలుచేయాలని సిఎం చంద్రబాబు కృత నిశ్చయంతో ఉన్నారన్నారు. రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందాలని, ఇందుకు దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులుండాలని ప్రార్థించానన్నారు. తిరుమలలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం అభినందనీయమన్నారు. కుటుంబంతో కలసి శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్‌దర్శనంలో మంత్రి బాలవీరాంజనేయులు శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి ఆశీస్సులతో అన్నీ శుభాలు



**తిరుమల,ఆగస్టు 22ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు తిరుమల వేంకటేశ్వరస్వామిని దర్శనం చేసుకుని ఆశీస్సులందుకుంటే అన్నీ శుభాలు కలుగుతాయని ప్రముఖులు విశ్వాసం వెలిబుచ్చారు. శుక్రవారం ఉదయం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సంజయ్‌కరోలే కుటుంబంతో కలసి, సినీనిర్మాత డివివి దానయ్య, ఎస్‌పిఎఫ్ డిజి డాక్టర్ త్రివిక్రమ్‌వర్మ దంపతులు ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. శ్రీవారి వారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## దేవుని ఆశీస్సులు దేశప్రజలందరిపై ఉండాలి

### - బిసివై పార్టీ అధినేత రామచంద్రయాదవ్



**తిరుమల,ఆగస్టు 22ప్రభాతవార్తప్రతినిధి:** లోకక్షేమం కాంక్షిస్తూ పుంగనూరులో మూడురోజులపాటు శ్రీలక్ష్మీనరసింహస్వామి సహిత మహా సుదర్శన యాగం నిర్వహించడం జరిగిందని బిసివై పార్టీ అధినేత బోడేరామచంద్రయాదవ్ తెలిపారు. కలియుగదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు దేశప్రజలందరిపై ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. మహాసుదర్శనయాగం పూర్తయిన సందర్భంగా శుక్రవారం ఉదయం తిరుమలకు చేరుకుని కుటుంబంతో కలసి స్వామివారిని దర్శించుకోవడం జరిగిందన్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో కుటుంబసభ్యులతో కలసి ఆయన ఆలయంలోనికి చేరుకుని గోవిందుడి ఆశీస్సులందుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## మొదటి ఘాట్‌లో రెండు ప్రమాదాలు

### - బ్రేక్ ఫెయిల్‌తో ఆర్టీసి బస్సును ఢీ కొన్న కారు - కొండను ఢీకొన్న వ్యాన్

**తిరుమల,ఆగస్టు 22ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలనుండి తిరుపతికి వెళ్ళే మొదటిఘాట్‌లో శుక్రవారం మధ్యాహ్నం రెండు ప్రమాదాలు జరిగాయి. శ్రీవారి దర్శనానంతరం కారులో తిరుపతికి దిగుతున్న భక్తులు ఘాట్‌లో 26వ మలుపువద్ద బ్రేక్‌ఫెయిలవడంతో ముందువెళుతున్న తిరుమల డిపో ఆర్టీసి బస్సును ఢీ కొంది. ఈ సంఘటనలో కారులోప్రయాణీకులకు స్వల్పగాయాలయ్యాయి. బ్రేక్ ఫెయిలవడంతో జరిగిన ప్రమాదంతో ఘాట్‌లో ట్రాఫిక్ స్తంభించింది. వాహనాలకు అంతరాయం ఏర్పడింది. అలిపిరి ఏవిఎస్ఓ రమేశ్‌కృష్ణ సిబ్బందితో అక్కడకు చేరుకుని కారును తప్పించడంతో ట్రాఫిక్ సమస్య పరిష్కారమైంది. అలాగే సాయంత్రం మొదటిఘాట్‌లో తిరుగుప్రయాణమైన విజయవాడ భక్తుల వ్యాన్ అదుపుతప్పి గోడను ఢీకొంది. ముందుభాగం దెబ్బతింది. 10మంది విజయవాడ భక్తుల్లో ముగ్గురు పిల్లలు ఉన్నారు. వీరంతా స్వల్పగాయాలవడంతో 108లో తిరుపతికి తరలించారు. ప్రమాదాలకు గురైన వాహనాలను అలిపిరికి తరలించారు. తిరుమల ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేశారు.

## ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్‌కు రూ.50లక్షలు విరాళం

**తిరుమల,ఆగస్టు 22ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఎస్వీప్రాణదానంట్రస్ట్‌కు దాత 50లక్షలు రూపాయలు డిడిని అందించారు. శుక్రవారంసాయంత్రం ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌గ్రూప్‌కు చెందిన ఎక్స్‌ప్రెస్ ఇన్‌ఫ్రా ఎండి కవిత సింఘానియా దాత తరపున వారి ప్రతినిధులు జాన్‌మణి, మురళిలు టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి అందజేశారు.

## బెంగళూరులో ప్రారంభమైన ఆస్ట్రేలియా ఇండియా రోలర్ స్కేట్ పసిఫిక్ కప్ 2025




**హైదరాబాద్,ఆగస్టు22, ప్రభాతవార్త:** ఆస్ట్రేలియా ఇండియా రోలర్ స్కేట్ పసిఫిక్ కప్ 2025 శుక్రవారం బెంగుళూరులో ప్రారంభమైంది. బెంగుళూరు ఆస్ట్రేలియన్ హైకమిషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నుంచి నిర్వహించే ఈ కార్యక్రమం ఈ నెల 31 వరకు జరగనుంది. ఆస్ట్రేలియా ట్రేడ్, ఇన్వెస్ట్‌మెంట్ కమిషన్ కమిషనర్ హెరియట్ వైట్, ఆస్ట్రేలియా కాన్సులేట్ జనరల్ సంగీత కృష్ణ మూర్తి మాట్లాడుతూక్రీడలు దేశాల మధ్య బంధాలను మరింత బలోపేతం చేస్తాయన్నారు. అంతే కాకుండా క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంచడమే కాకుండా మానసికోల్లాసాన్ని కూడా కల్పిస్తాయన్నారు. ఇందులో పాల్గొనే క్రీడాకారులు విజయాన్ని సాధించి దేశానికి మంచి పేరుతీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో అర్జున్ అవార్డు గ్రహీత అనుప్‌కుమార్, భారత క్రీడాకారులు చైత్రదీపిక, హృతిక్, తదితరులు పాల్గొన్నారు.

వార్త


కోపంగా ఉన్నప్పుడు నీవు ఏ పని చేయొద్దు, అప్పుడు అన్నీ పొరపాట్లే చేస్తావు.

-బల్తజాన్

# రైతు బతుకుతో ఆటలొద్దు!

ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో రైతు ఎడాపెడా సమస్యలతో నిరాశానిస్పృహలతో బతుకుతున్నాడు. ఒకపక్క రుతుపవనాల కారణంగా ఎడతెరిపి లేని భారీవర్షాలతో పంట సంరక్షణకు ఆస్కారం లేక రైతాంగాన్ని కృంగదీస్తుంటే, మరోపక్క 'యూరియా' కొరత రైతు భవిష్యత్‌నే ప్రశ్నిస్తోంది. దేశవ్యాప్తంగా యూరియా సమస్య ఉన్నట్లు వార్తలు వస్తున్నా తెలంగాణ రాష్ట్రంలో ఉన్నంత కొరత మరెక్కడా లేదు. ఈ కొరత వాస్తవమైనదా! కృత్రిమ కొరతో అర్థంకాని పరిస్థితుల్లో రైతు వ్యవసాయశాఖ దయ కోసం ఎదురుచూడాల్సి వస్తోంది. ఏటా వ్యవసాయ సీజనుకు ముందుగానే ఫలానా సీజన్‌లో యూరియా తదితర ఎరువులు ఎంత మేరకు కావాలి? ఈసారి ఎంత విస్తీర్ణంలో పంటల సాగు జరుగుతుంది. ఆ మేరకు ఎంత యూరియా, ఎరువులు అవసరమౌతాయో నిర్ణయించి కేంద్రాన్ని కేటాయింపులు కోరడం అనాదిగా వస్తోంది. ప్రకృతి ప్రకోపాల బారిన పడిన కర్షకుడు భారమంతా దేవుడి మీదవేస్తాడు. కానీ యూరియా కొరత భారం ఎవరి మీద వేయాలో తెలియని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడు. ఏకధాటిగా కురుస్తున్న వానలు, మునిగిపోయే చేలు, ఒకపక్క విచారిస్తుండడం ఒకటైతే, యూరియా కోసం అంగళ్ల చుట్టూ తిరుగుతూ, మార్క్‌ఫెడ్ దుకాణాల దయాదాక్షిణ్యాల కోసం పొద్దస్తమానం ఎదురుచూసే రైతాంగం ఒకవైపు. పైగా తమకు కావాల్సిన మొత్తం యూరియా కన్నా ఎంతో కొంత దొరికే ఎరువుకోసం ఆయా మార్కెటింగ్ దుకాణాల వద్దకు తెల్లవారుజామునే సీరియల్ కోసం తమ చెప్పులు పెట్టివస్తున్నారని ప్రత్యక్షంగా కనబడే దృశ్యాలు. గ్రామీణ ప్రాంతాల్లో మంచినీటికోసం తిప్పలుపడే మహిళలుఇలాగే వారి వంతు కోసం బిందెలు పెట్టి వచ్చే ఆనవాయితీ తెలిసిందే. ఇప్పుడు పురుషుల వంతొచ్చింది. ఆధునిక వ్యవసాయ పరికరాలు, ఎరువులు, సాగుయంత్రాలు, అందుబాటులోకి వచ్చినప్రస్తుత సమయంలో యూరియా కోసం 'చెప్పుల' వరుసలు చూడటం మనం పురోగమనంలో ఉన్నామా! తిరోగమనంలో ఉన్నామా అనే అభిప్రాయం! కలుగకమానదు. కారణమేదైనా యూరియా కొరతకు వాస్తవ కారణం కేంద్రం రాష్ట్రానికి అవసరమైనంత యూరియా ఎరువులు కేటాయించకపోవడమేనని సుస్పష్టం. రాష్ట్ర ప్రభుత్వం లోపాన్ని ఎత్తిచూపే వారెవరైనా కేంద్రం కేటాయింపుల మీద నోరెత్తరు. పదేపదే రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర ఎరువుల శాఖామంత్రి జెపి నడ్డాకు తమ అవసరాలు చెప్పి వినతులు పంపుకున్నా ఎరువుల సరఫరాలో లోటు కనపడుతూనే ఉంది. అందుకే రైతుకు తగినంత యూరియా, ఎరువులు అందించలేక రాష్ట్ర ప్రభుత్వం చేతులెత్తేసింది. ప్రభుత్వం మిస్ మేనేజ్‌మెంట్ చేసిందనో కృత్రిమ కొరత సృష్టించిందనో ఆరోపణలు చేసి రైతు నుంచి సానుభూతి పొందాలని కొన్ని రాజకీయ పార్టీలు ఆది లోనే రంగప్రవే శం చేసినా అవస్థలు పడుతున్న రైతాంగానికి 'యూరియా' లోటు కేటాయింపుల సంగతి గుర్తించలేనిది కాదు. ఈ ఆగస్టు నాటికే 8.3 లక్షలమెట్రిక్ టన్నుల యూరియా తెలంగాణకు అవసరమౌతుంది. ప్రభుత్వం నుంచి ఎన్నో అభ్యర్థనలు, ఆఖరికి నాలుగు రోజుల క్రితం పార్లమెంటు ముందు ఎంపిల నిరసన ప్రదర్శన తర్వాతనే కేంద్రం దిగివచ్చింది. 50వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరాకు ఎరువులశాఖ సన్నాహాలు చేస్తోంది. రైతులకు తగినంత యూరియా సర్దలేక ప్రభుత్వం తంటాలు పడుతోంది. ఈ రేషన్ ప్రక్రియలో ఎకరాకు ఒక బస్తా యూరియా కూడా ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో నైతే రైతుకు రెండు, మూడు బస్తాలే. విచిత్రమేమిటంటే యూరియా కొరతను దృష్టిలో ఉంచుకొని ఓ రైతు తన స్నేహితుని ఇంట్లో వేడుకకు కానుకగా ఒక బస్తా యూరియా తీసుకెళ్లి సమర్పించుకున్నాడు. ఇలాంటి ఎన్నిసందర్భాలైనా యూరియా కొరతను చాటిచెప్పేవే. మరికొన్ని చోట్లఎరువుల దుకాణాల వాళ్లు రైతుఆదుర్దాను ఆసరా చేసుకొని తమ వద్దనున్న మ్యురేట్ ఆఫ్ పొటాష్, ఎన్‌పికె ఎరువుల చలామణికి ప్రతి రెండు బస్తాలకు ఒక బస్తా యూరియా తమ కొనుగోలు రేటుపై తీసుకోవాలని లింకు పెడ్తున్నారు. సరిగ్గా యూరియా వేయాల్సిన ఈ సమయంలో వేయకపోతే పంటకు సాగుపోషకాలుఅందక దిగుబడిపై ప్రభావం చూపుతుంది. అందుకే రైతు యూరియాను అధికధరకు బ్లాక్ మార్కెట్‌లో కొనేందుకైనా సిద్ధపడుతున్నాడు. సాధారణంగా ఇతర ఎరువులతో లింకు పెట్టి యూరియా విక్రయించడం నాలుగు దశాబ్దాల నాటి బ్లాక్ మార్కెటింగ్ విధానం ఆధునికంగా ఎంతో ఎదిగినా పూర్వకాలపు నాటివిధానాల్లో రైతు దోపిడీని కొనసాగించడం విచారకరం. కేంద్రం ఆయా రాష్ట్రప్రభుత్వాలకు వారి అవసరాలకు అనుగుణంగా కేటాయింపులు, సరఫరా చేయలేకపోవడమే నేటి రైతు దుస్థితికి కారణం. దేశీయ అవసరాలకు తగిన ఉత్పత్తి లేదు. పైగా ముందుచూపు నిర్ణయాలు తీసుకున్న దాఖలాలు లేవు. ప్రస్తుత సీజన్‌లో తెలంగాణలో 1.15 కోట్ల ఎకరాల్లో రైతులు పంటలు సాగు చేసినందున యూరియా డిమాండ్ ఎక్కువ ఉంది. వారికి కావల్సిన యూరియా అందించలేని ప్రభుత్వాలు రైతులు సాగులో అవసరమైన మోతాదు యూరియా కన్నా అధి కంగా వేస్తున్నారనే ఆరోపణలు చేస్తున్నాయి. 'ఆడలేక మద్దెల' ఓడ అన్న చందాన యూరియా కొరత వ్యవహారం నడుస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో కూడాయూరియా కొరత వ్యవహారం బయటకొచ్చింది. వ్యవసాయ సీజన్‌కు అవసరమైన ఎరువులు అందించలేని పరిస్థితికి ప్రభుత్వాలే బాధ్యత వహించాలి. ఏదిఏమైనా యూరియా కొరతకు ఎవరు బాధ్యులైనా రైతుల బతుకుతో ఆటలాడుకోవడం ఏమాత్రం సమంజసం కాదు.

చదరంగంలో మాదిరిగానే జీవితంలో కూడా ముందు చూపు ఎంతో అవసరం.



వి.జాన్సన్

ధైర్యం ఒక ఆయుధం. దాన్ని పట్టుకుంటే అసాధ్యాలన్నీ సుసాధ్యాలౌతాయి.



జార్జి. ఎలియట్

# ప్రజావాక్కు



## మెరిట్ లిస్ట్ ప్రకటించిన తర్వాత డిఎస్సీ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ నియామకాల కోసం డిఎస్సీ 2025 నిర్వహించింది. రేపో మాపో ఫలితాలు వెల్లడించే అవకాశాలు ఉన్నాయి. అయితే నేరుగా డిఎస్సీ నియామకాలకు సంబంధించి ఎంపికజాబితా విడుదల చేయాలని ప్రభుత్వం సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది. కానీ డీఎస్సీ 2025 అభ్యర్థుల మెరిట్ లిస్ట్ ప్రకటించిన తర్వాత సెలక్షన్ లిస్ట్ ప్రకటించి నియామకాలు జరపాలి. డిఎస్సీ 2025 నియామకాలకు సంబంధించి మెరిట్ లిస్ట్ ముందు ప్రకటించి తర్వాత సెలెక్షన్ జాబితా విడుదల చేయాలి. కానీ నేరుగా సెలెక్షన్ జాబితా ప్రకటించి సర్టిఫికేట్‌ల వెరిఫికేషన్ చేయడం సరికాదు. నేరుగా సెలెక్షన్ జాబితా విడుదల చేయడం జరిగితే రిజర్వ్ కేటగిరీ అభ్యర్థులకుఅనగాఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా అభ్యర్థులకు నష్టం జరిగే అవకాశం ఉంది. గతంలో ఎప్పుడూ ఇలా జరగలేదు. మెరిట్ లిస్ట్ ప్రకటించి అన్ని రిజర్వ్ కేటగిరీలకు కటాఫ్ మార్కులుతెలియజేసిన అనంతరం నియామకాలు చేపట్టేవారు. కాబట్టి ప్రస్తుతప్రభుత్వం గతంలోలాగా మెరిట్‌లిస్ట్ ప్రకటించిన తరువాతే నియామకాలు చేపట్టాలి.

- వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా

## ఉద్యోగం నుండి తొలగించే బిల్లు

ప్రభుత్వ ఉద్యోగులు ఐపిఎస్, ఐఎఎస్ నుండి అటెండర్ వరకూ అన్ని శాఖల అధికారులు లంచం తీసుకొని దొరికితే, ప్రభుత్వ ఉద్యోగులకు సస్పెండ్ కాకుండా ఉద్యోగం నుండి తొలగించే బిల్లునుతేవాలి. అప్పుడే ప్రభుత్వ సంక్షేమ పథకాలనుపేదప్రజలకు అందుతాయి. అప్పుడు ప్రభుత్వానికి ప్రజలకు నమ్మకం, గౌరవం ఉంటుంది. ప్రభుత్వానికి జవాబు దారీతనం నిలుస్తుంది. ఈ బిల్లు వాళ్ల ఎందరికో దక్కాల్సిన ప్రభుత్వ ఫలాలు, అన్యాక్రాంతం కాకుండా ఉంటుంది.

- సరాఫ్ ప్రభాకర్ చారి, మేడ్చల్

## ఢిల్లీ సిఎం మీద దాడి హేయం

ప్రజల నుంచి ఫిర్యాదులు అందుకునేందుకు ప్రతీవారం నిర్వహిస్తున్న జన్ సున్‌వాయి కార్యక్రమంలో పాల్గొన్న ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై దాడి అమానుషం. ముఖ్యమంత్రికే రక్షణ లేకపోతే మామూలు వారి పరిస్థితి ఏమిటి అనే సందేహం కలుగుతుంది. మరో మారు ఇలాంటి ఘటనలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

- కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

## కుక్కల బెడద నుంచి రక్షణ కావాలి

మనుషుల్లో మానవత్వం కరవవుతున్నట్లే కుక్కల్లో విశ్వాసం సన్నగిల్లుతోంది. వీటి సంతానం దినాభివృద్ధి చెందుతోంది. ఏ వీధిలో చూసినా ఈ కుక్కలు వీరవిహారం చేస్తూ పాదచారులనుకరుస్తున్నాయి. రోజూ వందమందిని గాయపరుస్తున్నా యని ఓ దినపత్రికలో వచ్చిన వార్త. స్కూటర్లు మీదవెడుతున్న వారిని వెంబడించి మరీ కాటేస్తున్నాయి. కొందరు మహిళలు భయపడి కింద పడిపోతున్నారు. కాళ్ళు, చేతులు విరిగి ఆసుపత్రుల పాలవుతున్నారు. ఈకుక్కలు పొరబాటున చిన్న కారుల కిందో, స్కూటర్ల కింద పడి కాలు విరిగో, చనిపోతేనో జంతు ప్రేమికుల సంఘాలు వెంటనే పోగయి విపరీతంగా గొడవలు సృష్టించి నానాయాగీ చేస్తూ వాటి వైద్యానికి డబ్బు ఇవ్వాలంటున్నారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వారు వచ్చివీధులలో సంచరించే కుక్కలను పట్టి ఎక్కడైనా వదలాలి. ప్రజల ప్రాణాలను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వానిదే.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## ఆన్‌లైన్ గేమింగ్‌పై నిషేధం

ప్రస్తుతం మొబైల్ వినియోగం అందరికీ తప్పనిసరి అయింది. ఈ స్థితిలో ఆన్లైన్ గేమింగ్, క్రికెట్ బెట్టింగ్ యాప్‌ల ద్వారా వివిధ మధ్యవర్తులను ఉపయోగించి జూదం ద్వారా సొమ్ము ఆర్జిస్తున్నారు. పోయినవాడు వాడి గతికి వ్యాపారం చేయించిన వాడు లాభాన్నే చూస్తాడు. కావున పార్లమెంట్‌లో దీనిపై చట్టం తేవడం అవసరమే. అమలు చేయడం కూడా ప్రభుత్వ బాధ్యతతో అధికార యంత్రాగం కూడా పనిచేస్తే చాలా మంచిది. ముఖ్యంగా నిరుద్యోగులు, చెడు అలవాట్లకు బానిసైన వ్యక్తులు విముక్తి చెందుతారు. ఇప్పటికే విద్యార్థులను పరోక్షంగా వారి చదువులను భంగపరచి అనూహ్య పరిణామాలు వస్తున్నాయి. విజ్ఞులు ఈ విషయాన్ని వారి స్థాయిలో సహకరించి చట్టాన్ని అమలు చేయడం, సమాజ శ్రేయస్సు కోరడం తమ బాధ్యత.

-బొల్లోజు మేఘనాథం, విశాఖపట్నం

## సమస్యలను తక్షణం పరిష్కరించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోప్రతీసోమవారం కలెక్టర్లు, ఎస్పీలు నిర్వహించే స్పందనకు వచ్చే సమస్యలను తక్షణం తక్కువ సమయంలో పరిష్కరించేలా ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలి. ప్రజలు వారివారి ఎన్నో సమస్యలను పరిష్కరించుకునేందుకు స్పందనకు వస్తూ ఉంటారు. స్పందనకు వచ్చే సమస్యలను పరిష్కరించేలా చర్య తీసుకోవాలి.

-డి. చాంద్ బాషా, కర్నూలు

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# అమలు చేయలేని చట్టాలెందుకు?

**ఏ తల్లిదండ్రులు తమ పిల్లలను మనస్ఫూర్తిగా అలాంటి పనులకు ఆ వయసులో పంపరనేది వాస్తవం. అయినా పేగు తెంచుకొని పుట్టిన కన్నబిడ్డలను పదిరాళ్ల కోసం పరాయిపంచకు పంపడానికి కారణం కేవలం వారి ఆర్థిక పరిస్థితే అన్నది నగ్నసత్యం. ఆ పిల్లలు చేయలేని, చేయరాని పనులెన్నో చేస్తూ మరెన్నో బాధలు అనుభవిస్తున్నారనే విషయం కూడా తల్లిదండ్రులకు తెలియంది కాదు. అయినా వారి ఆర్థిక పరిస్థితులే వారిని నోరు విప్పనీయడం లేదు. అంతేకాదు ఆ తల్లిదండ్రులకు దూరమైన ప్రేమవాత్సల్యాల కోసం ఆ పసిహృదయాలు ఎంత వేదన పడుతుంటాయో చెప్పడానికి మాటలు దొరకవు. అటు తల్లిదండ్రులను వదలి, ఇటు తమకు ఇష్టం లేని వ్యవస్థలోకి బలవంతంగా పిల్లలు ప్రవేశిస్తున్నారు. అందుకు కేవలం ఆ కుటుంబాన్ని పట్టిపీడిస్తున్న పేదరికమే ఏకైక కారణం. ఆ కోణంలో ఆలోచిస్తే కొంతలో కొంతవరకైనా ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుంది. అంతేకానీ మూలాన్ని వదిలి చట్టాలను తెచ్చుకుంటూ కాలం గడుపుకోవడమంటే మనల్ని మనం మోసం చేసుకోవడమే.**

దామెర్ల సాయిబాబ

చేయబోయే పనిని గూర్చి తెలుసుకోవడం వివేకం, ఎలా చేయాలో తెలుసుకోవడం నైపుణ్యం, పూర్తి చేయడమే సామర్థ్యం. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు చట్టాల మీద చట్టాలు తెస్తున్నా, కఠిన శిక్షలు తప్పవని ప్రకటనలు, హెచ్చరికలు చేస్తున్నా అవి అమలు చేయడంలో జరుగుతున్న నిర్లక్ష్యం, అలక్ష్యం వంటి వాటితో ఆశించిన ఫలితాలు సాధించలేకపోతున్నారు. ఆట పాటలు, చదువు సంధ్యలతో ఆనందంగా గడపాల్సిన కోట్లాది మంది బాలల జీవితాలు కళ్లముందే బుగ్గిపాలవుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర పాలకుల మాటలు నీటి మూటలవుతున్నాయి. పాత చట్టాలకు మరింత పదును పెట్టి పకడ్బందీగా సరికొత్త చట్టాలు తీసుకువచ్చామని నేతలు చెప్పుకుంటున్నా శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు ఏదో ఒక మార్గంద్వారా ఈ వ్యవస్థ కొనసాగుతూనే ఉన్నది. అన్నింటికంటే ముఖ్యంగా ఏళ్లతరబడి మగ్గుతున్న బాలకార్మికులను ఆ కూపం నుంచి బయటకు తీసుకువచ్చినా వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలమవుతున్నాయి. క్షేత్రస్థాయిలో జరుగుతున్న వాస్తవ విషయాలను పరిగణనలోకి తీసుకొని నిర్దిష్ట చర్యల వైపు అడుగులు వేయలేకపోతున్నాయి. ఇది అధికారులకు అందరికి తెలిసిన సత్యమే అయినా ప్రభుత్వాన్ని నమ్మించేందుకు కాగితాల మీద ఏవేవో రాసుకొని కాలం గడుపుతున్నారు. అందుకే చట్టాలు, శిక్షలు కాగితాలకే పరిమితం కావడంతో ఈవ్యవస్థ నేటికీ నిరాటంకంగా కొనసాగుతున్నది. స్వాతంత్య్రం వచ్చినప్పటి నుండి అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ మొదలు ప్రస్తుత ప్రధాని నరేంద్రమోడీ వరకు అటు రాష్ట్రపతులందరితోపాటు ఎందరో దేశాధినేతలు బాలలపట్ల అత్యంత ప్రేమాదరణలు చూపిన వారే. ఈ బాలలే భావిభారత పౌరులని, వారి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆశించిన వారే. ఆ దిశలో ఎన్నో కార్యక్రమాలు, మరెన్నో పథకాలు ప్రవేశపెట్టి ప్రోత్సహించినవారే. రాజ్యాంగంలోని 24వ అధికరణం బాల కార్మిక వ్యవస్థను సమూలంగా వ్యతిరేకిస్తున్నది. వయసుకు మించిన పనుల్లో పిల్లలను వ్యక్తులు కానీ, సంస్థలు కానీ పనిలో పెట్టుకోకూడదని నిర్దేశిస్తున్నది. రాజ్యాంలోని 39(ఇ) అధికరణం కూడా ఇదే విషయాన్ని స్పష్టంగా పేర్కొంటున్నది. లేత వయసులో ఉన్న పిల్లలను వారి వయసుకు మించిన పనుల్లో పెట్టుకోకూడదని రాజ్యాంగ నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. తల్లిదండ్రులు కూడా తమ ఆర్థిక అవసరాల నిమిత్తం పిల్లలను వయసుకు మించిన భారం అప్పగించకూడదని రాజ్యాంగ నిబంధనలు ఘోషిస్తున్నాయి. మరోకపక్క ప్రమాదాలకు అవకాశం ఉన్న పరిశ్రమలు, గనుల వంటి ప్రదేశాల్లో బాలలను నియమించరాదని మరో చట్టాన్ని తీసుకువచ్చారు. రాజ్యాంగ నిర్దేశాలు, చట్టాల వల్ల అంతగా ఫలితం లేకపోవడంతో బాల కార్మిక వ్యవస్థలో మార్పులు లేకపోగా మరింత పెరుగుతుండడంతో 1979లో గురుపాద స్వామి కమిటీని కేంద్రప్రభుత్వం నియమించింది. ఆ కమిటీ అధ్యయనం అనంతరం చేసిన సిఫార్సుల ఆధారంగా 1986లో బాలకార్మిక వ్యవస్థ నిషేధ నియంత్రణ చట్టం తీసుకువచ్చారు. ప్రమాదకర వృత్తుల్లో పనిచేసేవారికి పునరావసంపై దృష్టిసారించేందుకు 1947లో జాతీయ విధానాన్ని రూపొందించారు. 1988 నుంచి కార్మిక ఉపాధికల్పన మంత్రిత్వశాఖ బాల కార్మికుల పునరావాసానికి పెద్ద సంఖ్యలో పథకాలను అమలు చేసింది. అయినా ఆశించిన ఫలితాలు చేకూరలేదు. 1994లో ఈ విషయంలో ఆందోళన చెందిన కేంద్ర ప్రభుత్వం అప్పటి ప్రధాని పి.వి

## ఒక్క మాట

నర్సింహారావు పటిష్టమైన చర్యలకు ఆదేశించారు. 2000 సంవత్సరం నాటికి బాలకార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించగలమని ప్రకటించారు. అది కూడా కాగితాలకే పరిమితమైంది. రోజురోజుకు పెరిగిపోతున్న బాలకార్మికుల సంఖ్యను చూసి ఆందోళన చెందిన సర్వోన్నత న్యాయస్థానం కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించింది. దీంతో కేంద్ర ప్రభుత్వం ఉన్న చట్టాలతో బాలకార్మిక నిషేధాన్ని పకడ్బందీగా అమలు చేయడం సాధ్యంకాదని భావించి మరో కొత్తచట్టాన్ని తీసుకువచ్చారు. దేశవ్యాప్తంగా ఇళ్లల్లో పనిచేస్తున్న లక్షలాది మంది బాలకార్మికుల భవిష్యత్‌కు భరోసా కల్పించి వారికి అక్షరాలు నేర్పించి చైతన్యవంతులను చేయాలని నడుం బిగించింది. ఆ చట్టప్రకారమే ఇళ్లల్లోనూ, హోటళ్లు, రెస్టారెంట్లు, బార్లు, తదితర చోట్ల పనిచేసే బాల కార్మికులకు విముక్తి కల్పించి ప్రత్యామ్నాయం చూపాలని నిర్దేశించారు. ఇందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని బాలలను పనిలో నియమించుకునేవారిపై క్రిమినల్ కేసులు పెట్టి జరిమానాలతోపాటు జైలుశిక్షలు కూడా విధించే విధంగా చర్యలు తీసుకోనున్నట్లు ప్రకటించారు. ఈ హడావుడి హంగామా చూసి కొంతలో కొంత మార్పు వస్తుందని ఆశించారు. క్షేత్రస్థాయి విషయాలపై ఎయిర్‌కండిషన్ గదుల్లో ఉంటే అధికారులకు తెలియకపోవడం, అవసరమైన సిబ్బంది లేకపోవడంతో ఆశించిన ఫలితాలు చేకూరలేదు. ఇళ్లల్లో, హోటళ్లలో, రెస్టారెంట్లలో ఇటుక బట్టీల్లో తదితర ప్రాంతాల్లో పనిచేస్తున్న బాలకార్మికులను కొందరిని బయటకు తీసుకువచ్చారు. వారికి విముక్తి కల్పిస్తున్నట్లు ప్రచారం చేసుకున్నారు. అంతవరకు బాగానేఉంది. కానీ వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలో విఫలమయ్యారు. ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా లక్షలసంఖ్యలో బాలకార్మికులు ఉంటే వేల మందిని బయటకు తీసుకువచ్చారు. వందల సంఖ్యలో మాత్రమే పునరావాసం కల్పించారు. ఆ వందల సంఖ్యలో ఉన్న పిల్లలు కూడా పునరావాసం సంతృప్తికరంగా లేకపోవడంతో తిరిగి పాత బాటే మేలని భావించి అందులోకే వెళ్లిపోయారు. పిల్లల పునరావాసం కోసం రెసిడెన్షియల్, బ్రిడ్జ్ సెంటర్లు ఎంతో విజయవంతంగా పనిచేశాయని రికార్డుల్లో రాసుకున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. తల్లిదండ్రులకు కూడా ప్రభుత్వం కల్పించే పునరావాసం కార్యక్రమాల మీద నమ్మకం లేకుండాపోయింది. ఇటు చదువు రాక, అటు పనిరాక రెంటికిచెడ్డ రేవడిలా తయారై మరోమార్గంలో పయనిస్తారన్న భయంలో పాత బాటే పట్టించారు. ఇక ప్రభుత్వపాఠశాలల్లో చేర్చే ఈ బాలల పరిస్థితి మరోరకంగా మారింది. పన్నెండు, పదమూడేళ్ల వయసున్న పిల్లలను ఒకటో, రెండో తరగతిలోనో నాలుగైదేళ్ల వయసు ఉన్న పిల్లలతో కలిపి కూర్చోబెడితే ఏమవుతుందో పెద్దలు ఆలోచించకపోవడం దురదృష్టకరం. ఉపాధ్యాయులు కూడా ఎంతో ఇబ్బంది పడ్డారు. ప్రధానంగా తొమ్మిది, పదేళ్ల తేడా ఉన్న పిల్లలతో కలిసి చదువుకోడానికి వారు నమూషిగా భావించారు. ఫలితంగా ఏదో కొన్ని రోజులుపాటు పాఠశాలలకు వెళ్లినా ఆ తర్వాత స్వస్తి చెప్పి పాతబాటే పట్టారు. వారికి భవిష్యత్ గురించి వివరించి, కౌన్సిలింగ్ సమర్థవంతంగా, సక్రమంగా చేయలేకపోవడం కూడా పెద్ద లోపంగా చెప్పొచ్చు. అందుకే బాలకార్మికులను కూపం నుంచి బయటకు తెచ్చి పునరావాసం కల్పించామని చేసినప్రకటనలు ప్రచారార్భాటాలుగానే మిగిలిపోయాయి. బ్రిడ్జ్ సెంటర్లు, పాఠశాలల్లో చేర్పించామని చెప్పుకున్నపిల్లల్లో అధికశాతం పాతపనుల్లోకే వెళ్లిపోయారు. ఇప్పటికైనానేతలు వాస్తవాలు గ్రహించాలి. చట్టాలు తెస్తే సరిపోదు. చట్టాలు ఎన్ని తెచ్చినా ఒరిగే ప్రయోజనం ఉండదు. వాటిని త్రికరణ శుద్ధిగా అమలు చేసే సిబ్బంది కావాలి. దీనికితోడు లేత వయసులో చదువు సంధ్యలతో ఆడుతూ పాడుతూ కళ్ల ముందు ఉండాల్సిన పిల్లలు ఎక్కడో కన్పించని ప్రాంతాలకు పనికోసం పంపుతున్న ఆ తల్లిదండ్రులు ఎంతటి మానసిక క్షోభకు గురవుతారో ఒక్కసారి మనసుపెట్టి ఆలోచించాలి. ఏ తల్లిదండ్రులు తమ పిల్లలను మనస్ఫూర్తిగా అలాంటి పనులకు ఆ వయసులో పంపరనేది వాస్తవం. అయినా పేగు తెంచుకొని పుట్టినకన్నబిడ్డలను పదిరాళ్ల కోసం పరాయిపంచకు పంపడానికి కారణం కేవలం వారి ఆర్థిక పరిస్థితే అన్నది నగ్నసత్యం. ఆ పిల్లలు చేయలేని, చేయరాని పనులెన్నో చేస్తూ మరెన్నో బాధలు అనుభవిస్తున్నారనే విషయంకూడా తల్లిదండ్రులకు తెలియంది కాదు. అయినా వారి ఆర్థిక పరిస్థితులే వారిని నోరువిప్పనీయడం లేదు. అంతేకాదు ఆ తల్లిదండ్రులకు దూరమైన ప్రేమవాత్సల్యాల కోసం ఆ పసిహృదయాలు ఎంత వేదన పడుతుంటాయో చెప్పడానికి మాటలు దొరకవు. అటు తల్లిదండ్రులను వదిలి, ఇటు తమకు ఇష్టంలేని వ్యవస్థలోకి బలవంతంగా పిల్లలు ప్రవేశిస్తున్నారు. అందుకు కేవలం ఆ కుటుంబాన్ని పట్టిపీడిస్తున్న పేదరికమే ఏకైక కారణం. ఆ కోణంలో ఆలోచిస్తే కొంతలో కొంతవరకైనా ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుంది. అంతేకానీ మూలాన్ని వదిలి చట్టాలను తెచ్చుకుంటూ కాలం గడుపుకోవడమంటే మనల్ని మనం మోసం చేసుకోవడమే. •

# చందమామ అందిన పండుగ రోజు..

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

ఆగస్టు 23, 2025 రోజున భారతదేశవ్యాప్తంగా 2వ జాతీయ అంతరిక్ష దినోత్సవం, లేదా 'నేషనల్ స్పేస్ డే' వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్న శుభ సందర్భంగా భారతీయులు అందరూ, ముఖ్యంగా విద్యాలయాల్లో చదువుకుంటున్న విద్యార్థినీ విద్యార్థులు, యువతరం భావించాలి. 23 ఆగష్టు 2023 రోజున భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ, ఇస్రో చేపట్టిన చంద్రయాన్3 ప్రయోగం విజయవంతమైన రోజుగా భారత అంతరిక్ష చరిత్రలో లిఖించబడింది. ఆ రోజున విక్రమ్ ల్యాండర్ చంద్రుడి ఉపరితలంపై సురక్షితంగా, సాఫ్ట్ ల్యాండింగ్ కావడం జరిగింది. అంతేకాకుండా ప్రపంచంలోనే తొలిసారి చంద్రుడి దక్షిణ ధృవ ప్రాంతంలో ల్యాండింగ్ కావడం ఒక విశేషంగా చెప్పబడింది. చంద్రమండల దక్షిణ ధ్రువం ప్రాంతంలో ల్యాండ్ అయిన ప్రదేశాన్ని 'శివశక్తి పాయింట్'గా కూడా నామకరణం చేయడం జరిగింది. ఈ విధంగా విజయవంతంగా చంద్రమండలంపైల్యాండ్ అయిన రోజుకు గుర్తుగా ప్రతి ఏటా 23 ఆగస్టున దేశ వ్యాప్తంగా జాతీయ అంతరిక్ష దినోత్సవం జరుపుకోవాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం ముదావహం. జాతీయ అంతరిక్ష దినోత్సవ వేదికగా ఇస్రో సాధించిన ఘనకార్యాలను నేటి యువతకు వివరించడం, భారత అంతరిక్ష టెక్నాలజీలో వస్తున్న పెను ఆధునిక మార్పులను ఎక్కుపెట్టడం, నేటి యువతరాన్ని అంతరిక్ష రంగం వైపుకు ఆకర్షించడం, అంతరిక్షరంగంలో వస్తున్న టెక్నాలజీ మార్పులను ఆసక్తికరంగా ప్రయోగ పూర్వకంగా వివరించడం లాంటి కార్యక్రమాలను నిర్వహించడం ఉచితంగా ఉంటుంది. భారతీయ యువతను స్టెమ్ కోర్సుల వైపు ఆకర్షించడానికి 'స్పేస్ ఆన్ వీల్స్' 'స్పేస్ ట్యూటర్స్'లను వినియోగించడం, అంతరిక్ష ఆవిష్కరణ గూర్చి విడమర్చి తెలుపడం, జాతీయ అభివృద్ధితో పాటు సమైక్యతను సాధించడం, విద్యాలయాల్లో అంతరిక్ష అంశాల్లో పలు పోటీలను నిర్వహించడం లాంటివి నిర్వహించాలి. 'పురాతన పరిజ్ఞానం నుంచి అనంత అవకాశాలు' అనబడే అంశాన్ని తీసుకొని వివరించడం కొనసాగుతున్నది. సాంప్రదాయ ఖగోళ శాస్త్రంతో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుసంధానం చేస్తూ ముందుకు సాగడం ముఖ్యమని కూడా అవగాహన కల్పించడం జరుగుతోంది. అంతరిక్ష శాస్త్రంపట్ల యువత దృష్టిని ఆకర్షిస్తూ, వారిని అంతరిక్ష కోర్సుల వైపు మరల్చడం అనే ప్రధాన ఉద్దేశంతో పలు కార్యక్రమాలను పాఠశాలలు, కళాశాలల్లో నిర్వహించడం నేటి అవసరంగా భావించాలి. ఇస్రో శాస్త్రవేత్తలతో ముఖాముఖి, ప్లానిటోరియం సందర్శనం, శాస్త్రజ్ఞులతో ప్రసంగాలు, అంతరిక్ష అంశాల్లో పోటీలు, శుభాంశ్ శుక్లా లాంటి వ్యోమగాములతో ప్రసంగాలు లాంటి వన్నీ ఏర్పాటు చేయడం వల్ల మంచి ఆశించిన ఫలితాలు సిద్ధిస్తాయని నమ్మాలి. భారత అంతరిక్ష పరిశోధనలతో మానవాళికి ఎనలేని ప్రయోజనాలు ఒనగూరుతాయని తెలుసుకోవాలి. కమ్యునికేషన్స్, వాతావరణ మార్పులు, విపత్తుల ముందస్తు అంచనాలు, టెలివిజన్‌ప్రసారాలు, వ్యవసాయరంగ ప్రయోజనాలు, దేశ ఆర్థికాభివృద్ధి, స్మార్ట్‌ఫోన్, ఆన్‌లైన్ లాంటి అనువర్తనాలను కలిగిస్తున్న ఇస్రో సేవలు మరిచిపోలేనివి. •

# ఆదివాసుల్లోకి అన్య సంస్కృతుల ప్రమాదం!



గుమ్మడి లక్ష్మీనారాయణ

'ఆదివాసీలు హిందువులే' అంటూ ఇటీవల కొందరు వ్యాసకర్తలు రాస్తున్నారు. ఆదివాసులు హిందువులే అనే కంటే హిందు మతాన్ని 'అనుసరించే వాళ్లు' మాత్రమే అంటే బాగుంటుంది. సాధారణంగా హిందూ మత పండుగలను, ఆచార వ్యవహారాలను నవీన కాలంలో కొన్ని తెగల ఆదివాసీలు పాటిస్తున్నారు. కానీ హిందూ ఆచారాలు, అనేక దేవుళ్ల పుట్టుక చరిత్ర వెనుక ఆదివాసీల చారిత్రక నేపథ్యం దాగున్నదని మరచిపోతున్నారు మేధావులు. పురానేతిహాసాల్లో, వేదాలలో భక్త కన్నప్ప, ఏకలవ్యుడు, చెంచులక్ష్మి, శబరి తదితరులు గిరిజన ఆదివాసీలు కాదా? ఆదివాసులను మతపర ఉచ్చులోకి లాగడానికి ఒక అసంబద్ధ ప్రయత్నం జరుగుతోంది! ఆదిమానవులైన ఆదివాసుల సంస్కృతీ, సంప్రదాయ, ఆచారాలే క్రమంగా హిందూ మతాచారాలుగా మారాయి. కాబట్టి ఈ మూలవాసులది పురాతన 'ఆదివాసీ మతం' అనటం సమంజసంగా ఉంటుంది. విలక్షణమైన జీవితం ఆదివాసులది. వీరు ఆదిమ కాలం నుంచి ఆచార సంస్కృతులకు చిరునామాదారులు. మూలవాసీ సంస్కృతి ఆచారాలను తప్పక పాటిస్తారు. నేడు కాలానుగుణంగా వస్తున్న ఆధునిక మార్పుల్లో భాగస్వాములు అవుతున్నారు. ఆధ్యాత్మికత, భక్తి భావానికి గల భేదాలు తెలియని ఈ గిరిజనులకు తెలిసిందల్లా నమ్మకంతో ముడిపడ్డ భక్తి మాత్రమే. దానినే ఆచరిస్తారు. వారికి ఉన్నది సాధారణ పరిజ్ఞానం మాత్రమే. మౌఖిక సాహిత్యం వల్ల, ఆధ్యాత్మిక చింతనలు, పునర్జన్మలు, ముక్తి మార్గాలు వారికి తెలియవు. బ్రతికినన్ని రోజులుఆరోగ్యంగా, ఆనందంగా, ఉల్లాసంగా జీవించటం మాత్రమే వారికి అవసరం. వారికి గల నిండైన కృతజ్ఞత, విశ్వాసాల సాక్షిగా నిరాకారులైన వారివారి కుల, గ్రామ దేవర్లనే పూజిస్తారు. వారి ఇలవేల్పులైన నాగోబా, జంగుబాయి, పెర్స పేన్, మేడారం సమ్మక్క, సారక్క, గుంజేడు ముసలమ్మ, కొమ్మలమ్మ, సడలమ్మ, గట్టమ్మ, దూలరాజు, మారయ్య వంటి దైవాలను గౌరవించుకుంటారు. మొక్కులు చెల్లించుకుని జీవిస్తుంటారు. వారికి వ్రతాలు, నోములు, పూజలు, మంత్రాలు, హెమాలు తదితర వాటితో సంబంధం లేదు. వాటిని ఆచరించి అంతులేని పుణ్యం, సంపదలు రావాలని వారు కోరుకోరు. వాటి అవసరం కూడా వారికి లేదు. కేవలం వారి పూర్వాచారాలే వారసత్వంగా అమలవుతున్నవి. అనారోగ్యం పాలైతే తెలిసిన మూలికా వైద్యం చేసుకుంటారు. మనోధైర్యం కోసం వారాంతపు దేవర్ల దగ్గరకు వెళ్లి పూనకం దేవర్లు చెప్పే ధైర్యపు మాటలు వింటారు. దీనితో మనోధైర్యం పెంచుకొని జబ్బుల బారి నుండి బయటపడుతుంటారు. పంటలు బాగా పండాలని కోరుకుంటారు. పంటలు బాగా పండాలని దేవర్లకు మొక్కుకుంటారు.



కృతజ్ఞతతో వారికి ధాన్యం, ఇప్పసారా, మాంసాహారం వంటి వాటిని ప్రసాదంగా సమర్పించుకుంటారు. ఒకరకంగా గిరిజనుల భక్తి భావనలో కేవలం నమ్మకం, కృతజ్ఞతలు తప్ప ప్రతిఫలాపేక్ష ఏ మాత్రం ఉండదు. ఇది ఒకనాటి గిరిజనుల భక్తి భావనల తీరు. అయితే, నేటి ఆధునికకాలంలోవస్తున్న మార్పుల్లో భాగంగా వీరి భక్తి విధానాలలో కొన్ని మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఆధునిక దైవాలైన శ్రీరాముడు, ఆంజనేయులు, గణపతి, అయ్యప్పలను పూజిస్తున్నారు. మాల ధారణలు, దీక్షలు మొదలు పెట్టారు. మొదట జంగుబాయి, సమ్మక్క సారక్క మాలధారణ దీక్షలకే పరిమితమయ్యేవారు. వీరు, గిరిజనేతరులతో కూడా కలిసి విడివిడిగా భక్తి కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నారు. అందులో భాగంగానే, ఇటీవల గిరిజన గ్రామాల్లో విరివిగా గణేష్ మండపాలు వెలిశాయి. గ్రామస్తులంతా చందాలు వేసుకుని పూర్తి ఆధునిక పద్ధతుల్లో పూజలు నిర్వహిస్తున్నారు. నవరాత్రులు మొత్తం పూజలు చేసే ఆర్థిక స్తోమత లేక మూడు లేదా ఐదు రాత్రులతో ముగించి నిమజ్జనం చేస్తున్నారు. అనంతరం సామూహిక అన్నదానంలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అయితే, నిమజ్జనం, శోభాయాత్రల్లో మాత్రం తమదైన డోలు వాయిద్యం, గిరిజన నృత్యాలతో సాంప్రదాయపు ఊరేగింపులు నిర్వహిస్తున్నారు. దీనితో తమ గిరిజన సంస్కృతిని చాటుకోవడం విశేషం. ఇదే క్రమంలో సంక్రాంతి నాడు శ్రీరామభజన చేస్తూ గిరిజనగ్రామాల్లో పల్లకి సేవలు నిర్వహిస్తు న్నారు. సమీప ప్రాంతాల్లో జరిగే శివరాత్రి నాటి శివకళ్యాణం, హోలీకి, శ్రీరామ నవమి నాటి సీతారామ కళ్యాణం జరుపుకుంటున్నారు. నృసింహ జయంతికి జరిపే నరసింహ కళ్యాణం జరుపుకుంటున్నారు. భద్రాచలంలోని రామాలయంలో శబరి స్మృతియాత్ర వంటివివిధ తీర్థాలకు గిరిజనులు అధిక సంఖ్యలో వెళుతున్నారు. ఈ మధ్యన భగవద్గీత త్రైత కమిటీ ద్వారా కృష్ణుని పల్లకి సేవ, జయంతి పూజలు చేశారు. కాని వీటి వెనుక మనువాదం మిళితం అయిందని ఆలోచించడం లేదు. కానీ, తమ సంస్కృతికి విఘాతం ఏర్పడితే గిరిజన జాతి ఉనికికే ప్రమాదమని గ్రహించాలి. గిరిజనుల్లో అధికంగా సామూహిక కార్యక్రమాలు, ప్రయాణాలు ఉంటాయి. మద్యపాన వ్యసనం నుండి దూరం కావడం కోసం ఈకార్యక్రమాలు చేస్తుంటారు. సాధారణ ఆరోగ్యం కోసం, గిరిజన యువత అధికంగా మాలధారణ దీక్షలు చేపడుతున్నారు. వారిదైన గిరిజన సంస్కృతికి సంబంధించిన కొత్తలపండుగ, విత్తనాల పండుగ, వివిధ తెగల, గోత్రాలకు నిర్దేశించిన ఇలవేల్పు పండుగలను మర్చిపోతున్నారు. గ్రామపండుగలైన ఎల్లమ్మ, పోచమ్మ, పెద్దమ్మ తదితర పండుగలకు, జాతర్లకు కూడా దూరమవుతున్నారు. ఇలాంటి సంక్షోభ సమయంలో అక్షరాస్యులు, ఉద్యోగులైన గిరిజనయువత ఏర్పాటు చేసుకున్న తుడుందెబ్బ, సంక్షేమ పరిషత్, ఆదివాసీ సేన తదితర గిరిజన సంఘాలు ఆధునిక భక్తి భావాలపట్ల వ్యతిరేకతను ప్రకటిస్తున్నాయి. తమదైన గిరిజన సంస్కృతికి సంబంధించిన దేవర్లను, ఇలవేల్పులను, ఆదివాసీ వీరులను మాత్రమే పూజించుకునే ప్రయత్నాలు ఇప్పుడిప్పుడే మొదలవుతున్నాయి. ఈ చైతన్యం దిశగా గిరిజన సంఘాలు ప్రత్యక్ష కార్యాచరణకు పునుకోవాలి. అక్షరాస్యతద్వారా గిరిజనుల్లో వచ్చిన సామాజిక, ఆర్థిక మార్పుల వల్ల, జీవన విధానంలో చక్కటి మార్పువచ్చింది. అది ఆనందదాయకమే. నేటి గిరిజన యువతలోని అక్షరాస్యత కేవలం ఉద్యోగాల కోసం, ఆర్థికవృద్ధి కోసం మాత్రమే కాదు. తమ దైన సంస్కృతులను, సాంప్రదాయాలను, తమ అస్తిత్వాన్ని సంరక్షించుకోవాలి. •



# శ్రీలంక మాజీ అధ్యక్షుడు విక్రమ్ సింఘే అరెస్టు

## ప్రభుత్వ నిధుల దుర్వినియోగం ఆరోపణలు

### సిఐడి అదుపులో మాజీ అధ్యక్షుడు

**కొలంబో, ఆగస్టు 22:** శ్రీలంక మాజీ అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘేను శుక్రవారం అరెస్టు చేశారు. ప్రభుత్వ నిధుల దుర్వినియోగానికి సంబంధించి ఆయనపై తీవ్ర ఆరోపణలు రావడంతో ఈ చర్యలు తీసుకొన్నారు. ఈ విషయాన్ని స్థానిక పోలీసు అధికారులు ధ్రువీకరించినట్లు ఓ అంతర్జాతీయ వార్తా సంస్థ పేర్కొంది. ప్రస్తుతం విక్రమసింఘే కొలంబో సిఐడి ఆధీనంలో ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ఇప్పటికే ఆయనకు సమన్లు అందజేసి విచారణ కూడా చేపట్టారు. 2023 సెప్టెంబరులో విక్రమసింఘే లండన్‌లో పర్యటించారు. తన భార్యతో కలిసి ఓ విశ్వవిద్యాలయ గ్రాడ్యుయేషన్ వేడుకలో పాల్గొన్నారు. ఆ విస్తృత విదేశీ పర్యటన అధికారంగా చేపట్టింది కాదని తర్వాత ప్రకటించారు. కానీ, దానికి ప్రభుత్వ నిధులను వినియోగించారు.

హవానాలో జి-77 సదస్సులో హాజరై తిరిగి వస్తూ లండన్‌కు వెళ్లిన ప్పుడు తన భార్య ఖర్చులను ఆమే పెట్టు కుందని ప్రభుత్వ నిధులను వినియోగించలేదని విక్రమసింఘే వాదిస్తున్నారు. కానీ, సిఐడి మాత్రం ఆ పర్యటనలో ప్రభుత్వ సొమ్మునే వాడారని.. దీంతోపాటు ఆయన అంగరక్షకులకు కూడా చెల్లింపులు చేశారని చెబుతోంది. ఇక ఆయనను ఫైనాన్షియల్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్ విచారించి కొలంబో ఫోర్ట్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చింది.

రణిల్ విక్రమసింఘే 2022లో అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. అప్పటి వరకు పదవిలో ఉన్న గొటబయ రాజపక్సె వైదొలగడంతో ఈ బాధ్యతలను స్వీకరించారు. దేశ ఆర్థిక వ్యవస్థను స్థిరీకరించారన్న పేరును ఆయన సంపాదించుకున్నారు. 2024 ఎన్నికల్లో ఆయన ఓటమి పాలయ్యారు.



# దారికి రాకుంటే.. నరకమే..

## హమాస్‌కు ఇజ్రాయెల్ హెచ్చరిక

**టెల్అవీవ్, ఆగస్టు 22:** హమాస్ ఆయుధాలు విడిచిపెట్టకపోతే గాజా నగరాన్ని నాశనం చేస్తామని ఇజ్రాయెల్ మరోసారి హెచ్చరించింది. హమాస్ మా దారికి రాకపోతే గాజా విధ్వంసం తప్పదని, వారికి నరకదారులు తెరుచుకుంటాయని ఇజ్రాయెల్ రక్షణమంత్రి ఇజ్రాయెల్ కట్జ్ వ్యాఖ్యానించారు. వెంటనే తమ బందీలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 'హమాస్ ఆయుధాలు వదిలిపెట్టి, బందీలందర్నీ విడుదల చేసి,యుద్ధం ముగించేందుకు షరతులు అంగీకరించాలి. లేదంటే త్వరలోనే వారికి నరకానికి ద్వారాలు తెరుచుకుంటాయి' అని ఇజ్రాయెల్ మంత్రి పేర్కొన్నారు. ఇందుకు అంగీకరించకుంటే గాజా నగరం మరో రఫా, బీట్ హనౌన్‌గా మారిపోతుందని హెచ్చరించారు.గాజా నగరాన్ని స్వాధీనం చేసుకునే ప్రణాళికకు ఆమోదం తెలిపిన ప్రధాని నెతన్యాహు ఇందుకోసం మరో ఆపరేషన్ చేపడతామన్నారు.హమాస్‌ను అంతం చేయడమే తమ లక్ష్యమని పేర్కొన్న ఆయన యుద్ధం ముగించి, బందీలవిడుదల కోసం చర్చలు ప్రారంభించాలని ఆదేశించారు. ఈ క్రమంలోనే రక్షణమంత్రి మరోసారి స్పందించారు. మరోవైపు గాజాపై మరో దశ దాడులు చేస్తామని చెబుతోన్న ఇజ్రాయెల్.. రానున్న రోజుల్లో 60 వేలమంది రిజర్విస్టులను రంగంలోకి దించేందుకు సిద్ధమవుతోంది. ఇందుకు సంబంధించిన ప్రణాళికకు అత్యున్నత స్థాయి సైనికాధికారులు ఆమోదం తెలిపినట్లు సైనిక వర్గాలు వెల్లడించాయి. దీంతో క్రియాశీల రిజర్విస్టుల సంఖ్య 1.2లక్షలకు చేరుకుంటుందని అంచనా.

# పార్లమెంట్ వద్ద భద్రతా వైఫల్యం

## గోడదూకి లోపలికి ఆగంతకుడు!

**న్యూఢిల్లీ, ఆగస్టు 22:** దేశ రాజధాని ఢిల్లీలో పార్లమెంట్ భవనం వద్ద భద్రతాపరమైన ఉల్లంఘన చోటుచేసుకుంది. అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉండే ఆ ప్రాంతంలో ఒక చొరబాటుదారుడు చెట్టు ఎక్కి గోడ దూకి పార్లమెంట్ ప్రాంగణంలోకి ప్రవేశించాడు. శుక్రవారం ఉదయం 6.30 గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. రైలు భవన్ వైపు నుంచి గోడ దూకి కొత్త పార్లమెంట్ భవనానికి చెందిన గరుడ గేట్ వద్దకు చేరుకున్నాడని అధికారులు తెలిపారు. ఆ చొరబాటుదారుడిని భద్రతా సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం అతడిని విచారిస్తున్నారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ముగిసిన మరుసటిరోజే ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. జులై 21న ఈ సమావేశాలు ప్రారంభమయ్యాయి. 2023లో



పార్లమెంట్ శీతాకాల సమావేశాల వేళ లోక్‌సభలోకి ఇద్దరు దుండగులు దూసుకొచ్చిన సంగతి తెలిసిందే. పార్లమెంట్‌పై ఉగ్రదాడి జరిగిన 22 ఏళ్లు అయిన డిసెంబర్ 13న ఆ ఘటన చోటుచేసుకోవడం అప్పట్లో తీవ్ర కలకలం రేపింది. లోక్‌సభలోని పబ్లిక్ గ్యాలరీ వద్ద కూర్చొన్న ఇద్దరు యువకులు సభలోకి దూకి గందరగోళం సృష్టించారు. రంగుల పొగను వదిలి అందరినీ భయభ్రాంతులకు గురిచేశారు. అదే సమయంలో పార్లమెంట్ వెలుపల కూడా ఇద్దరు వ్యక్తులు ఇదే రకమైన నిరసనను చేపట్టారు. ఈ ఘటన తర్వాత పార్లమెంట్‌లో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. గతేడాది ఆగస్టులో కూడా ఈ తరహా ఉల్లంఘన చోటుచేసుకుంది. ఓ యువకుడు పార్లమెంట్ గోడ దూకి లోపలికి చొరబడేందుకు యత్నించాడు. నిందితుడిని ఉత్తరప్రదేశ్‌కు చెందిన మనీశ్‌గా పోలీసులు గుర్తించారు. అప్పుడు ఆ నిందితుడి వద్ద ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదు. అతడి మానసిక పరిస్థితి సరిగా లేదని అప్పట్లో పోలీసులు వెల్లడించారు. తాజా ఘటనలో పేర్కొన్న నిందితుడిది ఉత్తరప్రదేశ్. అతడి పేరు రామా అని అధికారులు వెల్లడించారు. 20 ఏళ్ల ఆ వ్యక్తి మానసిక పరిస్థితి సరిగాలేదని ప్రాథమికంగా భావిస్తున్నారు. అయితే అతడు ఏ ఉద్దేశంతో ఇలాంటి చర్యకు పాల్పడ్డాడో తెలుసుకునేందుకు ఐబి, ఢిల్లీ పోలీసులకు చెందిన ప్రత్యేక విభాగం అతడిని ప్రశ్నిస్తోంది.




## ప్రపంచంలోనే అత్యంత వృద్ధురాలిగా

# ఎథెల్ కాటర్‌హామ్ రికార్డు

**లండన్, ఆగస్టు 22 :** ఎథెల్ కాటర్‌హామ్.. ప్రపంచంలోనే అత్యంత వృద్ధురాలిగా ఖ్యాతి గాంచారు. ఆమె తన 116వ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. గురువారం అంటే ఈ నెల 21వ తేదీ సర్రేలో లైట్‌వాటర్‌లోని సంరక్షణ కేంద్రంలో ఆమె ఈ వేడుకలు చేసుకున్నారు. తన కుటుంబసభ్యులతో కలిసి ఆమె చాలా సాదాసీదాగా ఈ జన్మదినాన్ని జరుపుకున్నారని హాల్‌మార్క్ కేర్ హోమ్స్ శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. ఎథెల్ పుట్టినరోజు సందర్భంగా ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. దీంతో ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ ఎథెల్ కుటుంబసభ్యులు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. అయితే ఏ యేడాది జన్మదినం సందర్భంగా ఎథెల్ కేటర్ హామ్ ఎవరికి ఎటువంటి ఇంటర్వ్యూలు ఇవ్వలేదు. అయితే కింగ్ చార్లెస్-3 ఆమెతో మాట్లాడటానికి సిద్ధంగా ఉంటే అంగీకరిస్తామని సంరక్షణ కేంద్రం వివరించింది. ఇక దేశంలో 100వ జన్మదిన వేడుకలు జరుపుకొనే పౌరులను అభినందిస్తూ.. వ్యక్తిగతంగా బ్రిటన్ చక్రవర్తి లేఖ రాసారు. ఆ క్రమంలో ఎథెల్ కాటర్‌హామ్‌కు గతేడాది 115వ పుట్టినరోజు సమయంలో కింగ్ చార్లెస్-3 లేఖ రాశారు. ఈ సందర్భంగా ఆమెను అభినందనలతో ముంచెత్తారు.

1909, ఆగస్టు 21వ తేదీన ఎథెల్ కాటర్‌హామ్ జన్మించారు. అంటే టైటానిక్ విపత్తుకు సరిగ్గా మూడేళ్ల ముందు ఆమె జన్మించారు. ఆమె.. తన 18వ ఏటా భారత్‌కు వచ్చారు. భారత్‌లో ఒక సైనిక కుటుంబానికి సహాయకురాలిగా విధులు నిర్వహించేందుకు ఆమె ఈ దేశానికి వచ్చారు. కొద్దిరోజుల తర్వాత ఆమె స్వదేశానికి పయనమయ్యారు. ఆ కొద్దిరోజులకే ఆమె ఒక పార్టీకి వెళ్లారు. ఆ పార్టీలో నార్మన్ కాటర్‌హామ్‌తో ఆమెకు పరిచయం అయింది. అది కాస్తా ప్రేమగా మారింది. ఈ నేపథ్యంలో 1933లో నార్మన్ కాటర్‌హామ్‌తో ఆమెకు వివాహం జరిగింది. తర్వాత ఆ జంట హాంకాంగ్‌కు తరలివెళ్లింది. ఆ తర్వాత జిబ్రాల్టర్‌కు మకాం మార్చింది. చివరకు దక్షిణ ఇంగ్లాండ్‌లో స్థిరపడింది. అయితే 1976లో భర్త నార్మన్ కాటర్‌హామ్ మరణించారు. ఇక ఎథెల్ కాటర్‌హామ్‌కు ముగ్గురు మనవళ్లతోపాటు ఐదుగురు మునిమనవళ్లు ఉన్నారు.

ప్రపంచంలోనే అత్యంత వృద్ధురాలు ఇనా కాన్‌బారో లూకాస్. ఆమె వయసు 116 సంవత్సరాలు. నన్‌గా పనిచేసే ఆమె 116వ యేట మరణించింది. ఈ నేపథ్యంలో ప్రపంచంలోనే అత్యంత వృద్ధురాలిగా ఎథెల్ కాటర్‌హామ్ ఖ్యాతి పొందారు.



# దేశీయ విమాన ప్రయాణం ఫ్రీ

## విదేశీ పర్యాటకులకు థాయ్ బంపర్ ఆఫర్

**బ్యాంకాక్, ఆగస్టు 22:** భారతీయులతో సహా విదేశీ పర్యాటకులను ఆకర్షించేందుకు థాయ్‌లాండ్ బంపర్ ఆఫర్ ప్రకటించింది. తమ దేశంలోని పర్యాటక ప్రదేశాలు ఆదరణ పొందేందుకు కొత్త ట్రావెల్ స్కీమ్ ప్రవేశపెట్టనుంది. దీని కింద దేశీయ విమాన ప్రయాణాన్ని ఫ్రీగా కల్పించనుంది. థాయ్‌లాండ్‌లోని ఫుకెట్, బ్యాంకాక్ వంటి ప్రదేశాలకు మాత్రమే విదేశీ పర్యాటకులు ఎక్కువగా వెళ్తున్నారని గ్రహించిన ప్రభుత్వం.. వారు మిగిలిన ప్రదేశాలను కూడా చూసేలా తమ దేశంలో విమాన ప్రయాణం ఉచితం చేయాలని చూస్తోంది. 'బై ఇంటర్నేషనల్, ఫ్రీ థాయ్‌లాండ్ డొమెస్టిక్ ఫ్లైట్స్' పేరిట ఆ ఆఫర్‌ను అందుబాటులోకి తీసుకురానుంది. ఈ ప్లాన్ కింద దేశీయ విమానాల్లో ప్రయాణించే వారికి వన్‌వే టికెట్ ధర 1,750 బాత్, రౌండ్ ట్రిప్స్ అయితే 3,500 బాత్‌ను ప్రభుత్వమే ఇవ్వాలని యోచిస్తోంది. ఈ యేడాది ఆగస్టు నుంచి డిసెంబరు మధ్యలో ఈ ప్రోగ్రామ్ అందుబాటులో ఉండొచ్చని స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి.

థాయ్‌లాండ్‌కు స్టాండర్డ్ ఇంటర్నేషనల్ టికెట్స్ తీసుకున్న ప్రయాణికులు ఎయిర్‌లైన్ వెబ్‌సైట్స్, మల్టీసిటీ ఆప్షన్స్, ఫ్లైత్రూ సర్వీసెస్, ఆన్‌లైన్ ట్రావెల్ ఏజెంట్స్ వద్ద ఈ ఆఫర్‌ను పొందొచ్చు. ప్రతి ప్రయాణికుడు రెండు దేశీయ విమాన టికెట్లు పొందడానికి వీలుంటుంది. 20 కిలోల బ్యాగేజీని అనుమతిస్తారు. ఈ ప్రాజెక్టు కింద రెండు లక్షల మంది అంతర్జాతీయ పర్యాటకులను రప్పించాలన్నదే థాయ్ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దీని వల్ల అన్ని రకాలుగా ఆ దేశ ఆర్థిక వ్యవస్థ దాదాపు 21.80 బిలియన్ బాత్ మేర ప్రయోజనం కలగనుందని అంచనా. అందుకోసం ఆ దేశ టూరిజం అథారిటీ.. ఆరు దేశీయ విమానయాన సంస్థలతో పనిచేయనుంది.

# కర్ణాటక డి.సిఎం ఆరెస్సెస్ గీతాలాపన



## చర్చనీయాంశంగా మారిన డికె తీరు

### అసెంబ్లీలోనే ఆలపించడంపై రాజయకీయ వర్గాల్లో ఊహాగానాలు

**బెంగళూరు, ఆగస్టు 22:** కర్ణాటకలో సిఎం మార్పు అంశంపై పార్టీలో అంతర్గత కలహాలు కొనసాగుతున్నాయి. అయిదేళ్లు తానే ముఖ్యమంత్రినని ఓ వైపు సిద్ధరామయ్య నొక్కి చెబుతున్నా అటు ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్ తన చేతుల్లో ఏమీలేదంటూనే ఆశ పడటంలో తప్పు లేదు కదా అనే సంకేతాలిస్తున్నారు. ఈ పరి ణామాల నేపథ్యంలో తాజాగా డికె వ్యవహ రించిన తీరు చర్చనీయాంశంగా మారింది. ఇటీవల జరిగిన కర్ణాటక అసెంబ్లీ సమావేశంలో శివకుమార్ తన రాజకీయ జీవితం గురించి మాట్లాడుతూ ఆరెస్సెస్‌తో తనకున్న సంబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆరెస్సెస్ గీతమైన నమస్తే సదా వత్సలేను ఆయన పాడడంతో బిజెపి నాయకులంతా చిరునవ్వులు చిందిస్తూ బల్లలపై చప్పట్లు చరుస్తూ నినాదాలు చేశారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో అసెంబ్లీలో శివకుమార్ ప్రవర్తనపై నెట్టింట చర్చ మొదలైంది. తనకు సిఎం పీఠం ఇవ్వకపోతే బిజెపిలో చేరే అవకాశం ఉందని కాంగ్రెస్ పార్టీని, సిద్ధరామయ్యను బెదిరించేందుకే ఆయన ఈ విధంగా చేసి ఉంటారని పలువురు నెటిజన్లు చర్చించుకుంటున్నారు. ఇటీవల స్వాతంత్ర్య వేడుకల్లో మోడీ ఆరెస్సెస్‌ను ప్రశంసించడాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే తప్పుపట్టిన నేపథ్యంలో శివకుమార్ పరోక్షంగా ఆయనకు పార్టీ మార్పు గురించి హెచ్చరికలు చేసి ఉంటారని మరికొందరు భావిస్తున్నారు. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి పదవిపై రాష్ట్ర కాంగ్రెస్‌లో తీవ్ర స్థాయిలో చర్చ జరిగింది. సిద్ధరామయ్య, డికె శివకుమార్‌లు రెండున్నరేళ్ల పాటు పదవిలో కొనసాగేలా ఓ అంగీకారానికి వచ్చారన్న వార్తలు వచ్చాయి. పలు కేసుల్లో సిద్ధరామయ్య పేరు బయటకు రావడంతో సిఎంగా ఆయనను తొలగించాలన్న డిమాండ్లు తెరపైకి వస్తున్నాయి. అయితే సిఎం మార్పునకు పార్టీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో శివకుమార్ అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. తాను కూడా ఎప్పటికైనా ముఖ్యమంత్రి పదవి స్వీకరిస్తానని పలుమార్లు బహిరంగంగానే చెప్పిన డికె, తన వ్యాఖ్యల వల్ల ఆ పీఠంపై తనకున్న ఆశను వెలిబుచ్చుతున్నారు.

## సంక్షిప్తంగా..



# గాజా సిటీలో తీవ్ర క్షామం

## ధ్రువీకరించిన ఐరాస నివేదిక

**జెరూసలేం, ఆగస్టు 22:** ఇజ్రాయిల్, హమాస్ మధ్య సాగుతున్న పోరుతో గాజా సిటీలో తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆ సిటీలో ఆర్తనాదాలు వినిపిస్తున్నట్లు ఐక్యరాజ్యసమితికి చెందిన శాఖ ధ్రువీకరించింది. ఇంటిగ్రేటెడ్ ఫుడ్ సెక్యూర్టీ ఫేస్ క్లారిఫికేషన్(ఐపిసి) తొలిసారి తన వార్నింగ్‌ను అయిదో దశకు చేర్చింది. ఆ వార్నింగ్ స్థాయి బట్టి గాజాలో తీవ్ర దుర్భిక్షం ఉన్నట్లు స్పష్టం అవుతున్నది. గాజాలోని గాజా సిటీతో పాటు పరిసర ప్రాంతాల్లో ఆకలి కేకలు వినిపిస్తున్నట్లు రిపోర్టులో వెల్లడించారు. ఆ తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు ఈనెలాఖరులోగా డెయిర్ అల్ బాలాహ్, ఖాన్ యూనిస్‌కు కూడా చేరనున్నట్లు తెలుస్తోంది. గాజా స్ట్రిప్‌లో ఉన్న సుమారు అయిదు లక్షల మంది ప్రజలు ఆకలితో బాధపడుతున్నారు. ఆకలి చావులను అడ్డుకోవాలంటే నిరవధిక సాయం అందాలన్నాయి.

# కొలంబియాలో పోలీసు హెడ్‌క్వార్టర్‌పై దాడి: 17 మంది మృతి



**బొగోటా, ఆగస్టు 22:** కొలంబియా దేశంలో ఒకేరోజు రెండు భయానక ఘటనలు చోటు చేసుకున్నాయి. గురువారం (స్థానిక కాలమానం ప్రకారం) రెండు వేర్వేరు ఉగ్రదాడులు జరగడంతో 17 మంది మరణించారు. అంతియోక్వియా ప్రాంతంలో కొకైన్ ఉత్పత్తికి ఉపయోగించే కోకా మొక్కల సాగును తొలగించే కార్యక్రమంలో భాగంగా పోలీసు సిబ్బంది హెలికాప్టర్‌లో బయలుదేరారు. ఈ హెలికాప్టర్‌ను లక్ష్యంగా చేసుకొని డ్రోన్‌తో మొదటి దాడికి పాల్పడ్డారు. ఈ దాడి కారణంగా హెలికాప్టర్‌లో భారీగా మంటలు చెలరేగేలా చేసింది. ఇక ఘటనలో 12 మంది పోలీసు అధికారులు మరణించగా, మరో ముగ్గురు గాయపడ్డారని అక్కడి అధికారులు వెల్లడించారు. ఈ దాడి ఇటీవల జరిగిన కొకైన్ పట్టి వేతకు ప్రతీకార చర్యగా జరిగినట్లు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇక రెండో దాడి కాలి నగరంలో మిలిటరీ ఏవియేషన్ స్కూల్ సమీపంలో జరిగింది. కారుబాంబు పేలడంతో ఐదుగురు మరణించగా, 30 మందికిపైగా గాయపడ్డారు. ఈ రెండుఘటనలకు కారణంగా దేశవ్యాప్తంగా భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి.



## బెంగాల్ జైళ్లలో ఎఐ

# కరడుగట్టిన ఖైదీలపై నిఘా

**కోల్‌కతా, ఆగస్టు 22:** జైళ్లలో నేరుగా కదలికలను ఎప్పటికప్పుడు గమనించడానికి బెంగాల్ ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంటుంది. నేరగాళ్లపై నిఘా కోసం ఎఐ ఆధారిత కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్లు పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు. ఇటీవల బెంగాల్‌లోని పరివర్తన కేంద్రాల్లో శిక్ష అనుభవిస్తున్న కరడుగట్టిన నేరగాళ్లు బయట జరిగే నేరాలకు జైళ్ల నుంచి ప్రణాళికలు వేయడం, గంజాయి అక్రమ రవాణా, బెదిరింపులు, హత్యలు వంటి నేరాలకు ప్లాన్ చేస్తుండటంతో జైలు కేంద్రాలు నేరాలకు నిలయాలుగా మారాయన్నారు. అటువంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను గుర్తించి, అడ్డుకునేందుకు వీలుగా ఎఐ ఆధారిత కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. బెంగాల్ వ్యాప్తంగా ఉన్న దాదాపు 60 పరివర్తన కేంద్రాల్లో ఇప్పటికే అత్యాధునిక కెమెరాలు ఉన్నప్పటికీ ఖైదీలు తమ దృష్టి నుంచి తప్పించుకుంటున్నారని పోలీసులు పేర్కొన్నారు. అందువల్లే వాటిని ఎఐతో అనుసంధానిస్తున్నామన్నారు. ప్రతి ఖైదీ బయోమెట్రిక్ వివరాలను ఇందులో పొందుపరుస్తామన్నారు. ఇవి సాధారణ కెమెరాల్లా రికార్డు అవడమే కాక జైలు లోపల అనుమానాస్పద కదలికలు, తగాదాలు, విధ్వంసం, తప్పించుకునే ప్రయత్నాలు వంటి వాటిని గుర్తించి వెంటనే జైలు గార్డులను అప్రమత్తం చేస్తాయని తెలిపారు. ఇందులో ఉన్న ముఖ గుర్తింపు ద్వారా భోజన సమయాల్లో, హాజరు తీసుకునే సమయంలో గైర్హాజరైన వారిని, పారిపోవడానికి ప్రయత్నించిన వారిని ట్రాక్ చేసి అధికారులను అప్రమత్తం చేస్తుందన్నారు. ముఖ్యమైన కేసుల్లో అరెస్టయిన కరడుగట్టిన నేరగాళ్లు ప్రత్యేక నిఘాలో ఉంటారని తెలిపారు. అంతేకాకుండా ఎఐ ద్వారా జైళ్లలో సెల్‌ఫోన్లు, పదునైన ఆయుధాలు, మాదకద్రవ్యాలు వంటి నిషేధిత వస్తువులను గుర్తించవచ్చని తెలిపారు.

ఈ ఎ1- ఆధారిత వీడియో విశ్లేషణలు ఖైదీల ప్రవర్తన, మానసిక ఒత్తిడి, ఆత్మహత్య ధోరణులను కూడా అంచనా వేయగలవన్నారు. దీనివల్ల అధికారులు ముందుగానే జోక్యం చేసుకుని దిద్దుబాటు చర్యలు చేపట్టే అవకాశం ఉంటుందన్నారు.

# సుదర్శన్ నక్సల్స్ మద్దతుదారుడు: అమిత్‌షా



**న్యూఢిల్లీ, ఆగస్టు 22:** సెప్టెంబరు 9న ఉపరాష్ట్రపతి ఎన్నికల పోలింగ్ జరగనుంది. అందుకోసం ఎన్నికల సంఘం సర్వం సిద్ధం చేస్తున్నది. అధికార, విపక్ష పార్టీలు ఇప్పటికే తమ అభ్యర్థులను ప్రకటించి, నామినేషన్ కూడా వేయించాయి. ఈ నేపథ్యంలో ఉపరాష్ట్రపతి ఎన్నికలు హీటెక్కుతున్నాయి.ఈ క్రమంలో కేంద్రహోంమంత్రి అమిత్ షా ప్రతిపక్షాల ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డిగురించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సుదర్శన్ రెడ్డి నక్సలిజానికి మద్దతుగా తీర్పులు ఇచ్చారనిఆరోపించారు.శుక్రవారం మధ్యాహ్నం ఆయన మీడియాతో మాట్లాడారు. సుదర్శన్ రెడ్డి సల్వా జుడుం తీర్పు వెలువరించకపోతే, దేశంలో తీవ్రవాద వామపక్ష ఉద్యమం 2020కి ముందే ముగిసి ఉండేదని అన్నారు.

# ప్యాసింజర్ రైళ్ల నంబర్ల మార్పు

**హైదరాబాద్,ఆగస్టు22, ప్రభాతవార్త:** దక్షి ణ మధ్య రైల్వే పరిధిలోని పలు ప్యాసింజర్ రైళ్ల విషయంలో అధికారులు కీలక మార్పులు చేశారు. ప్రయాణికులు ఈ కొత్త మార్పులను గమనించాలని రైల్వే శాఖ సూచించింది. కాచిగూడ స్టేషన్ నుంచి వెళ్లే ప్యాసింజర్ రైలు (57601/57602) నంబర్లను 67785/ 67786గా మార్చినట్లు అధికారులు వెల్లడిం చారు. ఈ నెల 25వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయని స్పష్టం చేశారు.

అదేవిధంగా, కాచిగూడరాయచూర్ మధ్య సేవలందించే ప్యాసింజర్ రైలు (77647/ 77648) నంబర్‌ను 67787/67788గా మార్చారు. ఈ మార్పు ఆగస్టు 26 నుంచి వర్తిస్తుంది.

నంబర్ల మార్పుతో పాటు, కోచ్‌లలో కూడా కీలక మార్పులు చేస్తున్నారు. కాచిగూడ రైలులో ప్రస్తుతం ఉన్న ఐసీఎఫ్ కోచ్‌ల స్థానంలో ఆధునిక మెమూ రేక్‌ను, అలాగే కాచిగూడ -రాయచూర్ మార్గంలో డెమో స్థానంలో కూడా మెమూ రేక్‌ను వినియోగిం చనున్నట్లు రైల్వే శాఖ తెలిపింది.

# మీరు చోద్యం చూస్తున్నారా?

## ఆధార్‌కార్డును గుర్తింపుగా అంగీకరించాల్సిందే..

### 'బీహార్ ఓట్ల తొలగింపు'లో పార్టీల తీరుపై సుప్రీంకోర్టు ఆగ్రహం





**న్యూఢిల్లీ, ఆగస్టు 22:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల వేళ.. ఓటర్ల జాబితా సవరణ తీవ్ర దుమారం రేపుతున్న సంగతి తెలిసిందే. బీహార్ ఎన్నికలకు ముందు సుమారు 65 లక్షల మంది ఓట్లను ఓటర్ లిస్ట్ నుంచి తొలగించారంటూ వస్తున్న వార్తలు దేశవ్యాప్తంగా రాజకీయంగా తీవ్ర సంచలనంగా మారాయి. చివరికి ఈ వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరడంతో.. తాజాగా అత్యున్నత న్యాయస్థానం కీలక ఆదేశాలు ఇచ్చింది. ఓట్ల తొలగింపుపై దాఖలైన పిటిషన్లపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు.. తొలగించిన ఓట్లను తిరిగి చేర్చేందుకు.. అవసరమైన ధ్రువపత్రాల జాబితాలో ఆధార్ కార్డు ను కూడా చేర్చాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని (ఇసిఐ) ఆదేశించింది. ఓటర్ల జాబితా సవరణ కోసం సమర్పించాల్సిన 11 ధ్రువపత్రాల్లో ఆధార్ కార్డు కూడా ఉండేలా చూడాలని ఈ సందర్భంగా ఈసీకి సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలకు ముందు తమ ఓట్లను జాబితా నుంచి తొలగించారని లక్షలాది ఓటర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. దీనికోసం ఆ రాష్ట్రంలో ప్రస్తుతం ఓటర్ల జాబితాకు సంబంధించి ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కొనసాగుతోంది. ఈ ప్రక్రియపై సుప్రీంకోర్టు శుక్రవారం కీలక ఆదేశాలు ఇచ్చింది. జాబితా నుంచి పేర్లు తొలగించిన వారు నివాస ధృవీకరణ కోసం ఆధార్ కార్డును కూడా సమర్పించవచ్చని సూచించింది. వారు సమర్పించిన ఆధార్ కార్డులను ఎన్నికల సంఘం తప్పకుండా ఆమోదించాలని తేల్చి చెప్పింది.

**రాజకీయ పార్టీలపై సుప్రీంకోర్టు అసంతృప్తి:** బీహార్‌లో ఓటర్ల జాబితాలో లక్షల మంది ఓట్లు తొలగించారంటూ దేశంలోని చాలా రాజకీయ పార్టీలు చేస్తున్న ఆరోపణలపై సుప్రీంకోర్టు స్పందించింది. ఓట్ల తొలగింపులపై ప్రతిపక్ష పార్టీలు నిరసన తెలుపుతున్నప్పటికీ.. తొలగించబడిన ఓటర్లకు సహాయం చేయడంలో మాత్రం రాజకీయ పార్టీలు సరైన రీతిలో పని చేయడం లేదని సుప్రీంకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది.మీకు ఓటు హక్కు లేదా.. 15 రోజుల్లోనే ఓటర్ ఐడీ కార్డులు, అప్లికేషన్ స్టేటస్ ఇలా తెలుసుకోండి!

రాజకీయ పార్టీలకు చెందిన బూత్ స్థాయి ఏజెంట్లు ఏం చేస్తున్నారని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. రాజకీయ పార్టీలు తమ పనిని తాము సరిగా నిర్వహించడం లేదని మండిపడింది. ఓటర్ల జాబితా నుంచి పేరు తొలగించబడిన వారికి రాజకీయ పార్టీలు తప్పనిసరిగా సహాయం చేయాలని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. తమ ఓటర్లను ఓటర్ లిస్ట్ నుంచి తొలగిస్తున్నారని పార్టీలు ఆరోపిస్తున్నప్పటికీ.. తమ ఏజెంట్ల ద్వారా అభ్యంతరాలను సమర్పించడం లేదని.. కేవలం ఎంపీలు, ఎమ్మెల్యేలు మాత్రమే ముందుకు వచ్చినట్లు కోర్టు తెలిపింది. సుప్రీంకోర్టు ఇచ్చిన తాజా ఆదేశాలతో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో మరింత పారదర్శకత వస్తుందని భావిస్తున్నారు. అర్హులైన వారు తమ పేర్లను మళ్లీ ఓట్ల కోసం నమోదు చేసుకునే అవకాశం లభిస్తుందని చెబుతున్నారు.

# ఆదాయానికి మించి ఆస్తుల్లో కార్మికశాఖ పరిపాలనాధికారి ఇంట్లో ఏసిబి సోదాలు

**తిరుపతి,ఆగస్టు 22ప్రభాతవార్తప్రతినిధి:** ఆయన కార్మికశాఖలో క్రిందిస్థాయి నుండి పైకి ఎదిగిన అధికారి. ఆయన మాటలు కార్మికులకు తేనెలా ఉన్నా ఆదాయానికి మించి ఆస్తులు సంపాదించాడనే ఫిర్యాదులు భారీగా అవినీతినిరోధకశాఖ(ఏసిబి)కి అందాయి. ఆ పక్కా సమాచారంతో విజయవాడ ఏసిబి హెడ్‌క్వార్టర్ నుండి ఆదేశాలతో తిరుపతిలోని కేశవాయనగుంటలో ఉన్న కార్మికశాఖ సంయుక్తకమిషనర్ కార్యాలయంలోని పరిపాలనఅధికారి ఎం.బాలూనాయక్ ఇంటిపై శుక్రవారం ఉదయం ఏసిబి అధికారులు దాడులు చేశారు. ఉదయం ఇంట్లోనే ఉన్న బాలునాయక్‌ను ఏసిబి అదనపు ఎస్పీ విమలకుమారి ఆధ్వర్యంలో రెండు బృందాలు సమగ్రంగా విచారణ చేశాయి. అందిన ఆధారాలతో ఇంట్లోని రికార్డులు, బంగారు నగలు, బ్యాంకు బ్యాలెన్స్ పాసుపుస్తకాలు, ఆస్తులకు సంబంధించిన రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. ఏకకాలంలో తిరుపతిలోని కేశవాయనగుంట ఇంట్లో, గతంలో ఆయన పనిచేసిన మదనపల్లి ,రాయచోటి కార్మికశాఖ కార్యాలయాలు, ఆయనకు సంబంధించిన ఇళ్ళలో, బంధువుల ఇళ్ళలో, కర్నూలులోని ఆయన కార్యాలయంలో ఏసిబి దాడులు కొనసాగిస్తుంది. తిరుపతిలో సాయంత్రం వరకు సాగిన ఈ దాడుల వివరాలను ఎంతమేరకు ఆస్తులు కూడబెట్టారు, బ్యాంకు వివరాలు, బంగారు తదితర వివరాలను శనివారం ఏసిబి వెల్లడించనుంది.

## ఇది వైకాంగ్రెస్‌పార్టీ ప్రజలకు చేసిన ద్రోహం కాదా?: వైఎస్ షర్మిల

**విజయవాడ,ఆగస్టు 22,ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ ముసుగు మళ్ళీ తొలగిందని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. ,భాజాపాకు వైకాపా...బీ టీం అని నిజ నిర్ధారణ జరిగిందన్నారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థికి మద్దతుతో మరోసారి తేటతెల్లమైందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్షం ముసుగులో ఉన్నది మోడీ పక్షమేనని తేలింది. అవినీతి కేసులకు భయపడి భాజాపాకు వైకాపా మళ్ళీ దాసోహం అంటోంది.

## సత్యదేవుని సన్నిధిలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

### పూజలో పాల్గొన్న పదివేల మంది మహిళలు..

**శంఖవరం, ఆగష్టు 22. ప్రభాతవార్త :** అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి సన్నిధిలో ఉచిత సామూహిక వరలక్ష్మి వ్రతాలు వైభవంగా నిర్వహించారు. శ్రావణ మాసం చివరి శుక్రవారం సందర్భంగా రాష్ట్ర దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు ఉచిత సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మండపంతో పాటు, 6 వ్రత మండపముల యందు మహిళలు ఈ వ్రతాలు ఆచరించారు. ఈ సందర్భంగా ఉదయం 8 గంటలకు దేవస్థానం ఇఓ వీర్ల సుబ్బారావు దంపతులు జ్యోతి వెలిగించి ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతములు ప్రారంభించారు. అర్చకులు, వేద పండితులు వరలక్ష్మీ దేవితో పాటు, సత్యదేవుడు, అనంతలక్ష్మి అమ్మవారికి వివిధ ప్రత్యేక పూజలు నిర్వహించి, వరలక్ష్మీ దేవి వ్రతాలకు అర్చక స్వాములు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న మహిళా భక్తులు తమ వెంట కొబ్బరికాయ, అరటి పండ్లు, పువ్వులు తీసుకొని రాగా మిగతా పూజా సామాగ్రి దేవస్థానం వారు ఏర్పాటు చేసారు. సుమారు పదివేల మంది మహిళా భక్తులు ఉచిత సామూహిక వరలక్ష్మీ

# ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్‌కు అమెరికాలో అరుదైన గౌరవం

**విజయవాడ,ఆగస్టు22, పభాత వార్తప్రతినిధి:** రాజ్యసభ మాజీ సభ్యులు, విశ్వహిందీ పరిషత్ జాతీయ అధ్యక్షులు, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత, పద్మశ్రీ, పద్మభూషణ్ పురస్కారాల గ్రహీత, ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్‌కు టెక్సాస్ రాష్ట్రంలో అరుదైన గౌరవం లభించింది. టెక్సస్ రాష్ట్ర ప్రభుత్వంతో సహా, డాలస్ పరిసర ప్రాంతంలోని మూడు ముఖ్య నగరాలైన ఫ్రిస్కో, గార్లండ్, లిటిల్ ఎల్మ్ నగరాల మేయర్లనుండి యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ అభినందన పూర్వక అధికారిక గుర్తింపు పత్రాలు పొందడం తెలుగువారం దరికి గర్వకారణంగా నిలిచింది. గార్లాండ్ నగర మేయర్ డిలన్ హెడ్రిక్ తో జరిగిన ప్రత్యేక సమావేశంలో డా. యార్లగడ్డకు అధికారిక గుర్తింపు పత్రాన్ని మేయర్ స్వయంగా అందచేసి అభినందించారు. సాహిత్య రంగంలోనే గాక, సాంస్కృతిక రాయబారిగా, రచయితగా, ఉత్తర, దక్షిణ ప్రాంతాల భారతదేశ వారధిగా తన రచనలతో సౌభ్రాతృత్వం, జాతీయ ఐక్యతను పెంపొందించి నదుకు గాను టెక్సాస్ రాష్ట్ర ప్రభుత్వంతో సహా టెక్సాస్ రాష్ట్రంలోని లిటిల్ ఎల్మ్, గార్లాండ్, ఫ్రిస్కో నగరాలు ఆయన్ను అభినందిస్తూ లేఖలు విడుదల చేశాయి. ఫ్రిస్కోలో స్థానిక తెలుగు వారు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఆయా నగరాల అధికార ప్రతినిధులు ఆచార్య యార్లగడ్డకు అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రవాసాంధ్రులు డా. యార్లగడ్డ ను ఘనంగా సత్కరించారు. టెక్సాస్ రాష్ట్ర గవర్నర్‌కు, ప్రభుత్వానికి, ప్రజలకు, ఆయా నగరాల మేయర్లకు, ప్రజలకు లక్ష్మీప్రసాద్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో వేణు భాగ్యనగర్, ఆత్మచరణ్ రెడ్డి, గోపాల్ పోనంగి, డా. తోటకూర ప్రసాద్, జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం, శారద సింగిరెడ్డి, అనంత్ మల్లవరపు, సమీర్, చాంద్ పర్వతనేని, సుబ్బారావు పర్వతనేని, లెనిన్ వేముల, ఉదయగిరి రాజేశ్వరి, రమణ్ రెడ్డి క్రిస్టపాటి, మాధవి లోకిరెడ్డి, డా. ఆళ్ల శ్రీనివాసరెడ్డి, డా. తుమ్మల చైతన్య, చినసత్యం వీర్నపు, కాకర్ల విజయమోహన్, అత్తలూరి విజయలక్ష్మి, ఎల్ శివకుమారి, జ్యోతి వనం, మడిశెట్టి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



డా. యార్లగడ్డకు అధికారిక గుర్తింపు పత్రాన్ని అందిస్తున్న గార్లాండ్ నగర మేయర్ డిలన్ హెడ్రిక్


దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayIndia
మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in
పై ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.

**ఇ-టెండర్ ప్రకటన నం.DRM/Works/BZA/17/2025 తేది: 20.08.2025**

PUB/1019

భారత రాష్ట్రపతి తరపున క్రింది సంతకందారులు ఒక్కొక్కదాని ఎదుట పేర్కొనబడిన తేదీ మరియు 15.00 గం. వరకు క్రింది పనులకు ఇ-టెండర్లు కోరుతున్నారు.

క్ర.సం.: 01 టెండర్ నం.: E-12-వంతెనలు-BZA-2025, పని యొక్క పేరు: BZA డివిజన్-SSE/Br/NLR సెక్షన్ క్రింద GDR-OGL స్టేషన్ల మధ్య స్టీల్ గర్డర్ వంతెనలపై పియర్స్ చుట్టు ప్లాట్‌ఫారం తనిఖీ ఏర్పాటు. టెండర్ విలువ (రూ): 5,58,04,254/-, బయానా (రూ): 4,29,000/-, పూర్తి చేయు కాలం: 12 (పన్నెండు నెలలు), ముగింపు తేది: 29.08.2025

క్ర.సం.: 02 టెండర్ నం.: E-13-వంతెనలు-BZA-2025, పని యొక్క పేరు: BZA-VSKP సెక్షన్ SSE/BR/I/RJY సెక్షన్ క్రింద RJY నుండి DVD స్టేషన్లు-సెక్షనల్ వంతెనల టాప్ ఫ్లాంజ్ మెయిన్ యాంగిల్స్ మరియు exg. తుప్పపట్టిన/చిల్లులుపడిన టాప్ ఫ్లాంజ్ ప్లేట్ల యొక్క రిప్లేస్‌మెంట్, 2. BZA-VSKP సెక్షన్: SSE/BR/II/RJY సెక్షన్ క్రింద సెక్షనల్ వంతెనల టాప్ ఫ్లాంజ్ మెయిన్ యాంగిల్స్ మరియు exg. తుప్పపట్టిన/చిల్లులుపడిన టాప్ ఫ్లాంజ్ ప్లేట్ల యొక్క రిప్లేస్‌మెంట్, టెండర్ విలువ (రూ): 5,98,06,311/-, బయానా (రూ): 4,49,000/-, పూర్తి చేయు కాలం: 12 (పన్నెండు నెలలు), ముగింపు తేది: 29.08.2025.

క్ర.సం.: 03 టెండర్ నం.: E-19-Central-BZA-2025, పని యొక్క పేరు: BZA డివిజన్: DEN/సెంట్రల్/BZA యొక్క పరిధిల క్రింద, ADEN/BPP సబ్ డివిజన్‌లో SSE/వర్క్స్/BPP సెక్షన్లు మరియు SSE/వర్క్స్/TEL క్రింద LC నం.251 మరియు KCC, PVD, CLVR, SPF, స్టేషన్ల వద్ద మరియు ADEN/EE సబ్ డివిజన్‌లో SSE/వర్క్స్/EE సెక్షన్ క్రింద GWM మరియు NZD స్టేషన్ల వద్ద నీటి సరఫరా సౌకర్యాల అభివృద్ధి, టెండర్ విలువ (రూ): 37,04,848/-, బయానా (రూ): 74,100/-, పూర్తి చేయు కాలం: 06 (ఆరు నెలలు), ముగింపు తేది: 29.08.2025.

క్ర.సం.: 04 టెండర్ నం.: E-14-south-BZA-2025, పని యొక్క పేరు: SW-I గూడూరు-విజయవాడ సెక్షన్-Sr. DEN/South/BZA పరిధి యొక్క గూడూరు-కడవకుదురు (మినహాయింపు) స్టేషన్ల మధ్యలో SSE/P.way/OGL సెక్షన్లు మరియు SSE/P.Way/SKM & SSE/P.Way/GDR వద్ద UP & DN లైన్లపై వివిధ లొకేషన్ల వద్ద PQRS & TRTతో 52.496 TKm-TSR(P), SW-II : గూడూరు-విజయవాడ సెక్షన్: @VKT యార్డ్ PQRS డిపో ఏర్పాటు మరియు SSE/P.Way/SKM సెక్షన్ వద్ద DN లైన్‌పై వివిధ లొకేషన్ల వద్ద CTR(P)-9.634TKm.

(ii) Sr.DEN/South/BZA పరిధి యొక్క గూడూరు-కడవకుదురు (మినహాయింపు) స్టేషన్ల మధ్య UP & DN లైన్లపై వివిధ లొకేషన్ల వద్ద TRR(P) - 17.333TKm. టెండర్ విలువ (రూ): 9,87,63,967/-, బయానా (రూ): 6,43,800/-, పూర్తి చేయు కాలం: 18 (పద్దెనిమిది నెలలు), ముగింపు తేది: 03.09.2025.

క్ర.సం.: 05 టెండర్ నం.: E-15-south-BZA-2025, పని యొక్క పేరు: BZA డివిజన్ Sr. DEN/South/BZA పరిధిలో గర్డర్ వంతెనలు మరియు CMSC యొక్క కాజువల్ నవీకరణ పనుల కొరకు, సింగిల్ పీస్ స్ప్రింగ్ ఇన్‌సెర్టెడ్ రీయూజబుల్ సీజ్ సెల్ఫ్ లాకింగ్ నట్ యొక్క ఫిక్సింగ్ మరియు సరఫరా, తయారీ. టెండర్ విలువ (రూ): 29,21,208/-, బయానా (రూ): 58,400/-, పూర్తి చేయు కాలం: 02 (రెండు నెలలు), ముగింపు తేది: 02.09.2025.

క్ర.సం.: 06 టెండర్ నం.: E-11-వంతెనలు-BZA-2025, పని యొక్క పేరు: BZA డివిజన్ ADEN/BR/South/BZA పరిధి క్రింద SSE/Br/I/BZA మరియు SSE/Br/BTTR లో వివిధ స్టీల్ గర్డర్ బ్రిడ్జిలపై గాల్వనైజ్ H-బీమ్ స్లీపర్లు 1456తో క్రాక్/తుప్పుపట్టిన స్టీల్ ఛానెల్ స్లీపర్లు యొక్క రిప్లేస్‌మెంట్-TBSR. టెండర్ విలువ (రూ): 5,08,92,413/-, బయానా (రూ): 4,04,500/-, పూర్తి చేయు కాలం: 14 (పద్నాలుగు నెలలు), ముగింపు తేది: 09.09.2025.

1) "www.ireps.gov.in" వద్ద వెబ్‌సైట్‌లో ప్రచురించబడిన టెండర్ డాక్యుమెంట్‌లలో టెండర్ నిబంధనలు పూర్తి పని యొక్క పేరు, పై పనుల ఇదే తరహా నేచర్, అర్హతా ప్రమాణాలు వగైరా అటువంటి వివరాలు అందుబాటులో ఉన్నాయి.

2) కాబోయే టెండరుదారులు www.ireps.gov.in వెబ్ సైట్ లో నమోదు చేయబడతారు. టెండర్ ముగింపు తేదీకి ముందు ఏదైనా టెండర్ కు సంబంధించిన ఏవైనా మార్పులు/సవరణను గమనించండి.

3) ఎటువంటి కారణం చూపకుండానే టెండర్ ను రద్దు చేసే హక్కు రైల్వేకు ఉంది.

సీనియర్ రైల్వే మేనేజర్, (వర్క్స్), విజయవాడ

A1258

తదుపరి టెండరు నిబంధనలు/వివరములు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్‌కు, దయచేసి వెబ్‌సైట్లు https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద చూడవచ్చును.


# జూనియర్ ఎన్టీఆర్‌పై ఎమ్మెల్యే దగ్గుపాటి వ్యాఖ్యలు దుర్మార్గం

**అనంతపురం, ఆగస్టు 22 (ప్రభాతవార్త బ్యూరో)** సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్‌పై అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అనుచిత వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమని అనంతపురం జిల్లా వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మండిపడ్డారు. జూనియర్ ఎన్టీఆర్ తల్లిపై అసభ్యంగా మాట్లాడిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌ను చంద్రబాబు మందలించినట్లు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటన్నారు. సాక్షాత్తూ నందమూరి హరికృష్ణ సతీమణిని అవమానిస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని సూటిగా ప్రశ్నించారు. శుక్రవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత టీడీపీ ఎమ్మెల్యేల అరాచకాలు పెచ్చుమీరుతున్నాయి. టీడీపీకి చెందిన కొందరు ఎమ్మెల్యేలు బరితెగించి మహిళల పట్ల కూడా అనుచితంగా మాట్లాడటం, వ్యవహరించడం చూస్తున్నాం. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ జూనియర్ ఎన్టీఆర్ పైన దారుణమైన వ్యాఖ్యలు చేశారు. ఆయనపై చర్యలు తీసుకోవాల్సిన ముఖ్యమంత్రి చంద్రబాబు వారిని ప్రోత్సహిస్తూ, పైకి మాత్రం వారిపై ఆగ్రహంతో ఉన్నట్లుగా నటిస్తున్నారు. జూనియర్ ఎన్టీఆర్ తల్లి నందమూరి హరికృష్ణ భార్య. స్వర్గీయ ఎన్టీఆర్ కోడలు. నందమూరి బాలకృష్ణ, పురంధేశ్వరికి స్వయాన వదిన. అంటే నందమూరి కుటుంబానికి చెందిన మహిళపైనే, ఎన్టీఆర్ స్థాపించిన పార్టీలో ఎమ్మెల్యేగా ఉన్న నాయకుడు నోరు పారేసుకుంటే, పైపై మందలింపుల డ్రామాతో సరిపెట్టడానికి చంద్రబాబు ఎందుకు తంటాలు పడుతున్నారు. మీ సతీమణి భువనేశ్వరిపై ఎవరో వ్యాఖ్యలు చేశారంటూ పెద్ద ఎత్తున యాగీ చేసిన చంద్రబాబుకు, తన సోదరి వరస అయ్యే హరికృష్ణ సతీమణి పై సాక్షాత్తు టీడీపీ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఎందుకు సీరియస్ గా తీసుకోవడం లేదు? నేను కొట్టినట్టు కొడతా.. మీరు ఏడ్చినట్టు ఏడ్వండి అన్న చందాన చంద్రబాబు తీరు ఉంది. నాలుగైదేళ్ల కిందట సోషల్ మీడియాలో మహిళల పట్ల పోస్టులు పెట్టారంటూ రాష్ట్ర వ్యాప్తంగా వందల సంఖ్యలో సోషల్ మీడియా యాక్టివిస్టులను వెదికి వెదికి పట్టుకుని, జైళ్ళ పాలు చేశారు. మరి మీ పార్టీలోనే ఎమ్మెల్యేలుగా ఉన్న వారు, మీ కుటుంబంలోని ఒక మహిళ పట్ల ఇష్టారాజ్యంగా మాట్లాడితే ఎందుకు కఠినంగా స్పందించడం లేదో చంద్రబాబే చెప్పాలి. సీఎం అండతోనే టీడీపీ ఎమ్మెల్యేలు చెలరేగిపోతున్నార్ణు అని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. జూనియర్ ఎన్టీఆర్ తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సాటి నటుడిగా పవన్ కళ్యాణ్ ఎందుకు మోనంగా ఉన్నారని నిలదీశారు. ఎమ్మెల్యే టిక్కెట్ల కోసం చంద్రబాబుకు, నారా లోకేష్‌కు కోట్ల రూపాయలు ఇచ్చాం... ఇప్పుడు సంపాదించు కోవడం మా హక్కు అని టీడీపీ ఎమ్మెల్యేలు బాహాటంగా వ్యాఖ్యానిస్తున్నారని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ప్రశాంతంగా ఉండే అనంతపురంలో కూటమి ప్రభుత్వ వచ్చాక అరాచకాలు, అన్యాయాలు, దౌర్జన్యాలు పెచ్చు మీరాయన్నారు. ఇటీవల అనంతపురంలో మైనా ర్టీకి చెందిన మహిళను దగ్గుపాటి అసభ్యంగా దూషించారని తెలిపారు. ఇంటి స్థలానికి సంబం ధించి డబుల్ రిజిస్ట్రేషన్ చేసిన అధికారులపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు.

# మైపాడుకు కేరళ తరహా టూరిజం సెంటర్‌గా అభివృద్ధి

**అనంతపురం, ఆగస్టు 22 (ప్రభాతవార్త బ్యూరో)** సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్‌పై అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అనుచిత వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమని అనంతపురం జిల్లా వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మండిపడ్డారు. జూనియర్ ఎన్టీఆర్ తల్లిపై అసభ్యంగా మాట్లాడిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌ను చంద్రబాబు మందలించినట్లు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటన్నారు. సాక్షాత్తూ నందమూరి హరికృష్ణ సతీమణిని అవమానిస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని సూటిగా ప్రశ్నించారు. శుక్రవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత టీడీపీ ఎమ్మెల్యేల అరాచకాలు పెచ్చుమీరుతున్నాయి. టీడీపీకి చెందిన కొందరు ఎమ్మెల్యేలు బరితెగించి మహిళల పట్ల కూడా అనుచితంగా మాట్లాడటం, వ్యవహరించడం చూస్తున్నాం. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ జూనియర్ ఎన్టీఆర్ పైన దారుణమైన వ్యాఖ్యలు చేశారు. ఆయనపై చర్యలు తీసుకోవాల్సిన ముఖ్యమంత్రి చంద్రబాబు వారిని ప్రోత్సహిస్తూ, పైకి మాత్రం వారిపై ఆగ్రహంతో ఉన్నట్లుగా నటిస్తున్నారు. జూనియర్ ఎన్టీఆర్ తల్లి నందమూరి హరికృష్ణ భార్య. స్వర్గీయ ఎన్టీఆర్ కోడలు. నందమూరి బాలకృష్ణ, పురంధేశ్వరికి స్వయాన వదిన. అంటే నందమూరి కుటుంబానికి చెందిన మహిళపైనే, ఎన్టీఆర్ స్థాపించిన పార్టీలో ఎమ్మెల్యేగా ఉన్న నాయకుడు నోరు పారేసుకుంటే, పైపై మందలింపుల డ్రామాతో సరిపెట్టడానికి చంద్రబాబు ఎందుకు తంటాలు పడుతున్నారు. మీ సతీమణి భువనేశ్వరిపై ఎవరో వ్యాఖ్యలు చేశారంటూ పెద్ద ఎత్తున యాగీ చేసిన చంద్రబాబుకు, తన సోదరి వరస అయ్యే హరికృష్ణ సతీమణి పై సాక్షాత్తు టీడీపీ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఎందుకు సీరియస్ గా తీసుకోవడం లేదు? నేను కొట్టినట్టు కొడతా.. మీరు ఏడ్చినట్టు ఏడ్వండి అన్న చందాన చంద్రబాబు తీరు ఉంది. నాలుగైదేళ్ల కిందట సోషల్ మీడియాలో మహిళల పట్ల పోస్టులు పెట్టారంటూ రాష్ట్ర వ్యాప్తంగా వందల సంఖ్యలో సోషల్ మీడియా యాక్టివిస్టులను వెదికి వెదికి పట్టుకుని, జైళ్ళ పాలు చేశారు. మరి మీ పార్టీలోనే ఎమ్మెల్యేలుగా ఉన్న వారు, మీ కుటుంబంలోని ఒక మహిళ పట్ల ఇష్టారాజ్యంగా మాట్లాడితే ఎందుకు కఠినంగా స్పందించడం లేదో చంద్రబాబే చెప్పాలి. సీఎం అండతోనే టీడీపీ ఎమ్మెల్యేలు చెలరేగిపోతున్నార్ణు అని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. జూనియర్ ఎన్టీఆర్ తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సాటి నటుడిగా పవన్ కళ్యాణ్ ఎందుకు మోనంగా ఉన్నారని నిలదీశారు. ఎమ్మెల్యే టిక్కెట్ల కోసం చంద్రబాబుకు, నారా లోకేష్‌కు కోట్ల రూపాయలు ఇచ్చాం... ఇప్పుడు సంపాదించు కోవడం మా హక్కు అని టీడీపీ ఎమ్మెల్యేలు బాహాటంగా వ్యాఖ్యానిస్తున్నారని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ప్రశాంతంగా ఉండే అనంతపురంలో కూటమి ప్రభుత్వ వచ్చాక అరాచకాలు, అన్యాయాలు, దౌర్జన్యాలు పెచ్చు మీరాయన్నారు. ఇటీవల అనంతపురంలో మైనా ర్టీకి చెందిన మహిళను దగ్గుపాటి అసభ్యంగా దూషించారని తెలిపారు. ఇంటి స్థలానికి సంబం ధించి డబుల్ రిజిస్ట్రేషన్ చేసిన అధికారులపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు.

# తిరుమల గదుల్లో భక్తులకు సకల సదుపాయాలు

**తిరుమల,ఆగస్టు 22ప్రభాతవార్తప్రతినిధి:** మరోనెలరోజుల్లో తిరుమలలో ప్రారంభమయ్యే శ్రీవారి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు వసతి సదుపాయం ఇబ్బంది లేకుండా చూడాలని, విశ్రాంతి గృహాలు కాటేజీల మరమ్మతులు సకాలంలో పూర్తిచేయాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. వసతికి సంబంధించి భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని గదుల్లో ఎలక్ట్రిక్ పనులు, మరుగుదొడ్లు,వేడినీళ్ళు ఇతర మరమ్మతులను వెంటనే చేపట్టి పూర్తిచేయాలన్నారు. బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 24వతేదీ నుండి ప్రారంభంకానున్న నేపథ్యంలో భక్తుల వసతి సదుపాయాలు, అన్నప్రసాదాలు ఇతరత్రా సౌకర్యాలపై శుక్రవారం మధ్యాహ్నాం అన్నమయ్యభవనంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, సిఇ సత్యనారాయణ, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, డిఎఫ్ఒ ఫణికుమార్‌నాయుడు, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, డిప్యూటీ ఇఒలు భాస్కర్, సోమ్లానాయక్, విఎస్ఒ సురేంద్రతో కలసి ఇఒ శ్యామలరావు సమీక్షించారు. బ్రహ్మోత్సవాల్లో తిరుమలకు వచ్చే భక్తులకు వసతి,ఇతర సౌకర్యాలకు సంబంధించి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. వసతికల్పనవిభాగంతో సమన్వయంచేసుకుని ఇంజనీరింగ్ విభాగం పనులు పూర్తిచేయాలన్నారు యాత్రికుల వసతిసముదాయాల్లోనూ సెంట్రలైజ్డ్ బుకింగ్ విధానం అప్లికేషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. తిరుమలలో భక్తులరద్దీ పెరిగినందున వెంగమాంబ అన్నప్రసాదం భవనంలో భక్తులు వేచిఉండే పరిస్థితులు కనిపిస్తున్నాయని, వేచిఉండే సమయం కూడా ఎక్కువగా ఉన్నందున మరో ప్రాంతంలో కూడా అన్నప్రసాద భవనం ఏర్పాటుచేయడానికి పరిశీలించాలని ఆదేశించారు. ఇప్పటికే తిరుమలలో యాత్రికుల వసతి సముదాయం (పిఎసి)4లో మినీ అన్నప్రసాద భవనం నడుపుతున్నారు. మరోమూడోచోట భక్తుల అవసరాలకు అనుగుణంగా మరో అన్నప్రసాద భవనం పిఎసిల ప్రాంతంలోనే ఏర్పాటుకు మార్గం సుగమంచేస్తున్నారు. ఇక తిరుమలలోని నూతనంగా ఏర్పాటుకానున్న హోటళ్ళు, ఫాస్ట్‌ఫుడ్‌సెంటర్లులో ఆహార నాణ్యతను పరిశీలించాలన్నారు. అలాగే పంచాయతి,రెవెన్యూ విభాగాలు ఫాస్ట్‌ఫుడ్‌సెంటర్లు, హోటళ్ళలో ఏర్పాటుచేసిన ధరలపట్టికను పరిశీలించాలని స్పష్టంగా తెలిపారు. సాంప్రదాయ భోజనం భక్తులకు అందించాలన్నారు. లడ్డూప్రసాదం వితరణ శాలలో అన్ని కౌంటర్లు పనిచేయాలన్నారు. భక్తుల నుండి సేకరించే అభిప్రాయాలపై సమీక్షించి అమలుకు చూడాలన్నారు.


**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL: ANDHRA PRADESH AT VISAKHAPATNAM**

**O.A.NO. 357 OF 2025**

**Summons Under Sub-Section (4) of Section 19 of the Act, Read with Sub-Rule (2A) of Rule 5 of the Debts Recovery Tribunal (Procedure) Rules, 1993**

**Between:**

**Canara Bank rep by it's Authorised Signatory Sri Naresh Bandi, S/o.Bandi Ramarao, Gudivakalanka Branch, Eluru, West Godavari District, Andhra Pradesh. ... Applicant**

**and:**

**Manda Satyanarayana ... Defendant**

**Defendant: Manda Satyanarayana,** S/o.Tathalu, D.No.4-175, Pangidi Gudem, Dwaraka Tirumala, West Godavari District, Andhra Pradesh -534425.

**PAPER PUBLICATION NOTICE**

Whereas, **O.A 357/2025** was listed before the Honourable Presiding Officer/ Registrar on **12-09-2025.**

Whereas the Honorable Tribunal is pleased to issue summons/notice on the said application under section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs: 47,23,707.97 Ps** (Rupees Forty Seven Lakhs Twenty Three Thousand Seven Hundred Seven and Paise Ninety Seven Only)(application along with copies of documents etc., annexed)

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under : -

(i) to show cause with thirty days of the service of summons as to why relief prayed for should not be granted;

(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;

(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;

(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;

(iv) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institution holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer/Registrar on **12-09-2025** at 10:30 A.M. failing the application shall be heard and decided in your absence.

**Given under my hand and the seal of this Tribunal on this 11th day of August, 2025.**

**Signature of the Office**
**Authorized to issue Summons**



**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

**SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.**

టు,

**ఋణగ్రహీత'ల చిరునామా: శ్రీ వరదా అర్జునరావు,** తండ్రి : శ్రీ వరదా నాగేశ్వరరావు, డి.నెం.2-35, ధ్వజస్థంబాల వీధి, పాలంగి, ఉండ్రాజవరం మండలం, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534216. **వేరొక చిరునామా: శ్రీ వరదా అర్జునరావు,** తండ్రి: శ్రీ వరదా నాగేశ్వరరావు, డి.నెం.3-40, ఫ్లాట్ నెం.201, 2వ అంతస్తు, శ్రీనిధి హైట్, ధ్వజస్థంబాల వీధి, పాలంగి, ఉండ్రాజవరం మండలం, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534216.

**సర్ / మేడమ్**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(12) దీనితో చదువుకోవలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి **తేది. 25-10-2023న** జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **తేది.24-10-2023** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.21,91,040/-** (అక్షరాల ఇరవై ఒక్క లక్షల తొంభై ఒక్క వేల నలభై రూపాయలు మాత్రమే) + **తేది.25.10.2023** నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని **తేది.30.12.2023న** స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును **తేది.04-01-2024న (సాక్షి : నిడదవోలు క్లస్టర్ (తూర్పుగోదావరి జిల్లా) ఎడిషన్(తెలుగు)** మరియు **హన్స్ ఇండియా: విజయవాడ ఎడిషన్ (ఇంగ్లీష్))** దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

**తేది.25-10-2023** నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల బ్యాంక్‌నకు తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులను విక్రయించుటకు ఇ-వేలం/బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం నుండి ఆహ్వానించబడును.

**స్థిరాస్తి వివరములు**

**తేది.27.05.2022న తణుకు ఎస్ఆర్ఓ, జాయింట్ సబ్-రిజిస్ట్రార్ వద్ద రిజిష్టరు కాబడిన సేల్ డీడ్ నెం.4032/2022 ప్రకారం శ్రీ వరదా అర్జునరావు, తండ్రి : శ్రీ వరదా నాగేశ్వరరావు గారు తనఖా పెట్టిన స్థిరాస్తి: ఎ-షెడ్యూలు ఆస్తి:** పశ్చిమగోదావరి జిల్లా, ఉండ్రాజవరం మండలం, పాలంగి గ్రామ పంచాయితీ ఏరియా, పాలంగి గ్రామ ఆర్.ఎస్.నెం.42/ఏ, తీసివేయబడిన డి.నెం.3-40 లోని 330 చ॥గ॥ల మొత్తంలో 33 చ॥గ॥ల అవిభాజ్యపు వాటా విస్తీర్ణం గల ఆస్తి. **హద్దులు: తూర్పు:** వెలిచేటి శ్రీనివాసరావు మరియు ఇతరుల ఆస్తులు - 43.03 అ॥లు, **దక్షిణం :** మానేపల్లి వరలక్ష్మి గారి ఆస్తి - 69.03 అ॥లు, **పడమర :** పంచాయితీ రోడ్డు - 42.09 అ॥లు, **ఉత్తరం :** జాయింట్ లేన్ - 69.03 అ॥లు.,

**బి-షెడ్యూలు ఆస్తి:** "శ్రీనిధి హైట్" అను పేరు గల అపార్ట్‌మెంట్ 2వ అంతస్తు నందు 1083 చ॥అ॥ల విస్తీర్ణంతో, కామన్ ఏరియా, కార్ & స్కూటర్ పార్కింగ్‌తో సహా గల రెండు బెడ్‌రూమ్‌ల ఫ్లాట్ నెం.201. **హద్దులు: తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం :** ఓపెన్ టు స్కై, **పడమర :** లిఫ్ట్, మెట్లు, కామన్ కారిడార్, **ఉత్తరం :** ఓపెన్ టు స్కై.

తేది: 18-08-2025
ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా


# తప్పులకు ఆస్కారం లేకుండా కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు

**విజయవాడ,ఆగస్టు22,ప్రభాతవార్తప్రతినిధి:** గత ముఖ్యమంత్రి ఫోటోల పిచ్చితో తన బొమ్మను ముద్రించుకున్న పట్టాదారు పాస్ పుస్తకాల స్థానంలో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను ఎటువంటి తప్పులకు అస్కారం లేకుండా పకడ్బందీగా సమాచారాన్నంతా క్షుణ్ణంగా పరిశీలించి ప్రింట్ చేయిస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖా మాత్యులు అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. ఎలాంటి తప్పులు లేకుండా పాస్ పుస్తకాలు ఇచ్చే బాధ్యత మా ప్రభుత్వానిదని, ఇంతవరకు తప్పులతో ఒక్క పాస్ పుస్తకం కూడా ఇవ్వలేదని అన్నారు. గత ప్రభుత్వ కాలంలో రీ సర్వే జరిగిన గ్రామాల్లోని రైతులకు కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తున్నామని, ఇందు కోసం 21 లక్షల పట్టాదారు పాస్ పుస్తకాలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు.

# ఆగస్టు 25 నుంచి ఇంటింటికీ ఉచితంగా స్మార్ట్ రేషన్ కార్డులు : మంత్రి నాదెండ్ల

**విజయవాడ,ఆగస్టు22,,ప్రభాతవార్త పతినిధి:** ప్రజలకు సంక్షేమంతోపాటు పారదర్శకంగా కొత్త సాంకేతికతతో ఆగస్టు 25 నుంచి ఇంటింటికీ ఉచితంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నామని వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. కానూరులోని సివిల్ సప్లైస్ భవన్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో శుక్రవారం వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ సామాన్యుడిని ఆదుకునే విధంగా నిజాయితీతో పనిచేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలియజేస్తుంటారని, ఆవిధంగా పనిచేస్తున్నామన్నారు. ఇంటింటికీ ఉచితంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేపట్టామన్నారు. నాలుగు దశల్లో 1 కోటీ 45 లక్షల స్మార్డ్ కార్డుల పంపిణీ ఆయా రేషన్ కార్డుల దుకాణాల వద్దనే గ్రామ, వార్డు సచివాలయాల సహకారంతో పంపిణీ చేస్తున్నామన్నారు. 6,71,000 కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని, 16,67,032 రేషన్ కార్డుల అప్లికేషన్స్ కి అప్రూవల్ ఇచ్చామని,కార్డుల జారీ నిరంతర ప్రక్రియని, ఆన్ లైన్ లో ధరఖాస్తుల ప్రక్రియ ఎప్పుడూ అందుబాటులో ఉంటుందన్నారు. రేషన్ పంపిణీ 93 శాతానికి పెరిగిందన్నారు.


**పాండిచ్చేరి యూనివర్సిటీ**
(కేంద్రీయ విశ్వవిద్యాలయం - NAAC చే "A+" గ్రేడ్ గుర్తింపుతో)
డైరెక్టరేట్ ఆఫ్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్
(AICTE & DEB, UGC చే ఆమోదింపబడిన ప్రోగ్రామ్స్)
R.V. నగర్, కాలాపేట్, పుదుచ్చేరి - 605014

**DDE ప్రవేశాలు 2025-26 (విద్యా సంవత్సరం)**

UG ప్రోగ్రామ్‌లు: BCom, BBA, BA (హిస్టరీ), BA (ఇంగ్లీష్), BA (ఎకనామిక్స్), BA (సోషియాలజీ), BA (పొలిటికల్ సైన్స్), BA (జర్నలిజం & మాస్ కమ్యూనికేషన్) — వార్షిక ఫీజు రూ.4,975/-**

MBA ప్రోగ్రామ్‌లు: MBA (ఫైనాన్స్), MBA (జనరల్), MBA (టూరిజం), MBA (మార్కెటింగ్), MBA (ఇంటర్నేషనల్ బిజినెస్), MBA (హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్) — 1వ సెమిస్టర్ ఫీజు రూ.17,500/-**; MBA (హాస్పిటల్ మేనేజ్‌మెంట్) — 1వ సెమిస్టర్ ఫీజు రూ. 26,750/-**

PG ప్రోగ్రామ్‌లు: MA ఇంగ్లీష్, MA సోషియాలజీ, MA హిందీ, MCom (ఫైనాన్స్) — వార్షిక ఫీజు రూ.7,425/-**

ప్రోగ్రామ్‌లు AICTE & DEB-UGC చే ఆమోదించబడినవి

• మరిన్ని ఫీజు వివరాలకు అడ్మిషన్ ఫీజుతో సహా వెబ్‌సైట్‌ను చూడండి

ఫీజు రాయితీలు :
→ దివ్యాంగ వ్యక్తులకు 100% ట్యూషన్ ఫీజు కన్సెషన్
→ 50% ట్యూషన్ ఫీజు కన్సెషన్ వీరికి :
• భారతీయ సేనా దళం మరియు పారామిలటరీ ఫోర్సెస్‌లో రక్షణ శాఖా సిబ్బందికి
• ఖైదీలు • తృతీయపురుషులు
• పాండిచ్చేరి యూనివర్సిటీ యొక్క ఉపాధ్యాయేతర ఉద్యోగులు (గ్రూప్ B, C & D మాత్రమే)
ఉపకార వేతనం
→ DDE ప్రోగ్రాంలలో ప్రవేశం పొందిన SC/ST విద్యార్థులు వారి సంబంధిత రాష్ట్ర/UT ప్రభుత్వాల నుండి వివిధ ఉపకార వేతనాలు పొందవచ్చును.

ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయండి
చివరి తేదీ : 15-09-2025*
*UGC ప్రకటనకు సంబంధించి

https://dde.pondiuni.edu.in
ఇ-మెయిల్: ddehelpdesk@pondiuni.edu.in
0413-2654439/441

CBC 21232/12/0001/2526

# వైభవంగా రుద్ర హెూమం, అన్నాభిషేకం



ఆగిరిపల్లి ఆగస్టు 22 ప్రభాతవార్త : స్థానిక వరాహ పుష్కరిణిసమీపంలో గల శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత ముక్తేశ్వర స్వామి వారి పునః ప్రతిష్ట ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం స్వామివారి కి విశేష పూజ కార్యక్రమం నిర్వహించారు .ఉదయం వినాయకునికి ముక్తేశ్వర స్వామికి బాలా త్రిపుర సుందరికి సుబ్రహ్మణ్య స్వామికి అయ్యప్ప కు ఆంజనేయ స్వామికి పంచామృతఫల రసాభిషేకం స్నపన అలంకరణ అర్చన మహన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం రుద్ర హెూమం మాస శివరాత్రి సందర్భంగా అన్నాభిషేకం, బాలా త్రిపుర సుందరి దేవికి కుంకుమార్చన లలితా సహస్రనామ పారాయణం, అనంతరం ఆలయ అర్చకులు సాయి తీర్థ ప్రసాద వినియోగం జరిగిందని ఆలయ ధర్మకర్తలు దేవులపల్లి సాయి కృష్ణ, రఘు, దేవులపల్లి కృష్ణవేణి సుబ్బలక్ష్మి తెలియజేశారు. ఈ పూజా కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పాఠశాలలను తనిఖీ చేసిన డీఈవో



అత్తిలి / గణపవరం-ఆగస్టు 22 (ప్రభాతవార్త ):గణపవరం మండలంలోని పిప్పర, అర్ధవరం ఉన్నత పాఠశాలలను జిల్లా విద్యాశాఖ అధికారి ఈ నారాయణ తనిఖీ చేశారు. ఉన్నత పాఠశాలలో విద్యార్థుల అసెస్మెంట్ పుస్తకాలను పరిశీలించారు. గ్రంథాలయ పుస్తకాలను పరిశీలించారు. తరగతి గదిలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. ఉపాధ్యాయుల హ్యాండ్ పుస్తకాలను పరిశీలించారు. పిప్పర ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.పాఠశాలల నిర్వహణపై విద్యా కమిటీ వారితో చర్చించారు. విద్యా ప్రమాణాలు పెంపుపై తీసుకోవలసిన చర్యలు తెలియజేశారు. డి ఈ ఓ తో మండల విద్యాధికారి జి బాలయ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా చిరంజీవి 70వ జన్మదిన వేడుకలు



పెనుమంట్ర, ఆగస్టు-22, ప్రభాతవార్త: మండలంలోని జుత్తిగ శ్రీ సంధ్య జ్యోతి వృద్ధాశ్రమంలో మెగాస్టార్ చిరంజీవి 70వ పుట్టినరోజు వేడుకలు జనసేన నాయకులు, మెగాస్టార్ అభిమానుల ఘనంగా శుక్రవారం నిర్వహించారు. వృద్ధులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించగా, కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ తనయుడు వెంకట సురేష్ హాజరై వృద్ధులతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరంజీవి సినీ రంగంలోనే కాక, సేవా కార్యక్రమాల్లోనూ ముందుండి అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. జనసేన ఆధ్వర్యంలో వృద్ధులకు చేయూతనిచ్చే కార్యక్రమాలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి యువత జిల్లా ప్రధాన కార్యదర్శి వరికూటి సాయి కిషోర్, నియోజకవర్గ అధ్యక్షులు దార్లంక మారుతీ, ఏఎంసి వైస్ చైర్మెన్ శీలం. బాబీ భాస్కర్, షేక్ అలీ, అడబాల శ్రీనివాస్, మిరియాల శ్రీనివాస్, ప్రసాద్,గొలుగురి శ్రీనివాసరెడ్డి( గుడికాడ శ్రీను), నల్లిమిల్లి నర్సారెడ్డి, కొవ్వూరి సోమి భాస్కరరెడ్డి, తమనంపూడి బ్రమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 4వ శనివారం స్వచ్ఛాంధ్రా కార్యక్రమాలకు సిద్ధం కావాలి

## జె. సి. టి.రాహుల్ కుమార్ రెడ్డి




భీమవరం ఆగస్టు 22ప్రభాతవార్త : 4వ శనివారం స్వచ్ఛ్ ఆంధ్ర - స్వర్ణాంధ్ర లో భాగంగా స్వచ్ఛాంధ్రా కార్యక్రమాలకు సిద్ధంగా ఉండాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అధికారులకు ఆదేశించారు. కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నుండి జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి శుక్రవారం రెవిన్యూ డివిజనల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, అన్ని శాఖల జిల్లా అధికారులతో స్వర్ణాంధ్ర కి పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్, స్వచ్ఛ్ ఆంధ్ర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వారం డ్రైన్ క్లీనింగ్ , పారిశుధ్యం ప్రధానాంశంగా తీసుకోవడం జరిగిందని, ఇందులో భాగంగా నీటి నిల్వలు లేకుండా చూడడం, దోమల నివారణకు మందులు స్ప్రే చేయడం, నీటి నాణ్యతలను పరీక్షించడం, పాఠశాలల్లో హాండ్ వాష్ పై అవగాహన కలిగించడం తదితర కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. స్వచ్ఛాంధ్రా కార్యక్రమాల్లో స్వచ్ఛాంధ్రా సంస్థలు, డ్వాక్రా మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనేలా చూడాలన్నారు.స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమములో భాగంగా స్వచ్ఛత పారామీటర్స్ ఆధారంగా ప్రతి జిల్లాకు వివిధ కేటగిరీల కింద ప్రభుత్వం 55 స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు అక్టోబర్ 2 తేదీన ప్రకటించడం జరుగుతుందన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారి మొగలి వెంకటేశ్వర్లు, సిపిఓ కె.శ్రీనివాసరావు, గ్రామ వార్డు సచివాలయ అధికారి వై.దోసిరెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి జి.పిచ్చయ్య, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, డిఎం అండ్ హెచ్ ఓ జి.గీతాభాయ్, డిఎస్ఓ ఎస్.సరోజ, తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యాన్స్ గుండెలో మెగాస్టార్ ఎప్పటికీ చిరంజీవే



భీమవరం ఆగస్టు 22 ప్రభాతవార్త : ఎంతో మందికి స్ఫూర్తి మెగాస్టార్ చిరంజీవి అని, తెలుగు ప్రజలకు అన్నయ్యగా మారిన చిరు అభిమానుల కోసం ఎప్పుడూ ముందుంటారని, కష్టాల్లో ఉన్నవారికి సాయం చేసే ఆపద్బాంధవుడు చిరంజీవి అని మెగా ఫ్యాన్స్ పట్టణ అధ్యక్షులు చల్లా రాము అన్నారు. భీమవరం పట్టణ చిరంజీవి ఫ్యాన్స్ ఆధ్వర్యంలో భీమవరం ఉండపల్లి కాంప్లెక్స్ లో మెగాస్టార్ చిరంజీవి 70వ పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. రాము మాట్లాడుతూ సినీ నేపథ్యం లేకుండా సాధారణ మధ్య తరగతి ఫ్యామిలీ నుంచి తెలుగు చలన చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టి తెలుగు సినిమా గతి మార్చిన హీరో, దశాబ్దాలుగా చిత్రసీమను ఏలుతున్న రారాజు చిరంజీవి అని అన్నారు. మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు అంటే సినీ ప్రియులకు, మెగా అభిమానులకు పండగ రోజు అని, చిరు పుట్టినరోజుకు వారం రోజుల ముందు నుంచే మెగా అభిమానులు వారోత్సవాలుగా నిర్వహించామన్నారు. చిరు సినీ ప్రయాణంలో ఎన్నో సంచలనాలు మరెన్నో రికార్డులున్నాయని, ఇప్పటికీ మెగాస్టార్ నిత్య విద్యార్థి. అగ్ర కథానాయకుడిగా దశాబ్దాలుగా ఏలుతున్న చిరు ఇప్పటికీ అలసిపోని నిత్య శ్రామికుడని అన్నారు. కార్యక్రమంలో కొప్పర్తి కోటి, యాతం స్వామి, తోట శేషు, యర్రంశెట్టి శ్రీను, పోకల కిషోర్, కొప్పినిడి బాబీ, కళ్యాణ్, వెంకటేష్, కోటిపల్లి చరణ్, జడ చిన్నా, దశరథ్, గని, మావుళ్ళు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రెండు రోజులు పాటు జరిగిన జాతీయస్థాయి బూట్ క్యాంప్!



భీమవరం ఆగస్టు 22 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో రెండు రోజులు పాటు జాతీయస్థాయిలో ఆన్లైన్లో నిర్వహించిన అమరావతి క్వాంటం వ్యాలీ హేక్తాన్ బూట్ క్యాంప్ శుక్రవారం ముగిసింది. అమరావతి క్వాంటం వ్యాలీ హేక్ థాన్ 2025 పేరిట విద్యా రంగ నిపుణులు, పరిశ్రమల నిపుణులతో విద్యార్థులను హ్యాక్ థాన్కు సిద్ధం చేసేందుకు ముందుగా విద్యార్థులకు శిక్షణ అందించేందుకు ఉన్నత విద్యా మండలి ఎంపిక చేసిన కళాశాలలో ఈ కార్యక్రమం ఈ నెల 21, 22 తేదీలలో నిర్వహించింది. అందులో భాగంగా స్థానిక ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో 28 బృందాలకు చెందిన 168 మంది విద్యార్థులు ఈ శిక్షణలో పాల్గొన్నట్టు కోఆర్డినేటర్స్ టెక్నాలజీ సెంటర్ హెడ్ డాక్టర్ ఎన్ గోపాలకృష్ణమూర్తి, ఐ టి హెడ్ డాక్టర్ పి రవికిరణ్ వర్మ పేర్కొన్నారు. రెండు రోజులు పాటు జరిగిన ఈ శిక్షణలో అనంతపూర్ లోని శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీకి చెందిన డాక్టర్ సి చంద్రమౌళి, బిట్స్ పిలాని కేకే బిర్లా గోవా క్యాంపస్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఇంద్రాక్షి రాయి చౌదరి, పరిశ్రమల విభాగం నుండి కాన్ఫ్యుయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కో ఫౌండర్ అండ్ సీఈవో సుజయ్ చక్రవర్తి, క్వాంటం రీసెర్చ్ సాఫ్ట్వేర్ ఇంజనీర్ రిషికేష్ ఉబ్లీ తదితరులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల సందేహాలను నివృత్తి చేస్తూ నూతన టెక్నాలజీలో క్వాంటం టెక్నాలజీస్ ని ఏ విధంగా అభివృద్ధి చేయవచ్చు అని వివరించారు. ఉన్నత విద్యా మండలి దశల వారి హెక్ థాన్ పోటీలను నిర్వహిస్తుంది. అని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణంరాజు పేర్కొన్నారు.

# తక్షణం సంక్షేమ బోర్డును పునరుద్ధరణ చేయాలని డిమాండ్ :సిఐటియు



పెనుగొండ ఆగస్టు 22 ప్రభాతవార్త: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తాపీ వర్కర్లకు ఎటువంటి ప్రమాదం జరిగినా ఆదుకునే విధంగా వసూలు చేసిన సెస్ నిధులు ద్వారా ఆర్థిక సహాయం చేసేవారిని జిల్లా భవన నిర్మాణ కార్మికుల సంఘం సహాయ కార్యదర్శి నాగశెట్టి గంగారం అన్నారు.ఇప్పుడు ఆ పరిస్థితి గత 6 సంవత్సరాలుగా మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.కానీ కొత్తగా వచ్చిన తెలుగుదేశం కూటమి ప్రభుత్వం కూడా గత ప్రభుత్వం బాటలోనే నడుస్తున్నాదనే ఆవేదన భవన నిర్మాణ కార్మికుల కలిగిందన్నారు. సంక్షేమ బోర్డ్ ఉన్నప్పుడు కార్మికుల భార్య, పిల్లలకు ప్రసూతి ఖర్చులు, ఆడపిల్లకు పెళ్లికి బహుమానం, కార్మికులకు మట్టి ఖర్చులు, సహజ మరియు ప్రమాద బీమాలు అమలు చేసే విధంగా సంక్షేమ బోర్డు అండగా ఉండేది అన్నారు. తక్షణం సంక్షేమ బోర్డును పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు.

# వినాయక చవితి ఉత్సవాలకు అనుమతులు తప్పని సరిగా తీసుకోవాలి

## నరసాపురం డీఎస్పీ డా. జి శ్రీవేద



ఆచంట-ప్రభాతవార్త : వినాయక చవితి ఉత్సవాలు సందర్భంగా ఆయా నిర్వాహకులు పోలీస్ అనుమతులు తీసుకోవాలని నరసాపురం డీఎస్పీ డా. జి శ్రీ వేద విజ్ఞప్తి చేశారు. నియోజవర్గంలో మండపాల ఏర్పాటుకు నిర్వాహకులు ఎటువంటి ఫీజులు చెల్లించక్కరలేదన్నారు. కేవలం అనుమతులు తీసుకుంటే సరిపోతుందన్నారు. ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. సింగిల్ విండో విధానం ద్వారా సులభంగా అనుమతులు మంజూరు చేస్తామన్నారు. వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించే కమిటీ సభ్యులు గణేష్ ఉత్సవ్. నెట్ వెబ్సైటులోకి వెళ్లి కొత్త దరఖాస్తు క్లిక్ చేయాలన్నారు. మొబైల్ నంబర్ ఎంటర్ చేసి ఓ టి పి ద్వారా వెరిఫికేషన్ పూర్తయ్యాక దరఖాస్తు విండో ఓపెన్ అవుతుందన్నారు. దరఖాస్తుదారుని పేరు, మొబైల్ నంబర్, ఈమెయిల్ అడ్రస్, చిరునామా, అసోసియేషన్, కమిటీ సభ్యుల వివరాలు, వారి ఫోన్ నెంబర్లు వెబ్ సైట్ లో నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. చవితి మండపం స్థలం, విగ్రహం ఎత్తు, మండపం ఎత్తు, నిమజ్జనం తేదీ, ఉపయోగించే వాహనాలు తదితర వివరాలు అందులో పొందుపర్చాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తు చేసుకున్న అనంతరం సంబంధిత ప్రాంగణాన్ని పోలీసులు పరిశీలించి అనుమతులు మంజూరు చేస్తారన్నారు. చవితి ఉత్సవాలను శాంతియుతంగా, ఎటువంటి అల్లర్లు, ఘర్షణలకు తావులేకుండా నిర్వహించేందుకు ప్రజలందరూ పోలీసు శాఖకు సహకరించాలని డీఎస్పీ డాక్టర్ జి శ్రీ వేద కోరారు.

# వరద ప్రాంతాల్లో పశువుల కొరకు ఎండుగడ్డి సహాయం



వెలేరుపాడు, ప్రభాత వార్త : గోదావరి వరదల కారణంగా వేలేరుపాడు మండలంలోని రేపాకగొమ్ము, రుద్రమకోట, కోయిదా గ్రామాల్లో పశువులకు మేత కొరత తీవ్రంగా ఉందని ఈ క్లిష్ట సమయంలో రైతుల ఆవేదనను గమనించిన బౌ అండ్ యారో స్వచ్ఛంద సంస్థ కోశాధికారి మణికంత ఆకివీడు శ్రీ జంపన కృష్ణంరాజు సోదరుడి కుమారుడు వరుణ్ వర్మ జన్మదినం సందర్భంగా పశువుల ఆకలి తీర్చే బంగారంలా భావించే "ఎండుగడ్డి" రెండు లారీలు మండలాలకు పంపించారు.దీనిని మండలంలో ఉన్న పశు సంవర్ధక శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో గ్రామాల్లో పంపిణీ చేశారు. బౌ అండ్ యారో స్వచంద సంస్థ సభ్యుల స్థానికులు మరియు పశు సంరక్షకులు జంపన కృష్ణంరాజు సేవాభావాన్ని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైవ్ స్టాక్ అసిస్టెంట్లు భవాని, వెటర్నరీ అసిస్టెంట్ రాజు,సిబ్బంది అశోక్,శ్రీను,మహేష్,నవ్య, దొరబాబు వేలేరుపాడు జనసేన పార్టీ మండల అధ్యక్షులు గణేశుల ఆదినారాయణ వేలేరుపాడు రెవెన్యూ సిబ్బంది రైతులు మరియు బౌ అండ్ యారో టీం కో ఆర్డినేటర్లు చిరంజీవి, కొవ్వాల క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలు-జాగ్రత్తలు అనే అంశంపై అవగాహనా సదస్సు



పాలకొల్లు-ప్రభాతవార్త : పాలకొల్లు శ్రీ అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి ప్రభుత్వ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ ,కంప్యూటర్ అప్లికేషన్స్ మరియు కెమిస్ట్రీ ,ఈగల్ క్లబ్ సంయుక్త అధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డా టి రాజరాజేశ్వరి అధ్యక్షతన సైబర్ నేరాలు-జాగ్రత్తలు అనే అంశంపై అవగాహనా సదస్సు శుక్రవారం జరిగింది. ముఖ్య అతిథిగా పాలకొల్లు ఎస్సై పృధ్వి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తి ప్రవర్తనా విధానాన్ని అనుసరించే సమాజంలో నేరాలు చోటుచేసుకుంటున్నాయని అన్నారు. నేడు శాస్త్ర సాంకేతిక రంగాలు అభివృద్ధి చెందటంతో సైబర్ నేరాలు కూడా పెరిగాయని అందుకు కారణం కూడా మనిషి జీవనవిధానమే కారణమన్నారు.రకరకాల సోషల్ మీడియా లో మనం చేసే పోస్టులననుసరించి సైబర్ నేరగాళ్ళ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మన దగ్గర ఉన్న సంపదను దోచుకోవడానికి వెనుకాడటంలేదని అన్నారు. అదీ కుదరకపోతే బ్లాక్ మెయిల్ కు గురిచేసి గందరగోళపరచి తాను అనుకున్నది సాధించుకుంటున్నాడని అన్నారు. సోషల్ మీడియా లో వచ్చే ప్రతి విషయాన్నీ ఆసక్తి గా తిలకించడం,ఇతరులకు పంపటం మానుకోవాలన్నారు.మన వ్యక్తిగత వివరాలను మనమే ఎదుటి వారికి అందించటం వలన మనమే ఇబ్బందులలో పడతామన్నారు. దీనిని గుర్తెరిగి ప్రతి ఒక్కరు బాధ్యతతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఏఎస్ఐ మారిలింగం, వైస్ ప్రిన్సిపాల్ శ్రీకృష్ణ, ఐక్యూఏసి కో-ఆర్డినేటర్ కె భద్రాచలం,అకడమిక్ కో- ఆర్డినేటర్ డా వి యామిని, కంప్యూటర్ అప్లికేషన్ అధ్యాపకులు రవికుమార్,ఈగల్ క్లబ్ కో-ఆర్డినేటర్ ఏ వంశీ, జంతుశాస్త్ర విభాగాధిపతి డా. ఎం రామకృష్ణ, తెలుగు శాఖాధిపతి డా బూసి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 30న సంచార జాతుల కోసం బిజెపి "స్ఫూర్తి"



భీమవరం ఆగస్టు 22 ప్రభాతవార్త : సంచార జాతుల విముక్త జాతుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సంచార జాతులం సదాచార వారసులం సంస్కృతుల వారధులం అనే నినాదంతో బిజెపి ఈ నెల 30న "స్ఫూర్తి" కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఏపీ కృష్ణ బలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు అన్నారు. శుక్రవారం భీమవరంలోని వారి కార్యాలయంలో స్ఫూర్తి కార్యక్రమ కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడారు. ఓబిసి మోర్చా రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ అయినం బాలకృష్ణ గౌడ్, జిల్లా ప్రెసిడెంట్ గున్నేపల్లి పుల్లాజీ, యువమోర్చ సభ్యులు కంచెర్ల రాజా మాట్లాడుతూ ఈనెల 30న విజయవాడ వెన్యూ ఫంక్షన్ హాల్ వద్ద సంచార సమాజాన్ని స్ఫూర్తిప్రధాతలుగా తెలుపుతూ స్ఫూర్తి" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి మాధవ్ పిలుపుతో రాష్ట్రంలో సంచార కులాల పెద్దలను బిజెపి ఆహ్వానిస్తుందన్నారు. వివిధ సంచార సంఘాలు మేధావులు, నాయకులు, కుల పెద్దలు, యువత, మహిళలందరూ స్ఫూర్తి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కృషబలిజ రాష్ట్ర ఉపాధ్యక్షులు చామంతి మల్లిఖార్జునరావు, మునగాల పోసియ్య, చామంతి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రవిని సత్కరించిన జయరాజు, సుధీర్, నాని,

# మందలపును కలిసిన జిల్లా టీడీపీ నాయకులు

జంగారెడ్డిగూడెం (కామవరపుకోట), ప్రభాత వార్త : ఆంధ్రప్రదేశ్ సైన్స్ & టెక్నాలజీ అకాడమీ ఛైర్మన్, తెలుగుదేశం పార్టీ జోన్ 2 వ్యవహారాల ఇన్చార్జ్ మందలపు రవిని టీడీపీ నాయకులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. గత ఎన్నికలకు ముందు జోన్ 2 పార్టీ వ్యవహారాల ఇన్చార్జ్గా పార్టీ గోదావరి జిల్లాల గెలుపులో తన వంతు పాత్ర పోషించిన రవికి ఇటీవలే ప్రతిష్టాత్మకమైన ఏపీ సైన్స్ & టెక్నాలజీ అకాడమీ ఛైర్మన్ పదవి దక్కింది. ఈ నేపథ్యంలో ఉమ్మడి జిల్లా నాయకులు శుక్రవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయనను కలిసి అభినందించారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. రవిని కలిసిన వారిలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ కొక్కిరిగడ్డ జయరాజు, కామవరపుకోట మాజీ జడ్పీటీసీ ఘంటా సుధీర్బాబు, ద్వారకాతిరుమల మండలానికి చెందిన నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు వాసిరెడ్డి ప్రవీణ్కుమార్ ( నాని), ఏలూరు జిల్లా తెలుగు రైతు అధ్యక్షుడు గుత్తా వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# జంగారెడ్డిగూడెంలో మెగాస్టార్ పుట్టినరోజు వేడుకలు



జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: మెగాస్టార్ చిరంజీవి 70వ పుట్టినరోజు వేడుకలు జంగారెడ్డిగూడెంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. స్థానిక హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద గల మారుతి నగర్ లో చిరంజీవి యువత, మమత హాస్పిటల్ జంగారెడ్డిగూడెం వారి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు జరిగింది. ఈ క్యాంపును ప్రారంభించి, సందర్శించిన వారిలో పలువురు పట్టణ ప్రముఖులు ఉన్నారు. వారిలో కరాటం ఉమామహేశ్వరరావు, కరాటం సాయి, మేకా ఈశ్వరయ్య, పోల్నాటి బాబ్జి, రావూరి కృష్ణ, కొండ్రెడ్డి కిషోర్, పెనుమర్తి రామ కుమార్, గుమ్మడి ప్రసాద్, కౌన్సిలర్లు తెరగారపు జ్యోతి, కరుటూరి రమాదేవి, బిజెపి నాయకులు మల్లాది సీతారామారావు, దాసరి శేషు,కొండపల్లి కేశుబాబు, దాకారపు కృష్ణ, కర్పూరం గుప్తా తదితరులున్నారు. మద్దాల ప్రసాద్, వలవల తాతాజీ, చింతల నాని, ఉక్కుర్తి సీతారాం సహకరించారు. అందరూ కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జరిగిన రక్తదాన శిబిరంలో పాల్గొని రక్త దానం చేసిన దాతలను జ్ఞాపికలతో సత్కరించారు. పలువురు చిరంజీవి అభిమానులు, మమతా హాస్పిటల్ సిబ్బంది ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# నూజివీడు డివైఈవోగా సుధాకర్ సన్మానించిన వ్యాయామ ఉపాధ్యాయులు



నూజివీడు, ఆగస్టు22 ప్రభాతవార్త: నూజివీడు డివిజన్ ఉపవిద్యాశాఖాదికారి గా పాటిబండ.సుధాకర్ శుక్రవారం పదవీ భాధ్యతలు చేపట్టినారు. ఈ కార్యక్రమ%శీ%లో నూజివీడు సబ్ జోన్ వ్యాయామ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు వారిని ఘనముగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో నూజివీడు సబ్ జోన్ ప్రెసిడెంట్ ఎస్.లక్ష్మి, సెక్రటరీ ఎన్.సుగుణ రావు, ట్రెజరర్ డి. సతీష్, అలాగే సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు. పి. రవీంద్ర, పి.స్వప్న, ఎం.డి.అలీఖాన్ పి.వెంకటేశ్వర రావు,మంజుల వాణి, యు. సరళ, పాల్గొన్నారు.

వార్త
విలేకరులు కావలెను
వార్త తెలుగుదిన పత్రిక నందు పని చేయుటకు ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించి వివిధ మండల కేంద్రాలలో పని చేయుటకు విలేకరులు కావలెను.
ఏలూరు జిల్లా...
ఏలూరు, ద్వారకాతిరుమల, కామవరపుకోట, టి.నర్సాపురం, పెందులూరు, పెదవేగి, పోలవరం,కొయ్యలగూడెం
పశ్చిమ గోదావరి జిల్లా...
ఆకివీడు, గణపవరం, నిడమర్రు, ఆచంట, పాలకొల్లు, వీరవాసరం, యలమంచిలి, పెనుగొండ
ఆసక్తి గల అభ్యర్థులు ఈ క్రింది ఫోన్ నెంబర్కు సంప్రదించవలెను.
ఫోన్:9704502377

# మానవతా శాంతి ర్యాలీ.

అత్తిలి- ఆగస్టు 22 (ప్రభాత వార్త) : మానవత స్వచ్ఛంద సేవా సంస్థ 21వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అత్తిలి మండల మానవత శాఖ అధ్యక్షుడు కోరిపల్లి విజయకుమార్ ఆధ్వర్యంలో మానవతా శాంతి ర్యాలీ నిర్వహించారు. అత్తిలి తహసిల్దార్ దశిక వంశీ శాంతి ర్యాలీ ని ప్రారంభించారు. మానవత సంస్థ 108 మంది సభ్యులతో ప్రారంభమై 136 మండలాల్లో 80 వేల మంది సభ్యులతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటుందని ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాకమిటి ఇ సి మెంబర్ ఆనాల ఆదినారాయణరావు అన్నారు. ఫ్రీజర్ బాక్స్ లు, శాంతి రథాలు, అంబులెన్స్ లు అవసరమైన వారికి సమకూరుస్తూ అవసరమైన వారికి రక్తదానం, పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటడం, ప్లాస్టిక్ నిషేధాన్ని ప్రచారం చేయటం, ప్రతిభా పురస్కారాలు అందజేయటం వంటి కార్యక్రమాలను మానవత ద్వారా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి కోరిపల్లి హరి ,కోశాధికారి కుక్కల వెంకట రామారావు పూర్వపు అధ్యక్షులు తోట వెంకట సుబ్బారావు, బోడపాటి సూర్యచంద్రరావు, జివైవి రమణ, అల్లబాని అప్పారావు , మద్దుల జగదీష్, సంకు సతీష్, గర్ల్స్ హైస్కూల్ విద్యార్థినులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ సభ్యత్వంతో 5 లక్షలు భీమా -మంత్రి కొలుసు పార్థసారథి




చాట్రాయి,ఆగస్టు:22, ప్రభాతవార్త : వంద రూపాయలు తో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకుంటే ప్రమాదవశాస్తూ మృతిచెందితే 5 లక్షల భీమా సౌకర్యం వర్తింపజేసే విధంగా పార్టీ నిర్ణయం తీసుకోవడం గొప్ప వరమని రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ కొలుసు పార్థసారథి అన్నారు.తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమ విభాగం నుండి ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు మరియు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రివర్యులు నారా లోకేష్ సహకారంతో చాట్రాయి మండలంలో చనిపోయిన ఇద్దరు కుటుంబాలకు 5 లక్షలు చొప్పున చెక్కులు అందజేశారు.

# పేరుపాలెంలో బన్ను ఆధ్వర్యంలో ఘనంగా చిరంజీవి పుట్టినరోజు వేడుకలు



మొగల్తూరు ఆగస్టు 22(ప్రభాతవార్త) పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం పేరుపాలెం సౌత్ గ్రామములో శుక్రవారం రాత్రి మొగల్తూరు గ్రామ ముద్దుబిడ్డ మెగాస్టార్ పద్మభూషణ్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు చిరంజీవి వీరాభిమాని, పేరుపాలెం సౌత్ గ్రామ మాజీ సర్పంచ్ మేళం సోమ సత్య రంగనాథన్(బన్ను), వారసుడు కార్తికేయల ఆధ్వర్యంలో చిరు అభిమానులు ఘనంగా నిర్వహించిన కార్యక్రమానికి కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు ముఖ్య అతిథిగా హాజరై అభిమానులు సమక్షంలో భారీ కేకును కట్ చేసి వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి అభిమానులు దివ్య సత్యం, పేరుపాలెం సౌత్ గ్రామ సర్పంచ్ తిరుమణి విజయలక్ష్మి లక్ష్మీనరసింహస్వామి, కోపల్లి శ్రీనివాస్, సత్తిబాబు, డాక్టర్ ఆనందరావు, డాక్టర్ మారం శెట్టి కోటేశ్వరరావు, సత్తినేని త్రిమూర్తులు, సత్తినేని బాబ్జి, ఇనుకొండ జగదీష్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పుష్పాలంకరణలో మార్టేరు పోలేరమ్మ తల్లి దర్శనం,



పెనుమంట్ర-ప్రభాతవార్త : మండలంలోని మార్టేరు గ్రామ దేవత శ్రీ పోలేరమ్మ శ్రావణ శుక్రవారం సందర్భంగా అనేక రకాల పుష్పాలతో పుష్పాలంకరణ చేశారు. తెల్లవారుజామునండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అమ్మవారిని దర్శించుకుని ప్రసాదాలు స్వీకరించారు. అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తుల సహకారంతో ఈ పోలేరమ్మ తల్లి దిన దినఅభివృద్ధి చెందుతుందని కమిటీ తెలిపారు.

# గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకుడిగా జగన్నాథం

జంగారెడ్డిగూడెం,ప్రభాత వార్త : కేఆర్ పురంలోని ఐటీడీఏకు గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాల కుడిగా పి.జగన్నాథం నియమితు లయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చింతూరు ఐటిడిఏలో సహాయ ప్రాజెక్ట్ అధికారిగా పనిచేస్తున్న ఆయనను పదోన్నతి పై ఇక్కడ నియమితులయ్యారు. 2022 జులై నుంచి కె.ఆర్ పురం ఐటిడిఏ డిడి పోస్టు ఖాళీగా ఉండి భర్తీకి నోచుకోక ఇంచార్జిలతో కాలక్షేపం చేస్తోంది. ప్రస్తుతం జీలుగుమిల్లి ఏటి డబ్ల్యు శ్రీవిద్య ఇక్కడ ఇన్చార్జి బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

## చిరంజీవిని ఎలా చూడాలనుకుంటున్నారో 'మన శంకరవరప్రసాద్ గారు'లో రెండింతలు చూస్తారు

### టైటిల్ గ్లింప్స్ లాంచ్ ఈవెంట్ లో డైరెక్టర్ అనిల్ రావిపూడి



**మెగాస్టార్ చిరంజీవి** పుట్టినరోజు సందర్భంగా హిట్ మెషిన్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఆయన నటిస్తున్న మోస్ట్ ఎవైటెడ్ మూవీ టైటిల్ గ్లింప్స్‌ను మేకర్స్ లాంచ్ చేశారు. Mega157, ChiruAnil వర్కింగ్ టైటిల్స్‌తో రూపొందుతున్న ఈ చిత్రాన్ని షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, గోల్డ్ బాక్స్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై సుష్మిత కొణిదెల నిర్మిస్తున్నారు. శ్రీమతి అర్చన గర్వంగా సమర్పిస్తున్నారు. ఈ చిత్రానికి 'మన శంకరవరప్రసాద్ గారు' అనే టైటిల్ పెట్టారు. 'పండగకి వస్తున్నారు' అనేది ట్యాగ్‌లైన్. టైటిల్ రివీల్ గ్లింప్స్ స్టైలిష్ మాస్ ఎంటర్‌టైనర్‌కు టోన్ సెట్ చేసింది. చిరంజీవి కారులో పవర్ ఫుల్ ఎంట్రీ ఇస్తూ, సిగరెట్ వెలిగిస్తూ, తన ట్రేడ్ మార్క్ స్వాగ్‌లో కమాండోల పక్కన నడుస్తుండగా గ్లింప్స్ ప్రారంభమవుతుంది. సిగరెట్ విసిరేస్తున్నప్పుడు టైటిల్ రివిల్ అవుతుంది. విక్టరీ వెంకటేష్ వాయిస్ ఓవర్ ఫ్యాన్స్‌ని మరింత సర్ ప్రైజ్ చేసింది. 'మన శంకరవరప్రసాద్ గారు' మెగాస్టార్‌కే కాదు, అనిల్ రావిపూడి సిగ్నేచర్‌స్టైల్‌లో చిరంజీవిని చూడటానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్న అభిమానులందరికీ పర్ఫెక్ట్ బర్త్ డే ట్రీట్ అందించారు.
డైరెక్టర్ అనిల్ రావిపూడి, చిరంజీవి ఎవర్ గ్రీన్ చరిస్మాని, స్టయిల్‌ని అద్భుతంగా ప్రజెంట్ చేశారు. చివర్లో వచ్చే గుర్రం సీన్ అయితే మైండ్‌బ్లోయింగ్. ఆ బ్యాక్‌గ్రౌండ్‌లో వినిపించే 'బాస్.. బాస్' చాంట్స్ క్యారెక్టర్‌ని ఇంకో లెవల్‌కి తీసుకెళ్లేశాయి. సినిమాటోగ్రాఫర్ సమీర్ రెడ్డి కెమెరా వర్క్ అదిరిపోయింది. చిరంజీవి స్క్రీన్ ప్రెజెన్స్‌ని హీరోయిజంతో ఎలివేట్ చేస్తూ టాప్ నాచ్ లుక్ ఇచ్చారు. ప్రొడక్షన్ వాల్యూస్ చాలారిచ్‌గా ఉన్నాయి. సినిమా బిగ్ విజువల్ ట్రీట్ ఇవ్వబోతోంది. మెగాస్టార్ ఇంత యంగ్, చార్మింగ్‌లుక్‌లో కనిపించడం సెలబ్రేషన్‌లా మారిపోయింది. ఈ సినిమాలో నయనతార హీరోయిన్‌గా నటిస్తోంది. మాస్, స్టయిల్, నాస్టాల్జియాని పర్ఫెక్ట్‌గా మిక్స్ చేసిన మన శంకరవరప్రసాద్ గారు ఈ సంక్రాంతికి థియేటర్స్‌లో అదరగొట్టబోతోంది. మెగాస్టార్ బ్లాక్‌బస్టర్ ఫెస్టివల్ ట్రడిషన్‌ని కంటిన్యూ చేయనుంది.
టైటిల్ గ్లిమ్స్ లాంచ్ ఈవెంట్లో డైరెక్టర్ అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. "మెగాస్టార్ చిరంజీవి గారికి జన్మదిన శుభాకాంక్షలు. చిరంజీవి గారి బర్త్‌డే సందర్భంగా ఈ సినిమా గ్లిమ్స్, ఆయన లుక్ పరిచయం చేయాలనుకున్నాం. గ్లింప్స్‌కి రెస్పాన్స్ అదిరిపోయింది. చిరంజీవి గారిని మీరందరూ ఎలా చూడాలనుకుంటున్నారో అలా సంక్రాంతికి రెండింతలు చూస్తారు. పాటలు, ఎంటర్టైన్మెంట్ అన్ని అద్భుతంగా కుదిరాయి. చిరంజీవి గారి అసలు పేరు శివశంకర వరప్రసాద్‌లో నుంచి మేము శంకరవరప్రసాద్ తీసుకుని ఈ సినిమాలో క్యారెక్టర్‌కి పెట్టడంజరిగింది. దాన్నే.. 'మన శంకర వరప్రసాద్ గారు'గా చేసి సినిమాకి టైటిల్‌గా పెట్టాం. క్యాప్షను పండగకి వస్తున్నారు. గింప్స్‌కి విక్టరీ వెంకటేష్ వాయిస్ ఇచ్చారు. ఈ ప్రస్తుతానికి వాయిస్ ఇచ్చారు. వెరీ సూన్ ఎంట్రీ కూడా ఇవ్వబోతున్నారు. మెగాస్టార్ చిరంజీవి గారు విక్టరీ వెంకటేష్‌గారి కాంబో ఎలా ఉంటుందో ఈసారి పండక్కి చూస్తారు. నాకు ఈ అవకాశం ఇచ్చిన చిరంజీవి గారికి చాలా థ్యాంక్స్.. ఈ గ్లింప్స్ జస్ట్ శాంపిలే. సినిమాలో ఇంకా చాలా వున్నాయి. ఈ లుక్ కోసం మేము చేసింది ఏమీ లేదు. ఇందులో చిరంజీవి గారు 95% ఒరిజినల్. ఆయన సినిమా కోసం వెయిట్ లాస్ అయ్యారు. చాలా కేర్ తీసుకున్నారు. నా అదృష్టం కొద్దీ అంతా అద్భుతమైన లుక్ దొరికింది. ఈ క్రెడిట్ అంతా చిరంజీవి గారికి దక్కుతుంది. భీమ్స్‌కి ఐడియా చెప్పగానే చాలా అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చాడు. అలాగే విజువల్స్ సమీర్ రెడ్డి గారు అదరగొట్టారు. 'మన శంకర వరప్రసాద్ గారు' మీ అంచనాలకు తగ్గట్టే సంక్రాంతికి వస్తున్నారు అన్నారు. ప్రొడ్యూసర్ సుస్మిత కొణిదెల మాట్లాడుతూ.. 'నాన్నగారి పుట్టినరోజున ఆయనతో లేకుండా మీ అందరి ముందు ఇలా ఉండడం బహుశా ఇదే ఫస్ట్ టైం. ఇది వెరీ స్పెషల్ మూమెంట్. అనిల్ గారికి సాహు గారికి థాంక్యూ. ఇది నాకు లైఫ్ టైం ఎక్స్పీరియన్స్. ఇదే స్టైల్‌తో ఇంకా ఎనర్జీతో సంక్రాంతికి వస్తున్నాం. మీ ప్రేమ అభిమానాలు ఎప్పుడూ ఇలాగే ఉండాలని కోరుకుంటున్నాను. మన మెగాస్టార్‌కి వెరీ హ్యాపీ బర్త్‌డే అన్నారు. ప్రొడ్యూసర్ సాహు గారపాటి మాట్లాడుతూ... అందరికి నమస్కారం. ఈ గ్లిమ్స్ చూసి మేము ఎంత హ్యాపీగా ఫీల్ అయ్యామో ఫాన్స్ అంతకంటే రెట్టింపైన ఉత్సాహంతో ఉన్నారు. నేను, అనిల్‌గారు చిరంజీవి గారి సినిమాలు ఎలా చూసామో ఎలా చూడాలనుకుంటున్నామో అలానే ఇందులో చిరంజీవి గారిని చూపించాం. యూత్ ఫ్యామిలీ ఫ్యాన్స్.. అన్ని జనరేషన్స్‌కి ఈ సినిమా నచ్చుతుంది అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ భీమ్స్ మాట్లాడుతూ.. 'మెగాస్టార్ చిరంజీవిగారికి పుట్టినరోజు శుభాకాంక్షలు. నేను ఇక్కడికి వచ్చినందుకుచాలా గర్వపడుతున్నాను. అనిల్ గారికి జీవితాంతం కృతజ్ఞతతో ఉంటాను. లవ్ యు ఆల్ అన్నారు.



## 'భద్రకాళి' నుంచి బ్యూటిఫుల్ లవ్ సాంగ్ మారెనా రిలీజ్

**తెలుగు ప్రేక్షకులను** అలరించిన 'మార్గన్' విజయం తర్వాత విజయ్ ఆంటోనీ మరో పవర్ ఫుల్ ప్రాజెక్ట్ 'భద్రకాళి'తో వస్తున్నారు. విజయ్ ఆంటోనీకి ల్యాండ్‌మార్క్ మూవీగా నిలిచే ఈ చిత్రానికి అరుణ్ ప్రభు దర్శకత్వం వహించగా, సర్వంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్‌పై రామాంజనేయులు జవ్వాజీ నిర్మించారు. ఈ ప్రాజెక్ట్‌ను విజయ్ ఆంటోనీ ఫిల్మ్ కార్పొరేషన్, మీరా విజయ్ ఆంటోనీ సమర్పిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్‌కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ ఫస్ట్ సింగిల్ మారెనా ని రిలీజ్ చేసి మ్యూజిక్ ప్రమోషన్స్ స్టార్ట్ చేశారు. విజయ్ ఆంటోని బ్యూటీఫుల్ లవ్ సాంగ్‌గా కంపోజ్ చేశారు. భాష్యశ్రీ రాసిన లిరిక్స్ హత్తుకునేలా వున్నాయి. అభిజిత్ అనిల్ కుమార్ వోకల్స్ మరింత ఎమోషన్ ని యాడ్ చేశాయి. ఈ లవ్ సాంగ్ ఆడియన్స్‌కి ఇన్స్‌టంట్‌గా కనెక్ట్ అవుతోంది.తెలుగులో మార్గన్ సినిమాను విజయం దిశగా నడిపించిన ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ సినిమాను కూడా తెలుగులో రిలీజ్ చేస్తుంది. రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా సపోర్ట్ కూడా ఉండడంతో ప్రాజెక్ట్‌పై మంచి బజ్ ఉంది. ఈ సినిమాలో వాగై చంద్రశేఖర్, సునీల్ కృష్ణపాని, సెల్ మురుగన్, తృప్తి రవీంద్ర, కిరణ్, రినీ బాట్, రియా జితు, మాస్టర్ కేశవ్ కీలకపాత్రలు పోషిస్తున్నారు. టాప్ టెక్నికల్ టీం ఈ సినిమాకి పని చేస్తున్నారు. షెల్లీ కాలిస్ట్ డీవోపీ, విజయ్ ఆంటోనీ స్వయంగా మ్యూజిక్ అందిస్తున్నారు. 'భద్రకాళి' సెప్టెంబర్ 19న రిలీజ్ కానుంది.

## 'త్రిశెంకినీ' టైటిల్ విడుదల



ఎన్.బి.జె. ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మాత ఎన్ బిక్కునాథ్ నాయక్ నిర్మిస్తున్న సినిమా 'త్రిశెంకినీ'. ఈ చిత్రంలో ప్రధాన పాత్రలో నటిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు రంజిత్ కుమార్. పలువురు నూతన నటీనటులు ఈ చిత్రంలో కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ రోజు మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు సందర్భంగా ఈ సినిమా టైటిల్ లాంఛ్ కార్యక్రమం హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ హాస్య నటుడు బాబు మోహన్ అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నటుడు బాబుమోహన్ మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి అన్నగారి బర్త్ డే సందర్భంగా ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నా. మెగాస్టార్ గారు మరిన్ని గొప్ప విజయాలు సాధించాలి, తన నటన, డ్యాన్సులతో మనల్ని అలరించాలని కోరుకుంటున్నా. అలాగే మెగాస్టార్ బర్త్ డే సందర్భంగా 'త్రిశెంకినీ' సినిమా టైటిల్ లాంఛ్ చేసుకోవడం సంతోషంగా ఉంది. మెగాస్టార్ చిరంజీవి అన్నగారి మీద దేవుడు ఎంత ఆశీర్వాదం చూపించాడో, అంతే ఈ సినిమా మీద, మీ మీద చూపించాలని కోరుతున్నా. ఈ సినిమా మంచి విజయం సాధించాలి, మీరంతా సపోర్ట్ చేయాలి అన్నారు.
నిర్మాత ఎన్. బిక్కునాథ్ నాయక్ మాట్లాడుతూ ఈ రోజు మెగాస్టార్ చిరంజీవి గారి 70వ జన్మదినోత్సవం సందర్భంగా ఆయనకు మా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం. నాకు సినిమాలంటే ప్యాషన్. కృష్ణ గారి అభిమానిని. గతంలో పాటలు కూడా రాశాను. ఓ చిత్ర రూపకల్పనకు ప్లాన్ చేశాం. రంజిత్ గారితో పరిచయం ఏర్పడింది. త్రిశెంకినీ సినిమా గురించి చెప్పినప్పుడు తప్పకుండా మనం ట్రావెల్ చేద్దామని చెప్పాను. అలా ఈ ప్రాజెక్ట్ సెట్స్ మీదకు వచ్చింది. సస్పెన్స్ థ్రిల్లర్ జానర్ లో ఓ సరికొత్త మూవీ చేశాం. మా మూవీకి మీరంతా సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నా. అన్నారు.
నటుడు, దర్శకుడు రంజిత్ కుమార్ మాట్లాడుతూ నేను చిరంజీవి గారి అభిమానిని. మాది తిరుపతి. చదువుకునే రోజుల నుంచి ఆయన సినిమాలు క్రమం తప్పకుండా చూస్తుంటేవాళ్లం. నేను ఏ ఊరిలో ఉన్నా అక్కడ తప్పకుండా మెగాస్టార్ గారి బర్త్ డే సెలబ్రేట్ చేస్తుంటాను. ఈ రోజు ఆయన బర్త్ డే సందర్భంగా మా 'త్రిశెంకినీ' సినిమా టైటిల్ లాంఛ్ చేసుకోవడం అదృష్టంగా భావిస్తున్నా. ఈ చిత్రంలో జై జై మెగాస్టార్ అనే పాట రూపొందించాం. ఆ పాట మెగాభిమానులు ఎవరైనా ఉపయోగించుకోవచ్చు. కాపీ రైట్ లేదు. మీ అందరి ఆశీర్వాదంతో మా సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నా అన్నారు.అతిథిగా వచ్చిన డా.రాజేంద్ర మాట్లాడుతూ 'త్రిశెంకినీ' సినిమా టైటిల్ లాంఛ్‌కు వచ్చిన అందరికీ థ్యాంక్స్. ఈ సినిమా సస్పెన్స్, థ్రిల్లర్ ఎలిమెంట్స్ తో సరికొత్తగా ఉంటుంది. ఇలాంటి మూవీని మీరు ఇప్పటిదాకా చూసి ఉండరు. అంత కొత్తగా డైరెక్టర్ రంజిత్ కుమార్ గారు ఈ సినిమాను రూపొందించారు. ఆయన కాలేజ్ లెక్చరర్‌గా ఎంతోమంది విద్యార్థులకు మార్గదర్శనంచేశారు. ఇప్పుడు సినిమా మాధ్యమం ద్వారా కళారంగానికి సేవ చేయాలని ముందుకొచ్చారు. ఈ సినిమా మంచి సక్సెస్ కావాలని కోరుకుంటున్నా అన్నారు.




## 'కన్నప్ప' బ్లాక్ బస్టర్ తరువాత మైక్రో డ్రామాల్ని సృష్టించనున్న విష్ణు మంచు..



**డివైన్ బ్లాక్ బస్టర్** 'కన్నప్ప' తరువాత విష్ణు మంచు చేయబోయే ప్రాజెక్టులు, సినిమాలపై అందరి దృష్టి పడింది. 'కన్నప్ప'లో అద్భుతమైన నటనను కనబర్చిన విష్ణు మంచు మీద ఆడియెన్స్ ఎంతలా ప్రశంసలు కురిపించారో అందరికీ తెలిసిందే. ఇక విష్ణు ఇప్పుడు మైక్రో డ్రామాలపై వంద కోట్ల పెట్టుబడి పెట్టేందుకు నిర్ణయించుకున్నారని సమాచారం.
ఇండస్ట్రీలో కొత్త ట్రెండ్‌ను క్రియేట్ చేసేందుకు విష్ణు మంచు ముందడుగు వేయబోతోన్నారు. మైక్రోడ్రామాలతో విష్ణు మిరాకిల్స్ చేయబోతోన్నారు. మూడు నుంచి ఏడు నిమిషాల వ్యవధితో సాగే ఎపిసోడ్స్‌ని మైక్రో డ్రామాలు అని చెప్పుకోవచ్చు. మొబైల్‌లో యూజర్స్‌కి సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్ ఇచ్చేలా వాటిని రూపొందించాలని విష్ణు నిర్ణయించుకున్నారు. సాధారణ రీల్స్ మాదిరిగా కాకుండా, పూర్తి స్థాయి నిర్మాణం, ప్రొఫెషనల్ దర్శకత్వం, ఎఫెక్టివ్ స్టోరీ, నెరేషన్‌తో ఈ మైక్రో డ్రామాల్ని రూపొందించనున్నారట.
ఈ కొత్త వెంచర్ భారతీయ వినోదంలో గేమ్‌ఛేంజింగ్‌గా మారుతుందని అంతా అనుకుంటున్నారు. ఈ పరిణామం గురించి తెలిసిన పరిశ్రమ వర్గాలు.. ఈ ఏడాది 'కన్నప్ప'తో అత్యంత చర్చనీయాంశంగా విష్ణు నిలిచారు. తరువాతి తరం కథలను ఎలా చెబుతుంది? అసలు ఎలాంటి కథలు తెరపైకి వస్తాయి? అని చర్చించుకునే స్థాయికి చేరుకున్నారు. యాక్టర్‌గా, ప్రొడ్యూసర్‌గా విష్ణు అందరిని మెస్మరైజ్ చేశారు. ఇక ఈ మైక్రో డ్రామాలతో మరిన్ని అద్భుతాలు సృష్టిస్తారు అని అనుకుంటున్నాయి. ఇవే కాకుండా మరి కొన్ని భారీ బడ్జెట్ చిత్రాల్ని కూడా విష్ణు పట్టాలెక్కిస్తున్నారని సమాచారం.

## 'మిస్టర్ రోమియో' టీజర్ లాంచ్



**శ్రీ లక్ష్మీ ఆర్ట్స్,** మీడియా 9 క్రియేషన్స్ బ్యానర్‌పై నేతి శ్యామ్ సుందర్ నిర్మాతగా మనోజ్ కుమార్ కటోకర్ దర్శకత్వం వహించిన మ్యూజికల్ ఫిలిం మిస్టర్ రోమియో. ఏ రీల్ లైఫ్ స్టోరీ అనే ట్యాగ్ లైన్‌తో రూపొందించారు. గురుచరణ్ నేతి, జుహీ భట్, అమిషి రాఘవ్ హీరో హీరోయిన్స్‌గా నటించారు. ఎస్ కే ఖాదర్, నవనీత్ బన్సాలి, కుల్దీప్ రాజ్ పురోహిత్ ముఖ్య పాత్రల్లో నటించారు. చైతన్య గరికిన స్క్రీన్ ప్లే, డైలాగ్స్ అందించారు. ప్రజ్వల్ క్రిష్ సంగీతం అందించారు. ఈ మూవీ టీజర్ రిలీజ్ చేసిన హీరోయిన్ శ్రియా శరణ్ టీమ్‌కు బెస్ట్ విషెస్ చెప్పారు.
ఈ సందర్భంగా నిర్వహించిన టీజర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో గురు చరణ్ నేతి మాట్లాడుతూ.. "ఇదొక క్యూట్ లవ్ స్టోరీ. మనోజ్ కుమార్ ఈ చిత్రాన్ని అద్భుతంగా రూపొందిస్తున్నారు. యువతను ఆకట్టుకునే అన్ని ఎలిమెంట్స్ ఇందులో ఉంటాయి. ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డాం. ప్యాషనేట్ టీం తో చేసిన ఈ ఫిలిం అందరికీ నచ్చేలా ఉంటుంది. మమ్మల్ని బ్లెస్ చేయడానికి వచ్చిన శ్రియ గారికి, కరుణ కుమార్ గారికి ధన్యవాదాలు" అని చెప్పారు.దర్శకుడు మనోజ్ కుమార్ మాట్లాడుతూ.."ఇది చిన్న సినిమా అయినా విజువల్ గా మాత్రం పెద్ద సినిమా చూసిన అనుభవం కలుగుతుంది. సినిమా మొత్తం ఆల్మోస్ట్ పూర్తయిపోయింది. ప్రస్తుతం ఆర్ఆర్ వర్క్ జరుగుతుంది. మరో నెలలో రిలీజ్ కు ప్లాన్ చేస్తున్నాం. గురుచరణ్‌ను సినిమాల్లో లాంచ్ చేయడానికి ముందుగా ఇలాంటి మ్యూజికల్ ఫిలిద్వారా ప్రేక్షకులకు పరిచయం చేయాలని అనుకున్నాం. వారి తండ్రి శ్యామ్ సుందర్ గారు చాలా సపోర్ట్ చేశారు. గురు చరణ్ చాలా ఎనర్జిటిక్ గా నటించాడు. తన పర్ఫార్మెన్స్ అందరూ మెచ్చేలా ఉంటుంది. తను తప్పకుండా పెద్ద హీరో అవుతాడు. తనలో టాలెంట్ చాలా ఉంది. అందరూ ఎంకరేజ్ చేయాలని కోరుకుంటున్నా. విజువల్ గా మేం ఊహించిన దానికంటే డబుల్ రిజల్ట్‌ను అందించాడు సినిమాటోగ్రాఫర్ చందు. తను భవిష్యత్తులో బెస్ట్ టెక్నీషియన్‌గా ఎదుగుతాడు" అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దర్శకుడు కరుణకుమార్ మాట్లాడుతూ.. "సినిమాల్లో చిన్నది పెద్దది అని తేడా ఉండదు. అది క్రియేట్ చేసే వండర్స్‌ను బట్టి అది లెక్కలోకి వస్తుంది. మనోజ్ గారితో నాకు ఎప్పటినుంచో పరిచయం ఉంది. యంగ్ జనరేషన్‌కి నచ్చేలా ఈ ఫిలింను రూపొందించారు.ఒక ఫ్యాషన్ ఫోటోగ్రాఫర్‌గా ఆయనకున్న అనుభవాన్ని ఈ చిత్రం ద్వారా చూపించారు. ఈ సినిమా చాలా బాగుండటమే కాదు కొత్త ఒరవడిని సృష్టించబోతుంది. గురు చరణ్‌కి మొదటి సినిమా అయినా చాలా బాగా నటించారు. తను భవిష్యత్తులో మరింత పెద్ద హీరో అవుతాడని ఆశిస్తున్నా'అని అన్నారు. శ్రియా శరణ్ మాట్లాడుతూ.."టీజర్ చాలా బాగుంది. మూవీ కూడా బ్యూటిఫుల్‌గా ఉంటుంది. గురు చరణ్ అద్భుతంగా నటించారు. తనలో మంచి నటుడు ఉన్నాడు. టీజర్‌లో కార్తీక్ గా కనిపించిన చరణ్ నటన బాగుంది. 'నాకు రియల్ లవ్ కావాలి. రీల్స్ లవ్ కాదు' అని చరణ్ చెప్పే డైలాగ్ అందర్నీ ఆకట్టుకుంటుంది. హీరోగా తను మరిన్ని సినిమాలు తీయాలని కోరుతూ ఆల్ ది బెస్ట్. డైరెక్టర్ మనోజ్‌తో ఎప్పుడు మాట్లాడిన సినిమాలు, కథలుగురించే చెబుతారు. ఇప్పుడు ఒక బ్యూటిఫుల్ లవ్ స్టోరీని తీశారు. ఈ కథ యూత్ ని మెస్మరైజ్ చేసేలా ఉంటుంది. యంగ్ టీమ్ అంతా కలిసి చేసిన ఈ మూవీ అందరికీ నచ్చుతుంది. ఇందులో పార్ట్‌అయిన ప్రతిఒక్కరికి ఈ చిత్రం విజయం సాధించి అందరికీ మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటూ ఆల్ ద బెస్ట్' అని చెప్పారు.

## 'ఆంధ్రా కింగ్ తాలూకా' నవంబర్ 28న వరల్డ్‌వైడ్ రిలీజ్

**ఎనర్జిటిక్ స్టార్** రామ్ పోతినేని యూనిక్ ఎంటర్‌టైనర్ 'ఆంధ్రా కింగ్ తాలూకా'. మహేష్ బాబు పి దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రం ఇప్పటికే అద్భుతమైన టైటిల్ గ్లింప్స్, బ్లాక్‌బస్టర్ ఫస్ట్ సింగిల్‌తో స్ట్రాంగ్ బజ్ క్రియేట్ చేసింది. రామ్‌ను డైహార్డ్ సినిమా బఫ్‌గా ప్రజెంట్ చేసిన టైటిల్ టీజర్ ప్రేక్షకులను ఆకట్టుకుని భారీ అంచనాలను సృష్టించింది. వివేక్ మెర్విన్ స్వరపరిచిన 'నువ్వుంటే చాలే' అనిరుధ్ రవిచందర్ పాడగా, రామ్ పోతినేని స్వయంగా రాసిన లిరిక్స్ వైరల్‌గా మారి అందరిని ఆకట్టుకుంది. ఇప్పుడు, మేకర్స్ ఈ సినిమా థియేటర్ రిలీజ్ డేట్ ని అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. 'ఆంధ్రా కింగ్ తాలూకా' నవంబర్ 28న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కానుంది. ఇది సినిమా విడుదలకు సరైన డేట్. రిలీజ్ డేట్ పోస్టర్‌లో రామ్ స్టైలిష్ ఎనర్జిటిక్ అవాతర్‌లో కనిపించి థియేటర్లలో ఫెస్టివల్ వైబ్ ని సెట్ చేశారు.
ఈ చిత్రంలో రామ్ సరసన భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటించగా, కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర ప్రముఖ సినీ సూపర్ స్టార్ పాత్రను పోషించారు. రావు రమేష్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, విటివి గణేష్ వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో నటించారు. ఆంధ్ర కింగ్ తాలూకా చిత్రానికి టాప్ టెక్నికల్ టీం పని చేస్తోంది. సిద్ధార్థ నుని సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు, శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్‌గా, అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్‌గా పనిచేస్తున్నారు. రిలీజ్ డేట్ అనౌన్స్ కావడంతో, ఈ ఎంటర్‌టైనర్‌ను ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి నిర్మాతలు ప్రమోషన్స్‌ని ముమ్మరం చేయడానికి సిద్ధంగా ఉన్నారు.



# జర్నలిస్టుల రైల్వే పాసులకు కేంద్రం చర్యలు



ఏలూరు ప్రభాతవార్త : : కోవిడ్ సమయంలో నిలిపివేసిన జర్నలిస్ట్ పాసుల పునరుద్ధరణకు కేంద్రం చర్యలు తీసుకుంటుందని రైల్వేలు, సమాచార, ప్రసారం, ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా జర్నలిస్టులకు రైల్వే పాసుల సౌకర్యం పునరుద్ధరించాలనే అంశంపై ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు రైల్వేలు, సమాచార, ప్రసారం, ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారం లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. భారతీయ రైల్వేలు సమాజంలోని అన్ని వర్గాలకు సరసమైన సేవలను అందించడానికి కృషి చేస్తుందని, 2023-24 సంవత్సరంలో ప్రయాణికుల టిక్కెట్లపై రూ. 60,466 కోట్ల రాయితీ అందించామని, రైల్వేలో ప్రయాణించే ప్రతి ఒక్కరికీ సగటున 45% రాయితీకి సమానం అని, రూ. 100 ఖర్చవుతున్న సేవను కేవలం రూ. 55కే ప్రయాణికులకు అందిస్తున్నట్లు కేంద్రమంత్రి తెలిపారు. ఈ రాయితీతో పాటు, 4 వర్గాల దివ్యాంగులకు, 11 వర్గాల రోగులకు, 8 వర్గాల విద్యార్థులకు ప్రత్యేక రాయితీలు కొనసాగుతున్నాయని, జర్నలిస్టుల రైల్వే పాస్ సౌకర్యం నిలిపివేతపై పలు సంఘాలు, వ్యక్తుల నుంచి ప్రతిపాదనలు, విజ్ఞప్తులు రైల్వేలకు చేరుతున్నాయని, ఫిర్యాదులు, సూచనలను పరిశీలించి సాధ్యమైన చర్యలు తీసుకుంటామని కేంద్ర మంత్రి బదులిచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ కోవిడ్-19 మహమ్మారి సమయంలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులకు రైల్వే పాస్ సౌకర్యం పునరుద్ధరించాలన్న డిమాండ్ న్యాయసమ్మతమైందని, జర్నలిస్టులు ప్రజలకు సమయానుకూలంగా, పారదర్శకంగా సమాచారం చేరవేయడంలో విశేష పాత్ర పోషిస్తున్నారని, ఈ అంశంపై తాను లోక్‌సభలో ప్రశ్నించి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, త్వరలోనే సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు

# జిల్లాలో ఎరువుల కొరత లేదు - కలెక్టర్ వెట్రి సెల్వి



ఏలూరు, ఆగష్టు, 22 ప్రభాతవార్త : జిల్లాలో సరిపడా ఎరువుల నిల్వలు ఉన్నాయని, ఎటువంటి కొరత లేదని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడికి తెలియజేసారు. రాష్ట్రంలో ఎరువుల సరఫరా పై అన్ని జిల్లాల కలెక్టర్లతో మంగళవారం సెక్రటేరియట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రి అచ్చెన్నాయుడు సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎరువులకు ఎటువంటి కొరతా లేదన్నారు. సాగుకు సరిపడా ఎరువులను అన్ని జిల్లాల్లోనూ రైతులకు అందుబాటులో ఉంచామన్నారు. రైతులందరికీ ఎరువులు సరఫరా అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో ఎరువుల కృత్రిమ సృష్టించే వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. వ్యవసాయేతర అవసరాలకు యూరియా వినియోగాన్ని అరికట్టడానికి తగు చర్యలు తీసుకోవాలని, మోతాదుకు మించి ఎరువుల వినియోగం జరగకుండా వ్యవసాయ శాఖ సిబ్బంది పర్యవేక్షించాలన్నారు. ఎరువుల అక్రమ రవాణాను నివారించుటకు అంతర జిల్లా మరియు అంతర రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద కఠినమైన నిఘా ఏర్పాటు చేయాలని, అటువంటి చర్యలకు పాల్పడే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలనీ మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుత వ్యవసాయ సీజన్ కు అవసరమైన ఎరువులు, డిఏపి నిల్వలు ఉన్నాయని, ఎటువంటి కొరతా లేదని, ఈ విషయాన్నీ గ్రామా స్థాయిలోని వ్యవసాయాధికారులు రైతులకు తెలియజేస్తున్నారన్నారు. . జిల్లాలో ఎరువుల దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, అక్రమంగా నిల్వ ఉంచేవారిపై కేసులు నమోదు చేస్తున్నామని, అంతేకాక ఎవరైనా డీలర్లు ఎరువులను బ్లాక్ మార్కెటింగ్ చేసినా, అధిక ధరలకు అమ్మినా వారిపై కేసులు నమోదు చేస్తున్నామని మంత్రికి తెలియజేసారు.

# సహకార సంఘాల ద్వారానే రైతులకు మేలు

## - చేతి వృత్తుల వారికి రుణాలు ఇవ్వండి - మంత్రి పార్థసారథి




చాట్రాయి, ఆగస్టు 22, ప్రభాతవార్త : రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని లక్ష్యంతో సహకార బ్యాంకులు పనిచేస్తున్నాయని అందువల్ల ప్రతి రైతు సహకార బ్యాంకులలో ఖాతాలు ప్రారంభించి లావాదేవీలు నిర్వహించాలని రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మాత్యులు కొలుసు పార్థసారథి అన్నారు. మండల కేంద్రమైన చాట్రాయిలో 92 లక్షలతో నిర్మించిన కేడీసీసీ బ్యాంకు నూతన భవన సముదాయాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. గతంలో ధాన్యం అమ్ముకోవాలంటే రైతులు నానావస్తులు పడ్డారని ప్రభుత్వం కొనుగోలు చేసిన రైతుల చేతికి డబ్బులు రాని పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. గత ప్రభుత్వం రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేసి పైకం చెల్లించకుంటే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చెల్లించిన విషయాన్ని రైతులు గమనిస్తున్నారని చెప్పారు. ఏడాది రైతుల వద్దా ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే 13,500 కోట్లు చెల్లించామని కేవలం 600 కోట్లు ఆలస్యమైతే ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేశాయని చెప్పారు. ఆసములు కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాబార్డ్ నుండి రుణం తీసుకొని పది రోజుల్లో చెల్లించారని చెప్పారు. ఇటీవల కోకో రైతులకు ఇబ్బంది ఏర్పడితే తక్షణమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడుతో పాటు తనను కూడా రైతులు వద్దకు పంపి సమస్య పరిష్కరించారని చెప్పారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం గత ప్రభుత్వ అసమర్థత వల్లే నిర్మాణం జరగలేదని రెండు లక్షల ఎకరాలకు మేలు చేసే ఈ పథకాన్ని ఈ ప్రభుత్వం పూర్తి చేయడానికి కట్టుబడి ఉందని ఆయన ప్రకటించారు. రైతులకు ఎటువంటి సమస్య వచ్చినా తక్షణమే పరిష్కారం చేసేందుకు ముఖ్యమంత్రి చొరవ తీసుకుంటున్నారని పాలన చేతకాని వైసీపీ ముఖ్యమంత్రి పనికిరాని విమర్శలు చేస్తున్నారని ఆయన దుయ్యపట్టారు. రైతులకు ప్రజలకు సంక్షేమం అభివృద్ధి పాలన జరుగుతోందని ఓర్వలేక తన పత్రికలో అమరావతి మునిగిపోయింది అంటూ తప్పుడు రాతలు రాస్తున్నారని ఆయన ఘాటుగా విమర్శించారు. బటన్ నొక్కడం తప్ప పాలన చేతకాని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇప్పటికైనా మంచి పాలన అందిస్తున్న ప్రభుత్వాన్ని చూసి నేర్చుకోవాలని హితవు పలికారు.



# శాంతించిన గోదావరి

- మొదటి, రెండో ప్రమాద హెచ్చరికలు ఉపసంహరణ
- పునరావాస కాలనీలలోనే నిర్వాసితులు
- రహదారులను వీడని వరద





వేలేరుపాడు, ఆగస్టు 22, ప్రభాత వార్త : బుధవారం వరకు హడలెత్తించిన గోదావరి గురువారం నాటికి శాంతించింది. బుధవారం మూడవ ప్రమాద హెచ్చరిక కు చేరువలో 51.90అడుగులుగా వచ్చిన వరద ఒక్కసారిగా రాత్రి సమయంలో తగ్గుముఖం పట్టింది. గురువారం సాయంత్రానికి 43 అడుగులకు చేరుకోగా ఇప్పటివరకు భయాందోళనలో ఉన్నా ప్రజలు కొంత ఊపిరి పీల్చుకున్నారని చెప్పవచ్చు. ఉరుకులు పరుగులుగా పనులు చేస్తున్న అధికారులు గోదావరిలాగే శాంతించారు. గురువారం ముంపు మండలాల నిర్వాసితులకు అధికారులు నిత్యవసర సరుకులు, బియ్యం, మస్కిటో కాయిన్స్, కొవ్వొత్తులు ప్రజలకు అందజేశారు. ఐటీడీఏ పీవో రాములు నాయక్ నిత్యవసర వస్తువులు ప్రజలకు అందే విధంగా చొరవ తీసుకున్నారు. గోదావరి శాంతించినప్పటికీ మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగుతూనే ఉంది. రహదారులు జరదిర్బంధంలోనే ఉండేసరికి నిర్వాసితులు సొంత ఊర్లకు చేరుకోలేక పునరావాస కాలనీలలోనే తలదాచుకుంటున్నారు. వైద్యాధికారులు ఎప్పటికప్పుడు క్యాంపులు ఏర్పాటు చేస్తూన్నారు. గోదావరి శాంతించి ప్రజలకు కొంత ఉపశమనం కలిగించిందని చెప్పవచ్చు, తెల్లవారేసరికి మొదటి ప్రమాద హెచ్చరికను వీడి చాలా వరకు గోదావరి వరద తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని అధికారులు వెల్లడిస్తున్నారు.

# కూరగాయల మార్కెట్ లో మాంసం దుకాణాలను తొలగించాలి



జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పట్టణ భారతీయ జనతా పార్టీ విశ్వహిందూ పరిషత్ ల ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక గంగనమ్మ గుడి దగ్గర నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు నాయకులు,కార్యకర్తలు ప్రదర్శన నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని కూరగాయల మార్కెట్ లో గల మాంసం దుకాణాలను తక్షణమే తొలగించాలని పట్టణంలో ఉన్న వివిధ చికెన్, మటన్ దుకాణాలను కూరగాయల మార్కెట్లో ఉన్న మాంసం దుకాణాలన్నిటిని కలిపి ఒకే చోట మాంసం విక్రయ కేంద్రం మార్కెట్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కమిషనర్ కె.వి రమణకు వినతిపత్రం అందించారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా అమృత పథకంలో అక్కమ్మ కోనేరు చెరువు సుందరీకరణ పనులను వేగవంతం చేసి మార్నింగ్ వాకింగ్ ట్రాక్ లైటింగ్ సౌకర్యం కల్పించాలని కోరారు. బిజెపి సీనియర్ నాయకులు మల్లాది సీతారామారావు మాట్లాడుతూ కూరగాయల మార్కెట్లో మిగిలిన కూరగాయలను, వ్యర్థాలను అక్కడే పారబోయటం వల్ల అవి కుళ్లిపోయి దుర్గంధం వ్యాపిస్తోందని ఈ వ్యర్థాలను వారానికి రెండుసార్లు తీసివేసి ట్రాక్టర్ లో దూరంగా వేయించాలన్నారు. అలాగే అర్జుల మురళి మాట్లాడుతూ పట్టణంలో చికెన్, మటన్ దుకాణాలు అధికంగా ఉండడంతో కుక్కలు విపరీతంగా పెరిగి, మనుషులను, పిల్లలను కరుస్తున్నాయని ఆరోపించారు. విశ్వహిందూ పరిషత్ నాయకులు కెవిఆర్ సత్యనారాయణ (రాము) మాట్లాడుతూ వేణుగోపాలస్వామి గుడికి సంబంధించిన షాపింగ్ కాంప్లెక్స్ లో బిరియాని చికెన్ సెంటర్ కు అనుమతి ఇవ్వడం దారుణమని విమర్శించారు. పట్టణ బిజెపి పూర్వపు అధ్యక్షులు కొప్పాక శ్రీనివాసరావు మాట్లాడుతూ మున్సిపాలిటీ లో వసూళ్లు చేస్తున్న ఆశీలు పన్నుల రసీదులు,జీఎస్టీ నెంబర్ గాని అడ్రస్ ఫోన్ నెంబర్ కాంట్రాక్టర్ వివరాలు లేకుండా ఇష్టానుసారం పనులు చేస్తున్నారని ఆరోపించారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పి.వి రామలక్ష్మి కూడా జీవనోపాధి కోసం వ్యాపారం చేస్తున్న 60 సంవత్సరాలు పైబడిన వృద్ధుల నుండి ఆశీలు పన్నులు వసూలు చేయకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి అధ్యక్షులు తాటికొండ సుధాకర్, సొసైటీ డైరెక్టర్ కొంచాడ దుర్గా ప్రసాద్, సునీల్ దత్, సొలస రవి కుమార్, కొనకళ్ళ వెంకటేశ్వర రావు, మార్కెట్ నుండి వ్యాపారస్తులు ఊదర సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# జిల్లాలో ఎరువుల కొరతలేదు:కలెక్టర్ నాగరాణి



భీమవరం ఆగస్టు 22ప్రభాతవార్త : జిల్లాలో ఎరువులకు కొరత లేదని, సరిపడి నంత స్టాకు సిద్దంగా ఉందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. శుక్రవారం రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, డిజిపి, ఇతర ఉన్నతాధికారులు వివిధ జిల్లాల కలెక్టర్లు, జెసిలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ మేరకు మన జిల్లాలోని ఎరువుల పరిస్థితి, పంటల స్థితిగతులను వారికి కలెక్టర్ చదలవాడ నాగరాణి వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ మందాలమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం:



పెనుగొండ ఆగస్టు 22 ప్రభాతవార్త: శ్రావణమాసం ఆఖరి శుక్రవారం సందర్భంగా పెనుగొండ మండలం వడలి గ్రామంలో గ్రామదేవత శ్రీ శ్రీ శ్రీ మందాలమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఘనంగా సామూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు. ఆలయ అర్చకులు దుగ్గిరాల నాగేశ్వర శర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ వ్రతంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని, భక్తిశ్రద్ధలతో అమ్మవారిని ఆరాధించారు. పూజ అనంతరం తీర్థప్రసాదాలను స్వీకరించారు.ఆలయ కమిటీ సభ్యులు అమ్మవారికి నైవేద్యాలను సమర్పించి, భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. వ్రతం విజయవంతంగా జరగడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను కమిటీ సభ్యులు పర్యవేక్షించారు

# వినాయక చవితి కోసం సిద్ధమవుతున్న గణనాథులు

## వేలాది గణపతి విగ్రహాలు :



పెనుగొండ ఆగస్టు 22 ప్రభాతవార్త: దేశవ్యాప్తంగా జరగబోయే వినాయక చవితి పండుగ సందర్భంగా పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండ పట్టణంలో వేలాది గణనాథ విగ్రహాలు సిద్ధమవుతున్నాయి.స్థానిక కళాకారులు కుడిపూడి సత్యనారాయణ (చిన్న) మరియు వేంద్ర చిన్న నరసింహమూర్తి & సన్స్ ఆధ్వర్యంలో, పెనుగొండలోని వేంద్ర వారి వీధిలో అనేక వర్క్షాపులు ఏర్పాటు చేసి విగ్రహాల తయారీ కొనసాగిస్తున్నారు. ఇక్కడ తయారైన విగ్రహాలను తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని వివిధ గ్రామాలకు పంపించనున్నారు. సాధారణ వినాయక విగ్రహాలతో పాటు వివిధ రూపాల్లోనూ, గోల్డ్ కలర్‌తోనూ ప్రత్యేక విగ్రహాలను కూడా కళాకారులు తయారు చేశారు.

# భాష్యం ఒలంపస్-ద స్పోర్ట్స్ సాగా

## 2025-26 గ్రాండ్ లోగో లాంచ్



పెనుగొండ ఆగస్టు 22 ప్రభాతవార్త: ఘనంగా జరిగిన భాష్యం ఒలంపస్ ది స్పోర్ట్స్ సాగా 2025-26 లోగో గ్రాండ్ లాంచ్ పెనుగొండ స్థానిక కంబాల వారి వీధిలో గల భాష్యం పాఠశాలలో శుక్రవారం నాడు భాష్యం విద్యాసంస్థల భాష్యం ఒలంపస్-ద స్పోర్ట్స్ సాగా 2025-26 గ్రాండ్ లోగో లాంచ్ లో భాగంగా ముఖ్యఅతిథులుగా నేషనల్ బాస్కెట్ బాల్ ప్లేయర్ మరియు యూనివర్సిటీ స్పోర్ట్స్ ఛాంపియన్, రిటైర్డ్ హెచ్ఎం గౌరవనీయులు చిర్ల. చిన్న సూర్యనారాయణ రెడ్డి బిఎస్సి.ఎమ్.పి.ఎడ్,పెనుగొండ ఎస్సై కొప్పిశెట్టి గంగాధరం ముఖ్య అతిథులుగా పాల్గొని లోగోను ఆవిష్కరించారని, విద్యార్థులు అంతా అథ్లెటిక్స్, ఇండోర్ అండ్ అవుట్ డోర్ ఆటల ప్రదర్శనతో చూపరులను అలరించారని, భాష్యం పాఠశాల ప్రిన్సిపల్ ఎన్ వి అప్పారావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇస్తూ,తద్వారా వారిని అన్ని రంగాలలో ముందుంచాలనే ఉద్దేశంతో ఈ పోటీలను ప్రారంభించామని, జాతీయ క్రీడా దినోత్సవం ఆగస్ట్ 29 ఈనెల 29న పాఠశాల స్థాయిలో ఈ పోటీలు నిర్వహించబడతాయని తర్వాత జోనల్ స్థాయిలో, ఫైనల్ గా సెంట్రల్ లెవెల్ లో మూడు స్థాయిలలో పోటీలు నిర్వహించబడతాయని తెలిపారు.

# మిత్రుడి కుటుంబం ఆదుకొన్న సూర్య విద్యార్థులు



ప్రభాతవార్త... నర్సాపురం : నరసాపురం సూర్య విద్యాసంస్థల్లో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి గట్టెం ముక్తేశ్వరరావు వేములదీవి ప్రాంతంలో చిన్నలంక నందు నీటి ప్రమాదంతో మరణించడం జరిగింది.ఈ గణేష్ ముక్తేశ్వరావుకు తండ్రి కృష్ణా రావు లేరు.తల్లి చిన్నాగా సమోసా వ్యాపారంతో కుటుంబ పోషణ చేసుకుంటుంది.కళాశాల విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకులు, మేనేజ్మెంట్ వారు గణేష్ ముక్తేశ్వరకు గుర్తుగా వారి కుటుంబ సభ్యులకు ఆసరాగా నిలిచి సుమారు 70000/- రూపాయలను సేకరించి ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ గారు చేతుల మీదుగా తల్లి కుమారి కి అందజేయడం జరిగింది.విద్యార్థులలో ఇటువంటి సేవా కార్యక్రమం ఉండడం ఎంతో అభినందన విషయం అని నాయకర్ గారు అన్నారు. గణేష్ ముక్తేశ్వరరావు కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేసారు.సూర్య విద్యాసంస్థల కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ బ్రహ్మాజీ గారు మాట్లాడుతూ కళాశాల స్థాయి నుండి సేవా కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొనడం తోటి వారికి సహాయ పడాలని ఆలోచనతో ముందుకెళ్ళడం విద్యార్థి దశలోనే అలవర్చుకోవడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు జనసైనికులు వీర మహిళలు అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

# ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన సబ్ కలెక్టర్



చింతలపూడి.. ప్రభాత వార్త: నూజివీడు సబ్ కలెక్టర్ బి. వినూత్న ఐఏఎస్ లింగపాలెం మండలంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డ్ రూమ్ తనిఖీ చేయడానికి వెళ్ళగా, తాళాలు లేని పరిస్థితి వెలుగుచూసింది. సబ్ కలెక్టర్ వస్తున్నారని ముందే తెలిసినా, ఎంపీడీవో సెలవు పెట్టడం, అలాగే డిప్యూటీ ఎంపీడీవో, ఏవో సమాధానంగా "రికార్డు రూమ్ తాళాలు లేవు" అని చెప్పడం పై సబ్ కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఒక ఐఏఎస్ అధికారి ఆకస్మిక తనిఖీకి వచ్చిన సందర్భంలోనే రికార్డ్ రూమ్ తాళాలు ఇవ్వలేని పరిస్థితి, సంబంధిత అధికారుల నిర్లక్ష్యాన్ని బహిర్గతం చేస్తోంది. సబ్ కలెక్టర్ ఆగ్రహానికి గురైన ఈ ఘటనపై ఎంపీడీవో, ఏవో, డిప్యూటీ ఎంపీడీవో పై ఎటువంటి చర్యలు తీసుకుంటారో చూడాలి.

# నాటు సారాయి స్థావరాలపై ఎక్సైజ్ పోలీసులు దాడి



చింతలపూడి.. ప్రభాత వార్త : చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని చింతలపూడి ఎక్సైజ్ అధికారులు మరియు సిబ్బంది కలిసి టి . నర్సాపురం మండలం బంధంచెర్ల గ్రామము లో ఎక్సైజ్ నేరములు కొరకు దాడులు నిర్వహించగా , నట్టా కల్యాణ్ అను వ్యక్తి కి సంబంధించిన (50) లీటర్ల పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేసి అతని వద్ద నుండి ఒక లీటర్ నాటు సారాయి స్వాధీన పరచుకొని , అతనిని అదుపులోకి తీసుకొని , కేసు నమోదుచేయడమైనది!అలాగే ఈ రోజు టి.నర్సాపురం మండలం బంధంచెర్ల గ్రామంలో పాత నాటు సారాయి కేసులలో నిందితుడు గా ఉన్న కాసగాని రమేష్ అను వ్యక్తి ను టి.నర్సాపురం తహశీల్దార్ మండల ఎక్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ వారి ఎదుట 129 బి ఎన్ ఎస్ ఎస్ చట్టం ప్రకారం హాజరు పరచగా ,మేజిస్ట్రేట్ వారు బైండ్ ఓవర్ బాండ్ ను విధించడమైనది ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ ఎస్.ఐ. అబ్దుల్ ఖలీల్ , జె.జగ్గారావు మరియు సిబ్బంది పాల్గొన్నారని సి.ఐ.పి.అశోక్ తెలిపినారు!

# మహిళల ప్రపంచకప్ టీమ్ ఖరారు




## అమన్‌జోత్ ఎంట్రీ
## షెఫాలీకి దక్కని చోటు

**న్యూఢిల్లీ:** ఈ ఏడాది జరగనున్న మహిళల ప్రపంచకప్ కోసం టీమ్‌ఇండియా సభ్యుల పేర్లను భారత క్రికెట్ నియంత్రణ మండలి (బిసిసిఐ) ప్రకటించింది. స్వదేశంలో జరగనున్న ఈ టోర్నీకి 15 మంది సభ్యులతో కూడిన జట్టును కూర్పు చేసింది. ఈ జట్టుకు హార్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్ కాగా స్మృతి మంధాన వైస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తారు. అయితే ఈ టీమ్‌లో లేడీ సెహ్వాగ్, స్టార్ ఓపెనర్ షెఫాలి వర్మకు షాక్ తగిలింది. వన్డే ప్రపంచకప్ సహా ఆస్ట్రేలియా సిరీస్‌కు సైతం ఎంపిక కాలేదు. ఇటీవల ముగిసిన ఆస్ట్రేలియా పర్యటనలో షఫాలీ ఇండియా జట్టులో భాగమైంది. కానీ ఆమె ఆడిన గత మూడు వన్డే మ్యాచ్‌లతో సహా ఆరు వైట్‌బాల్ మ్యాచ్‌లలో పెద్దగా ఆకట్టుకోలేకపోయింది. దీంతో షఫాలీ వర్మను పక్కన పెట్టనట్లు తెలుస్తోంది. ఇటీవలి కాలంలో సత్తా చాటిన ప్రతీక రావల్పై సెలక్టర్లు నమ్మకముంచారు. పేసర్ రేణుక సింగ్ జట్టులో పునరాగమనం చేసింది. మరో పేసర్ క్రాంతి గౌడ్ జట్టులో స్థానం సంపాదించింది. టీమ్ విషయాని కొస్తే అంచనాలకు తగ్గట్టుగానే జట్టు కూర్పు జరిగినట్లు తెలుస్తోంది.

ఆల్ రౌండర్ అమన్‌జోత్ కౌర్ ప్రస్తుతం గాయపడి బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో కోలుకుంటోంది. ఆస్ట్రేలియాతో జరిగే వన్డే సిరీస్‌కు ఆమెను ఎంపిక చేయలేదు. వరల్డ్ కప్ కోసం ఆమె ఫిట్‌గా అవుతుందని భావిస్తున్నట్లు కెప్టెన్ హార్మన్ ప్రీత్ సింగ్ చెబుతోంది.

ఇక ప్రపంచ కప్‌తో పాటు, ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్ కోసం భారత మహిళా జట్టును కూడా బిసిసిఐ ప్రకటించింది. అయితే ప్రపంచకప్ జట్టుతో పోలిస్తే ఆస్ట్రేలియా సిరీస్‌లో జట్టులో ఒకేఒక్క మార్పు జరిగింది.

సయాలి సత్ఘారే ఈ సిరీస్‌కోసం జట్టులో చేర్చారు. మహిళల ప్రపంచ కప్ కోసం ఎంపిక చేసిన టీమ్‌ఇండియా జట్టులో హార్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), ప్రతికా రావల్, హార్లీన్ డియోల్, దీప్తి శర్మ, జెమిమా రోడ్రిగ్స్, రేణుకా సింగ్ ఠాకూర్, అరుంధతి రెడ్డి, రిచా ఘోష్ (వికెట్ కీపర్), క్రాంతి గౌడ్, అమన్‌జోత్ కౌర్, రాధా యాదవ్, శ్రీ చరణి, యాస్తిక భాటియా (వికెట్ కీపర్), స్నేహ్ రాణా. రిజర్వ్ ప్లేయర్స్‌గా తేజల్ హసబ్నిస్, ప్రేమా రావల్, ప్రియా మిశ్రా, ఉమా చెత్రీ, మిన్ను మణి, సయాలి సత్ఘారేను ఎంపిక చేశారు.



## ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో..
## ఎలావెనిల్‌కు స్వర్ణం

**న్యూఢిల్లీ:** 16వ ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ పోటీలో భారత ఒలింపియన్ ఎలావెనిల్ వలరివన్ తన అద్భుతమైన ఫామ్‌ను కొనసాగించింది. కజికిస్తాన్‌లో శుక్రవారం జరిగిన ఈ ఛాంపియన్‌షిప్ పోటీల్లో వలరివన్ స్వర్ణం సాధించి జాతీయ రికార్డు సృష్టించింది. జకార్తాలో జరిగిన 2024 ఆసియా ఛాంపియన్‌షిప్‌లో రజత పతకం సాధించిన తర్వాత, ఈ తాజా విజయం ఆమె కాంటినెంటల్ ఈవెంట్‌లో వరుసగా రెండవ వ్యక్తిగత పతకాన్నిసాధించింది. తమిళనాడుకు చెందిన 26 ఏళ్ల ఈ అమ్మాయి ఫైనల్లో అద్భుతమైన సంయమనాన్ని ప్రదర్శించింది, 253.6 పాయింట్లతో అద్భుతమైన స్కోరుతో అగ్రస్థానాన్ని దక్కించుకుంది. ఈ అద్భుతమైన స్కోరు కొత్త జాతీయ రికార్డును నెలకొల్పింది. ఆమెతో పాటు చైనాకు చెందిన పెంగ్ జిన్లు రజత పతకం, దక్షి ణ కొరియాకు చెందిన క్వాన్ యున్‌జి కాంస్య పతకాన్ని గెలుచుకున్నారు. ఇక ఈ పోటీలో ఉన్న మరో భారతీయురాలు మెహులి ఘోష్ ఎనిమిది షూటర్ల ఫైనల్లో 208.9 స్కోరుతో నాల్గవ స్థానంలో నిలిచింది. ఆమె మొదట 10వ స్థానంలో నిలిచింది. కానీ ఇద్దరు ఉన్నత స్థానంలో ఉన్న భారతీయ షూటర్లు, ఆర్య బోర్సే, సోనమ్ మస్కర్ ర్యాంకింగ్ పాయింట్ల కోసం మాత్రమే పోటీ పడుతున్నందున పక్కకు తప్పుకోవడంతో ఫైనల్‌కు చేరుకుంది. ఎలావెనిల్, మెహులి ఘోష్ మరియు నాయుడు అనన్య త్రయం టీమ్ ఈవెంట్‌లో 1891.0 స్కోరుతో కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది.

## మహిళల అనధికారిక టెస్ట్‌లో..
## భారత్ ముందంజ
### 141 రన్స్ వెనుకబడిన ఆస్ట్రేలియా

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియా మహిళల జట్టుతో జరుగుతున్న ఏకైక అనధికారిక టెస్ట్ మ్యాచ్‌లో భారత్ తొలి ఇన్నింగ్స్‌లో గౌరవప్రదమైన స్కోర్ చేసింది. టాపార్డర్ విఫలమైనా, లోయర్ ఆర్డర్ బ్యాటర్లు అద్భుతంగా పోరాడటంతో 300కు ఒక్క పరుగు తక్కు వద్ద ఆలౌట్ అయింది. బ్రిస్బేన్‌లో శుక్రవారం రెండో రోజు ఆట ముగిసే సమయానికి ఆస్ట్రేలియా 5 వికెట్లనష్టానికి 158 పరుగులకే పరిమితమైంది. వర్షం కారణంగా తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఐదు వికెట్లకు 72 పరుగులకు పరిమితమైన భారత్ కష్టాల్లో పడింది. కానీ ఓవర్ నైట్ 26 పరుగులతో ఉన్న బిస్ట్, మొదట రాధా యాదవ్ (33)తో 6 వికెట్‌కు 64 పరుగుల భాగస్వామ్యాన్ని పంచుకుంది. తర్వాత మిన్ను మణి (28)తో కలిసి 75 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి భారత్‌ను ఇబ్బందుల నుండి గట్టెక్కించింది. భారత ఇన్నింగ్స్ 63వ ఓవర్లో మీడియం పేసర్ మైట్లాన్ బ్రౌన్ ఆమెను క్లీన్ అవుట్ చేసి మణిని కూడా ఔట్ చేసింది. కానీ జోషిత, టైటాస్ సాధు (23) 9వ వికెట్‌కు 75 పరుగుల విలువైన భాగస్వామ్యాన్ని పంచుకున్నారు, తద్వారా భారత్ 300 పరుగులమార్కును చేరుకుంది. జోషిత ఆఫ్‌స్పిన్నర్ లిల్లీ మిల్స్ బౌలింగ్‌లో బౌల్డ్ అయింది. ఆస్ట్రేలియా తరఫున మీడియం పేసర్లు జార్జియా ప్రెస్ట్‌విడ్జ్ (3/37) మరియు బ్రౌన్ (3/65) తమ మధ్య 6 వికెట్లు పంచుకున్నారు. ఇక ఆస్ట్రేలియా 43 ఓవర్లలో 5 వికెట్లకు 158 పరుగులు చేసి కష్టాల్లో పడింది. ఇండియా తరఫున మీడియం పేసర్ సైమా ఠాకూర్ (2/21), ఎడమచేతి వాటం స్పిన్నర్ రాధా (2/40) చెరో 2 వికెట్లు పడగొట్టగా, ఆస్ట్రేలియా బ్యాట్స్‌మన్‌గా సాధు (1/27) రాణించింది. కెప్టెన్ తహిలా విల్సన్ 49పరుగులు చేయగా, రాచెల్ ట్రెనామన్ (21)తో కలిసి ఓపెనింగ్ భాగస్వామ్యానికి 46 పరుగులు జోడించింది. స్టంప్స్ వద్ద, వికెట్ కీపర్ నికోల్ ఫాల్టమ్ (30 నాటౌట్), సియానా జింజర్ (24 నాటౌట్) క్రీజులో ఉన్నారు. ఇంకా రెండు రోజుల ఆట మిగిలి ఉండగానే ఆస్ట్రేలియా భారత్ కంటే 141 పరుగులు వెనుకబడి ఉంది.

## విన్‌స్టన్ సేలం ఓపెన్‌లో..
## రోహన్ బోపన్న జోడీ ఓటమి



**న్యూఢిల్లీ:** విన్‌స్టన్‌సేలం ఓపెన్-2025, పురుషుల డబుల్స్ క్వార్టర్స్‌లో యుకీ భాంబ్రీ-మైఖేల్ వీనస్ జంట రోహన్ బోపన్న-రొమైన్ ఆర్నియోడో ద్వయాన్ని ఓడించింది. అమెరికాలోని నార్త్ కరోలినాలో జరిగిన ఎటిపి 250 టోర్నమెంట్, 25వ విన్సన్‌సేలం ఓపెన్‌లో భారత స్టార్ ఆటగాడు యుకీ భాంబ్రీ మరియు అతని భాగస్వామి న్యూజిలాండ్‌కు చెందిన మైఖేల్ వీనస్ సెమీఫైనల్లోకి ప్రవేశించారు. 1 గంటా 22 నిమిషాల పాటు జరిగిన ఈ పోరులో ఈ జంట ఇండోమోనెగాస్క్ జంట రోహన్ బోపన్న మరియు రొమైన్ ఆర్నియోడోపై వరుస సెట్లలో (76(2), 6 3) విజయం సాధించింది. వరుసగా మూడు టోర్నమెంట్లలో తొలి రౌండ్‌లోనే ఓడిపోయిన రెండో సీడ్ ఇండోన్యూజిలాండ్ జోడీకి ఇది ఈ ఏడాది తొలి సెమీఫైనల్ అవుతుంది. క్వార్టర్ ఫైనల్స్‌లో, రెండు జంటలు తమ సర్వీస్‌లను నిలబెట్టుకోవడంలో సవాళ్లను ఎదుర్కొంటూ తీవ్రంగా పోరాడారు. మొదటి సెట్‌లో ప్రతి ఒక్కరూ రెండు బ్రేక్‌లు ఇవ్వడంతో, టైబ్రేకర్‌కు దారితీసింది, అక్కడ రోహన్, రొమైన్ 2-7 తేడాతో ఓడిపోయారు. ఇండోకివీ ద్వయం రెండవ సెట్ ప్రారంభంలో ఇబ్బంది పడింది, మొదటి గేమ్‌లో బ్రేక్ కోల్పోయింది, కానీ అద్భుతంగా పుంజుకుంది, తరువాతి గేమ్‌లలో రెండు బ్రేక్‌లు సాధించి వరుస సెట్లలో మ్యాచ్‌ను కైవసం చేసుకుంది.

## మహిళల ఛాంపియన్‌షిప్‌లో
## భారత్ విజయం
### బంగ్లాదేశ్ 2-0 తేడాతో ఓటమి


**న్యూఢిల్లీ:** మహిళల ఛాంపియన్‌షిప్-2025 టోర్నమెంట్‌లో బంగ్లాదేశ్‌తో జరిగిన పోరులో భారత్ జట్టు విజయం సాధించింది. శుక్రవారం థింపులోని చాంగ్లిమితాంగ్ స్టేడియంలో జరిగిన శాఫ్ అండర్ 17 మహిళల ఛాంపియన్‌షిప్‌లో బంగ్లాదేశ్‌పై భారత్ వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసి 2-0 తేడాతో చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. పెర్ల్ ఫెర్నాండెజ్ మరియు ప్రత్యామ్నాయ క్రీడాకారిణి బోనిఫిలియా షల్లాయ్ యంగ్ టైగ్రెస్సెస్‌కు గోల్స్ చేశారు.ఈ విజయంతో, భారతదేశం ఆరు పాయింట్లను సాధించి పట్టికలో అగ్రస్థానంలో తన స్థానాన్ని సుస్థిరంచేసుకుంది. పెర్ల్ ఫెర్నాండెజ్ (13 నిముషం) మధ్యలో బలమైన పరుగుతర్వాత స్కోరింగ్‌ను ప్రారంభించింది. 75వ నిమిషంలో ప్రత్యామ్నాయ క్రీడాకారిణి బోనిఫిలియా షల్లాయ్ అలీషా లింగ్డో కార్నర్ నుండి అద్భుతమైన వాలీని కొట్టడంతో యంగ్ టైగ్రెస్‌లు తమ ఆధిక్యాన్ని రెట్టింపు చేశారు. 14వ నిమిషంలో, సెంటర్‌బ్యాక్ దివ్యని లిండా డీప్ నుండి స్ఫూర్తిదాయకమైన పరుగు చేసి బంతిని తీసుకొని మిడ్‌ఫీల్డ్ గుండా వెళ్లింది. డిఫెండర్లు ఆమెపైకి చేరుకోవడంతో, ఆమె తెలివిగా దానిని పెర్ల్‌కు అందించింది, ఆమె బాక్స్ అంచున గుర్తు లేకుండా మిగిలిపోయింది. బంగ్లాదేశ్ కీపర్ ఇయర్జాన్ బేగం బంతిని కొట్టినప్పటికీ, ఆమె దానిని ఆపలేకపోయింది. రెండవ అర్ధభాగం కూడా ఇదే లయను అనుసరించింది, భారత్ ఆటను నియంత్రించింది. ఇక బాంగ్లాదేశ్ ఆల్పి అక్టర్ భారత గోల్ కీపర్ మున్నీ ఒత్తిడి తెచ్చినా ముందుకు సాగలేకపోయారు.

## భారీ నష్టాల్లో సూచీలు



**హైదరాబాద్,ఆగస్టు22, ప్రభాతవార్త:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాలు చవిచూశాయి. జాక్సన్‌హక్సల్ సింపోజియంలో అమెరికా ఫెడ్ చీఫ్ వడ్డీరేట్లపై ఎలాంటి ప్రకటన చేయబోతున్నారనే దానిపై ఇన్వెస్టర్లలో ఆసక్తి నెలకొంది. అయితే దీనికి తోడు భారత్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన 25శాతం పన్నుల భారం ఆగస్టు27 నుంచి అమలుచేయనున్నారు. గడువు దగ్గర పడుతుండడంతో వారాంతంలో మార్కెట్ సూచిలు నష్టాలపాలయ్యాయి. సెన్సెక్స్ సుమారు 700 పాయింట్ల మేర నష్టపోగా..నిఫ్టి మళ్లీ 25వేల స్థాయిలో ముగిసింది. సెన్సెక్స్ ఉదయం 81,951,48 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమయింది. రోజంతా నష్టాలతోనే సాగింది. ఇంట్రాడేలో 81,291,77 పాయింట్ల వద్ద కనిష్టాన్ని తాకిన సూచి చివరకు 693.86పాయింట్ల నష్టంతో 81,306.85వద్ద స్థిరపడింది. నిఫ్టి 213.65 పాయింట్ల నష్టంతో 24,870,10 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయ మారకం విలువ 87.53గా ఉంది. సెన్సెక్స్ 30సేచిలో ఏషియన్ పెయింట్స్ అల్ట్రాటెక్ సిమెంట్,ఐటిసి, టాటా స్టీల్, హెచ్‌సిఎల్, టెక్నిలజీస్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. మహీంద్ర అండ్ మహీంద్ర, మారుతి, సుజుకి, సన్‌ఫార్మా, బీఈఎల్, భారతి ఎయిర్‌టెల్ షేర్లు లాభపడ్డాయి.

## మ్యూచువల్ ఫండ్స్‌లో ఆరు కొత్త స్కీమ్‌లు




**హైదరాబాద్,ఆగస్టు22, ప్రభాతవార్త:** మ్యూచువల్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేస్తున్న వారికి ఆయ ప్రముఖ అసెట్ మేనేజ్మెంట్ కంపెనీల కొత్తగా ఆరు స్కీంలను అందుబాటులోకి తెచ్చాయి. ఈటిఎఫ్, ఫండ్ ఆఫ్ ఫండ్ వంటి కేటగిరీలతో అధిక రాబడి వచ్చే అవకాశం ఉంటుందని ఆయా కంపెనీలు పేర్కొన్నాయి. ఈక్విటీ పెట్టుబడుల ద్వారా హైరిటర్న్ను అందుకోవచ్చనే కారణంతో చాలా మంది ఇప్పుడు మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు పెడుతున్నారు. తమ ఆర్థిక లక్ష్యాలు, రిస్క్ సామర్థ్యాన్ని బట్టి అనువైన ఫండ్స్ ఎంచుకుని దీర్ఘకాలం పాటు పెట్టుబడులు కొనసాగిస్తుంటారు. అయితే, చాలా మంది ఇప్పటికే అందుబాటులో ఉన్న పథకాలను గత చరిత్ర, పనితీరును బట్టి ఎంచుకుంటున్నారు. ప్రధానంగా మీరే అసెట్ మ్యూచువల్ ఫండ్ తీసుకొచ్చిన మీరే అసెట్ గోల్డ్ సిల్వర్ పాసివ్ ఫండ్ ఆఫ్ ఫండ్, ఏంజెల్ వన్ గోల్డ్ ఈటీఎఫ్ ఫండ్ ఆఫ్ ఫండ్ ఆఫర్‌లు ప్రారంభమయ్యాయి. మొదటి స్కీమ్ ఆగస్టు 25 వరకు అందుబాటులో ఉండగా.. అలాగే ఏంజెల్ వన్ ఫండ్ స్కీం సెప్టెంబర్ 3 వరకు కొనసాగుతోంది. అసెట్ మల్టీ ఫ్యాక్టర్ పాసివ్ ఫండ్ ఆఫ్ ఫండ్ (డొమెస్టిక్)స్కీం గడువు ఆగస్టు 25 వరకు ఉంటుందని పేర్కొంది. అలాగే ఎడెల్వేయిస్ మల్టీ అసెట్ ఓమ్నీ ఫండ్ ఆఫ్ ఫండ్ స్కీం ఆగస్టు 26 వరకు అందుబాటులో ఉంటుంది. ఆలోపు బిడ్లు దాఖలు చేసిన వారికి యూనిట్లు కేటాయిస్తారు. ఇప్పటికే ప్రముఖ ఏఎంసీ ఏంజెన్ వన్ మ్యూచువల్ ఫండ్ నుంచి గోల్డ్ స్కీమ్ వచ్చింది. ఇండెక్స్ ఫండ్ కేటగిరీలోకి వస్తే యాక్సిస్ నిఫ్టీ 500 ఈక్వాలిటీ 50 ఇండెక్స్ ఫండ్ ఉంది.

## రాపిడో టాక్సీకి రూ.10 లక్షలు జరిమానా

### వినియోగదారులను తప్పుదారి పట్టించే ప్రకటనల వ్యవహారం





హైదరాబాద్,ఆగస్టు22, ప్రభాతవార్త: వినియోగదారులను ఆకర్షించేందుకు కంపెనీలు వినూత్నంగా ప్రకటనలు చేసి సొమ్ము చేసుకుంటారు. మాయమాటలతో వంచించే ప్రకటనలపై సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ ఆథారిటీ (సిసిపిఏ) దృష్టిసారించింది. ఈ క్రమంలో రాపిడోపై చర్యలు చేపట్టింది. ఐదు నిమిషాల్లో ఆటో రాకపోతే రూ. 50 ఇస్తామని చెప్పి, ఒక్కరికి కూడా డబ్బులు ఇవ్వలేదు. ప్రకటనను వెంటనే నిలిపివేయాలని వినియోగదారుల వ్యవహారాల శాఖ ఆదేశించింది. అయితే రాపిడో ట్యాక్సీపై ఎన్నో ఫిర్యాదులు వెలువెత్తుతున్న నేపథ్యంలో తప్పు ప్రకటనపై రూ.10లక్షల జరిమాన విధించినట్లు వెల్లడించింది. కంపెనీ అందించే సేవలపై చాలా మంది అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. యాడ్‌తో చాలా మంది ప్యాసింజర్లు రాపిడో ఆటో బుక్ చేసుకుంటున్నారు. అయితే 5 నిమిషాలు దాటినప్పటికీ ఒక్కరంటే ఒక్క ప్యాసింజర్ కు కూడా యాడ్ లో చెప్పినట్లు రూ. 50 రీఎంబర్స్‌మెంట్ ఇవ్వలేదని పేర్కొంది. ఆలస్యమైతే డ్రైవర్లదే బాధ్యత కానీ, కంపెనీది కాదని షరతుల్లో ఉంది. ఇది కంపెనీ జవాబుదారీ నుంచి తప్పించుకోవడమే అవుతుందని వివరించింది. అదేవిధంగా చిన్నచిన్న అక్షరాల్లో సిసిపిఏ జరిపిన దర్యాప్తులో మరో విషయం వెలుగుచూసింది. ఐదు నిమిషాల్లో ఆటో రాకపోతే రూ. 50 ఇస్తామని ప్రకటనలో ఉంది. కానీ నిజానికి ఇది క్యాష్ కాదు, రాపిడో కాయిన్స్ అని ప్రకటనలో చిన్న చిన్న అక్షరాల్లో రాసి ఉంది. ఈ కాయిన్స్ ను కేవలం బైక్ రైడ్స్ కోసమే ఉపయోగించుకునే అవకాశం ఉంటుంది. అయితే ఇవి కేవలం ఏడు రోజుల్లోనే గడువు ముగించి చెల్లకుండా ఉంటాయని తెలిపింది. ఇక 2023 ఏప్రిల్ నుంచి 2024 మే వరకు ఫిర్యాదుల సంఖ్య 575 గా ఉండగా, 2024 జూన్ నుంచి 2025 జులై వరకు ఫిర్యాదులు 1,224తో రెట్టింపు అయ్యాయని జాతీయ వినియోగదారుల హెల్ప్ లైన్ గణాంకాలు ఈ విషయాన్ని వెల్లడించాయి. చాలా మంది ప్యాసింజర్లు రాపిడో రీఫండ్ పేమెంట్ల విషయంలో ఫిర్యాదు చేశారు. అలాగే కొందరు ఎక్కువ ఛార్జీ వసూలు చేశారని, మరికొందరు సర్వీస్ లేదని వాపోయినట్లు పేర్కొంది.

## ఐదేళ్ల తర్వాత.. భారత్, చైనా వాణిజ్య కలాపాలు

**హైదరాబాద్,ఆగస్టు22, ప్రభాతవార్త:** భారత్, చైనా మధ్య సరిహద్దు ఉద్రిక్త తలు కొనసాగుతున్న నేపథ్యంలో, ఇరు దేశాల మధ్య ఒక కీలకమైన సానుకూల పరిణామం చోటుచేసుకుంది. దాదాపు ఐదేళ్ల తర్వాత హిమాలయ ప్రాంతంలోని మూడు కీలక వాణిజ్య మార్గాలను తిరిగి ప్రారంభించాలని నిర్ణయించాయి. దీంతో వాణిజ్యంలో చైనా కంటే భారత్‌కే ఎక్కువ ప్రయోజన సరిహద్దు గ్రామాలు, టిబెట్ ఆర్థిక వ్యవస్థపై సానుకూల ప్రభావం చూపే అవకాశం మెరుగ్గా ఉంది. ఈ మేరకు వాణిజ్య కేంద్రాలు తెరుచుకున్నాయి. ఈ నిర్ణయం సరిహద్దు ప్రాంతాల ప్రజలకు, టిబెట్ ఆర్థిక వ్యవస్థకు, ఇరు దేశాల సంబంధాలకు ఎంతో ప్రాధా న్యత సంతరించుకుంది. ఇటీవల ఢిల్లీలో పర్యటించిన చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీతో జరిగిన చర్చల సందర్భంగా ఈ నిర్ణయం తీసుకున్నారు.హిమాచల్ ప్రదేశ్‌లోని షిప్కిలా పాస్, ఉత్తరాఖండ్‌లోని లిపులేఖ్ పాస్, సిక్కింలోని నాథూ లా పాస్‌ల ద్వారా వాణిజ్యం పునఃప్రారం భం కానుంది. ఈ మార్గాలు టిబెట్‌లోని షిగాట్సే, లాసా, నియింగ్చి వంటి ప్రాంతాలను భారత సరిహద్దు ప్రాంతాలతో కలుపుతాయి.2020లో కరోనా వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు ఈ మూడు మార్గాలను మూసివేశారు. ఇరుదేశాల సైనికులమధ్య సరిహద్దుల్లోఘర్షణలు, సైనికప్రతిష్టంభన.

## వాణిజ్యం

## భారత్‌లో ఓపెన్ ఎఐ!




**హైదరాబాద్,ఆగస్టు22, ప్రభాతవార్త:** భారత్‌లో చాట్‌జిపిటి సంస్థ ఓపెన్ ఏఐ కార్యకలాపాలను త్వరలో విస్తరించనుంది. ఇందులో భాగంగా భారత్ రాజధాని ఢిల్లీలో ఏడాది చివరిలో కార్యాలయం ఏర్పాటు చేసేందుకు సన్నహాలు చేస్తుంది. అయితే చాట్ జిపిటి వినియోగం గణనీయంగా పెరగడంతో నిర్ణయం తీసుకున్నట్లు వాణిజ్య నిపుణుల వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. భారత్‌లో ఏఐకు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయి. గ్లోబల్ ఏఐ టీడర్‌గా ఎదిగేందుకు అవసరమైన అన్ని అంశాలు భారత్‌లో ఉన్నాయని గుర్తించింది. ప్రతిభ, ప్రపంచస్థాయి డెవలపర్ సిస్టం, ఇండియా ఐఏ మిషన్ ద్వారా బలమైన ప్రభుత్వ మద్దతు లభిస్తుంది. తొలి కార్యాలయాన్ని ప్రారంభించి టిమ్‌ను నియమించి మిషన్‌కు కట్టుబడి భారత్‌లో కృత్రిమ మేధను మరింత అందుబాటులోకి తెస్తామన్న నిబద్ధతకు తొలిమెట్టు. అయితే ఓపెన్ ఏఐ సిఈవో శామ్‌ఆల్ట్‌మన్ వెల్లడించారు. ఇదిలా ఉండగా భారత్ ఈ విషయాన్ని ధృవీకరించాల్సి ఉంటుంది. మరోవైపు ఓపెన్ ఏఐ ఇప్పటికే ఇండియా ఏఐ మిషన్ భాగస్వామి అయ్యేందుకు అంగీకరించింది. ప్రభుత్వం కోసం ఏఐ వ్యవస్థల నిర్మాణం జరుగుతుందని. దీంతో దేశంలో సేవలు అపారంగా విస్తరించనున్నాయి. ప్రస్తుతం ఇక్కడ లక్షల మంది విద్యార్థులు, ఎడ్యుకేటర్లు, ప్రొఫెషనల్స్ డెవలపర్లు దీన్ని వాడుతున్నారు. చాట్‌పిజిటి డేటా ప్రకారం అమెరికా తర్వాత రెండో అతిపెద్ద మార్కెట్‌గా భారత్ నిలిచిందని నిపుణులు పేర్కొంటున్నారు. యాక్టివ్ యూజర్ల సంఖ్య కూడా వారంలో నాలుగు రెట్ల వేగంగా పెరుగుతుందని చెబుతున్నారు. ఓపెన్ ఏఐలో మొదటి అయిదు డెవలపర్ల మార్కెట్‌లో, అంతేకాకుండా అత్యదిక విద్యార్థులు సైతం ఉన్నది భారత్ ఒకటిగా నిలిచింది.

## తెలంగాణలో త్వరలో హెలీ టూరిజం- హైదరాబాద్ నుంచి సోమశిల, శ్రీశైలం మధ్య సేవలు

### ప్రతిపాదనలు రూపొందిస్తున్నాం - మంత్రి జూపల్లి

**హైదరాబాద్,ఆగస్టు22, ప్రభాతవార్త:** త్వరలోనే తెలంగాణలో హెలీ టూరిజాన్ని అభివృద్ధి చేయనున్నట్లు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.పర్యాటకులను విశేషంగా ఆకర్షించే విధంగా హెలీ టూరిజం నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు.గగనతలంలో కొద్దిసేపు విహరింపజేసి పర్యాటకులకు అహ్లాదాన్ని,అనుభూతిని కల్పించేందుకు హెలీ టూరిజం నిర్వహించాలని నిర్ణయించినట్లు చెప్పారు.ఇందులో భాగంగా ఈజ్ మై ట్రిప్ సంస్థ సహకారంతో హైదరాబాద్ నుంచి సోమశిల అక్కడి నుంచి శ్రీశైలం మీదుగా హైదరాబాద్‌కు హెలి టూరిజం నిర్వహణకు ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్లు వెల్లడించారు.దీంతో పర్యాటక రంగం కూడా కొత్తమలుపు తిరుగుతుందని,దీనికి సంబంధించిన వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని ప్రకటించారు.రూ. 68.10 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న సోమశిల వెల్‌నెస్, స్పిరిచ్యువల్ రిట్రీట్ నల్లమల ప్రాజెక్టు అభివృద్ధి పనులకు పర్యాటక,సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు శుక్రవారం శ్రీకారం చుట్టారు.కొల్లాపూర్ నియోజకవర్గంలో అమరగిరిలో రూ. 45.84 కోట్ల వ్యయంతో అమరగిరి ఐలాండ్ వెల్‌నెస్ రిట్రీట్ నిర్మాణ పనులు,రూ.1.60 కోట్లతో సోమశిల విఐపీ ఘాట్ - బోటింగ్ పాయింట్ కోసం ట్రెంచింగ్ పనులకు మంత్రి జూపల్లి భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. పర్యాటక ఆతిథ్యానికి తెలంగాణ అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది.సిఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం అనేక పర్యాటక ప్రాజెక్టులు చేపడుతోందన్నారు.టూరిజం అభివృద్ధికి తెలంగాణలో అనుకూల పరిస్థితులు ఉన్నప్పటికీ గత పదేండ్లలో టూరిజం నిర్లక్ష్యానికి గురైందని,స్వదేశీ,విదేశీ పర్యాటకుల సంఖ్యను పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.విదేశీ పర్యాటకుల సంఖ్యను పెంచేందుకు మౌలిక వసతుల కల్పనతో పాటు విస్తృత ప్రచారం నిర్వహిస్తామని,తద్వారా ఉద్యోగ కల్పనతోపాటు ఆయా ప్రాంతాల్లో మౌలిక వసతులు మెరుగవుతాయన్నారు. వాటర్ స్పోర్ట్స్,అడ్వెంచర్ టూరిజానికి పెద్దపీట వేస్తాం.అమరగిరి ఐలాండ్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు.ఏడాది లోగా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని,నీటి ప్రవాహం తగిన, పర్యాటకులను ఐలాండ్ తీసుకువచ్చేలా ఫ్లోటింగ్ జెట్టి ఏర్పాటు చేస్తున్నామన్నారు.కొత్త పర్యాటక ప్రాజెక్ట్ ల అభివృద్ధి వల్ల పర్యాటకుల సందర్శన మరింత పెరగనుందని,నల్లమల్ల అడవుల మధ్యలో కృష్ణా నది ఒడ్డున ఉన్న సోమశిల, అమరగిరి అందాలను చూసేందుకు పర్యాటకులు పెద్ద సంఖ్యలో వస్తారని, తద్వారా టూరిజం ప్రాజెక్టుల అభివృద్ధి వల్ల రాష్ట్ర ఆదాయం పెరిగి ఉపాధి అవకాశాలు మరింత పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.సోమశిల సిద్దేశ్వరం ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణం పూర్తైతే దూరాభారం తగ్గడంతో పాటు పర్యాటకుల సంఖ్య పెరుగుతుందన్నారు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.